భగవద్గీతలు

Slno 788

శ్రీరస్తు.

భగవద్గీతలు

వీనికి
ఇంద్రకంటి వేంకటశాస్త్రిలుగారిచే
తెలుగున ద్విపదకావ్యముగా
రచియింపఁబడిన
హరిసూక్తి తరంగిణి

గ్రంథస్వాతంత్ర్య మొందిన
చిన్నకోట అప్పలనరసింహులుగారిచే
స్వకీయ మగు
శ్రీశారదామకుటముద్రాక్షరశాలలో
ముద్రింపింపఁబడి
ప్రకటింపఁబడినది.

VIZAGAPATAM:
Printed by A. VENKATAREDDI, at the S.S.M. Press.
1897.

శ్రీరస్తు.

ఉపోద్ఘాతము.

శ్రీమన్నారాయణుండాత్మీయ మాయా విలాసోల్లాసంబున కల్పితానల్ప లోకానీక త్రాణ పరాయణుండై దుశ్శీల నరపాలరూపాసురవ్రాత సంజాతాపార భూభార పరిహారంబుకై స్వాంశంబున శ్రీకృష్ణ వాసుదేవమూర్తి రూపంబున నవనిపై నవతరించి కురుపాండవ భండనంబునం బురందర నందను నరదంబునకు సారథ్యం బాచరించుచుండ, గాండీవధరుండు దయాబంధురుండై స్వబంధుమారణంబునకు రణంబొనర్ప సమ్మతింపక యుమ్మలింపం దొడంగిన కవ్వడిని నిమిత్త మాత్రంబాచరించి లోకోపకారకంబుగ నాతని చేత శ్శోకమోహంబుల నపనయించు నెపంబున నిరవద్య విద్యా సామర్థ్యంబున స్వానుభవవేద్యంబగు నిర్విశేష చిన్మాత్రాద్వితీయ పరబ్రహ్మ తత్వంబు నతిగూఢభావబోధక సా

ధుతర మాధురీధురీణంబులైన ప్రచుర వచన రచనలం బ్రవచించి యయ్యర్జునుని కయ్యంబునకు నియ్యకొలిపె. తత్ప్రసంగంబు భగవద్గీతాస్మృతి యనంబరగె.

అయ్యెడం ద్రైకాలికలోక ప్రవృత్తి నివృత్తి పరిజ్ఞానధుర్యుండగు పారాశర్య మహర్షివర్యుండు కురుపాండవ సంగరావసరంబున కృష్ణార్జున సంవాదాత్మకంబైన భగవద్గీతా ప్రసంగంబు పరమరహస్యంబుగ బ్రవర్తించి, న నెఱింగి శ్రీకృష్ణమేఘం బమోఘంబుగ నయ్యర్జునాహార్యంబుపై నాశ్చర్య ధుర్యంబుగ నఖండ సచ్చిదానంద స్వరూపాద్వయ సప్రతియోగిక పరబ్రహ్మ జ్ఞానామృతరసం బపారధారాసారంబుగ వర్షించిన తద్రసవిసరం బభంగతరంగిత తరంగిణి తెఱంగున నెల్లెడల వెల్లువయై ప్రవహించుచుండునట్లు గాంచి, స్వకృత మహాభారత మహీతలంబున సమంచిత భీష్మ పర్వాభిధానోదార కేదారంబున సకల వేదాంతభావ విఖ్యాత భగవద్గీతాఖ్యోప పర్వేక్షు వృక్షారామంబుగ గల్పించి బ్రహ్మానంద రసయోగ విశిష్టంబుగ పుష్టిపడ్డం

గావించి యష్టాదశాధ్యాయాంతర్గత శ్లోకే క్షుప్రకాండమండలంబులందు బూర్వోక్త జ్ఞా నామృతరసంబు గోప్యంబుగ నిక్షేపించెను.

అనంతరం బొక్కింత కాలంబునకు నిప్ప రమరహస్యంబు ప్రాచీనులైన పండితులు క ర్ణాకర్ణి నాలించి, పూర్వోక్త భగవద్గీతాశ్లో కేక్షు ప్రకాండంబులఖండించి రసబిందుప్రా ప్తి నానందించిరి.

మఱికొంత కాలంబున కమిత దుర్మత పరి హారకులును, ఖిలీభూతాద్వైత మతోద్ధార కులును, అంగీకృతాపర పరమేశ్వరావతారు లును, పరలోక సాధనబోధ ప్రతిపాదకగ్రం థనిబంధనానుమోదులునైన శ్రీమదాది శంక రాచార్యభగవత్పాదులవారు మున్నగు సర్వ కళామండన మండితులైన పండితసార్వభౌ ములు స్వకీయ మహనీయాఖండ పాండిత్య బ లంబున నప్రధృష్య నిర్దూష్య భాష్యంబులనె డి ఇక్షుపీడనయంత్రంబులు సంఘటించి భగ వద్గీతోప పర్వ శ్లోకేక్షు కాండప్రకాండంబు లఁ బీడించి తోడనె తదీయ మధురరసపూరం బు సిద్ధాంతోక్తి పటుఘట కటాహంబులకొ

లంది తాత్కాలిక సూరి జనాగ్రిణులకర్ణాం
జలుల ద్రావించి పూర్ణంబుగదనియించిరి.

పిమ్మట యమ్మహా భాష్యములు పూర్వప
క్ష సిద్ధాంతములతో సంస్కృత పద పటలం
బుల జటిలంబులై సామాన్య విద్యావంతుల
కత్యంత దురవగాహంబులగుటవలన కొంద
రు పదయోజనాఖ్యాక వ్యాఖ్యానములు, గూ
ఢార్థదీపికలు, కేవలాంధ్రవచనంబులు రచిం
చి వారివారి సామర్థ్యంబుల కొలది భగవద్గీ
తార్థభావంబులు దెలుపుచుండిరి.

మీద నుదాహరింపబడిన భాష్యవ్యాఖ్యా
నాదికర్తలకంటె ప్రాజ్ఞుడనుగాకున్నను పం
డిత పామరులకు సులభంబుగ పదార్థభావం
బులు గోచరించునట్లు మృదుమధురతత్సమ త
ద్భవాంధ్ర పదకదంబంబుతో రాగానురాగ
సహిత మహిత గీతార్థంబుగా సకల లో
కాంతరంగంబులకు హర్షోత్కర్షంబుగా భగ
వద్గీతాస్మృతి, ద్విపదాకృతిగ, తెనింగించి హ
రిసూక్తితరంగిణియను కృతినిరచియించితిని.

కాళిదాసాది మహాకవికృత పురాతన
గ్రంథంబులందు లోపంబులు చూపట్టుచుండ

గా, తదితరాధునాతన కృతనూతన గ్రంథం
బులందు జెప్పనేల? అనవద్యసముద్యమసంపా
ద్యమాననూత్నామూల్య రత్నంబునందే దో
షాన్వేషణంబుగాని తేజులేనిగాజుపూసయం
దు దోసములు రోయ పని యేమి? అని మదీ
యకృతిలోపంబులు జూపక, ఇందు గంగాత
రంగమదేత్సు కాండంబులందు గ్రమంబుగ
నమరిన కళంకపంకనైల్య వక్రతలవలన దత్త
చ్ఛీతలపవిత్రత్వ సౌరభ్య మాధుర్యంబులకు
హాని రానితీరున భగవన్మహిమాభివర్ణన బం
ధుర గ్రంథంబున ఛందోవ్యాకరణ వ్యతిరేక
లక్షణంబు లుపలక్షితంబులైనను గ్రంథంబు
గర్హణీయంబుగాదని, యమందమకరంద రస
సుందర మందారసుమరాజితో జేరినదారం
బునుంగూడ ధరియించిన చందంబున మత్కృ
త బ్రహ్మజ్ఞానబోధక పదాస్పద భగవద్గీతా
ద్విపదకృతినిం బౌరపాటులు పాటింపక య
నుగ్రహంబునం బరిగ్రహింతురని సుధీపురం
దరుల బ్రార్థించుచున్నాడను.

శ్రీ ర స్తు.

శ్రీ వేంకటరమణపరబ్రహ్మణేనమః.

హరిసూక్తి తరంగిణి యను

భగవద్గీతా ద్విపద.

శ్రీరమణ్యానురూప మృదు సుప్రలాప
కారుణ్యరూప వేంకటశైల దీప
నీ దయాలోకంబు నెరపి నాపైని
నాదొక విజ్ఞాపనము చిత్తగింపు
తెలియగోరుచునున్న ధీమంతులకును
తెలుగున గీతా స్మృతిస్థ భావంబు
ద్విపదగా రచియింప దీక్ష గైకొంటి
ఇపుడు నా హృదయమం దిరవుగా నుండి
భవదీయ పాండిత్య బలము నాకొసగి
కవిజన శేఖరుల్ గాంచి హర్షింప
ఈకృతి పూర్తి జేయింపు నాచేత
నీకృప లేకున్న నే నెట్లు నేర్తు
కొండియు గలదొక విజ్ఞాపనంబు
సుందుగ నాపూన్కి నెర వేర వినుము

శ్రీవత్సగోత్ర వార్నిధి సుధాకరుడు
నై వెల్లు తిమ్మయార్య తనూజులందు
ఆర్యసన్నుతచర్యుఁడగు నింద్రకంటి
సూర్యనారాయణ సూరి వర్యునకు
బుచ్చెమాంబకు గల పుత్రులయందు
అచ్చుగ నెన్న రెండవ సుతుండనగు
వేంకటశాస్త్రి నా వెలసిన నేను
శాంకరీ సౌభాగ్య సంపన్నమైన
సుందరాంబికయను సుదతియందొక్క-
నందను వేంకట నరసింహ సంజ్ఞు
నన్నపూర్ణాభిఖ్యమైన పుత్రికను
గన్నవాఁడ చిదాత్మగతి నున్నవాఁడ
శ్రీమత్త్రిపుర సుందరీ దయాలబ్ధ
కామిత సుకవితా కౌశలుండనయి
వేంకటరమణ గర్వితవైరి హరణ
శంకలేక మదీయ సంతాపములను
సార దయారసాసార ధారలను
వారక వారించి పారంబులేని
నిస్సార సంసార నీరాకరంబు
లెస్సగ నీవవలీల దాటించి
ఐహికాముష్మికానాయాస సుఖము

లీహాలోసంగి నన్నేలమి చాలింప
జతురుండవని నమ్మి స్వామి నీపేర
శతకత్రయ మొనర్చి సరగనీకొసగి
నిన్నెన్ని వన్నెల నీప్రసన్నతకు
సన్నుతించిన నీప్రసాదంబొకింత
నాయందు లేదని నాదైన్యహాని
జేయ జాలుదురని శ్రీమంతులైన
మానవాధముల నున్మార్గవర్తనుల
దీనత దోప నుతించి వేడితిని
కన రేయు బవలును కాకఘూకముల
ననుకరించు ధనాఢ్యులైన మానవులు
తనరు కళాఢ్య విద్వత్ప్రభాకరుల
ధనమదాంధత గల్గి దర్శింప గలరె
కావున నట్టి సకల్మషస్తుతిని
గావించి ఘోరపంకమున మద్రసన
అపవిత్రయగుట నేడఖిలలోకముల
సుపవిత్రముల జేయ శోభిల్లుచున్న
మృదు భవత్పదము నాహృదయపద్మమున
ముదమున గదియించి పొదలినభక్తిc
బతితపావనకర భవదీయ నామ
శ్రీ తనుతిస్మృతి పారచర్యాభిధాన

సాంగ గంగాతరంగావగాహముల
సంగతి శుద్ధి పొసంగ గావించి
హరిహరవిధి రమార్యాసరస్వతుల
సరసవాక్కులను పూసరులఁ బూజించి
రవిని వాల్మీకి పరాశరాత్మజుల
ప్రవిమల సంస్కృతాంధ్ర కవీంద్రతతుల
మునుపుగ దక్షిణామూర్తిదైవమును
ఘను జంద్రభట్ట జోగయశాస్త్రివరుని
గురుశిష్యులైన ముకుంద ఫల్గునుల
పరమభాగవతులౌ ప్రహ్లాదముఖుల
క్షమ నాదిశంకరాచార్యవర్యులను
క్రమముగ నామదిం బ్రార్థించి మించి
ద్వైపాయనప్రోక్త భారతస్థమగు
పాపమోచక భీష్మపర్వంబునందు
సాధూక్త యోగశాస్త్రసమాఖ్య నెసగి
సాధు కృష్ణార్జున సంవాదమనగ
దనరు గీతాస్మృతి తాత్పర్యమెల్ల
గనుగొని వివరింప గలవాఁడొకండు
హరియెఱుంగును కొంచె మర్జునుం డెఱుగు
ఒరులెఱుంగుదురన్న సూక్తిమాత్రింబ.
వ్యాసుండు జనకుండు యాజ్ఞవల్క్యుండు

వ్యాసపుత్రుఁడు శుకుం డర్జునునకై
ఎఱిఁగియుందురు మఱి యితరులందఱును.
*ఎఱుఁగుదురోకలేశ మెలమి నాలించి
కాన గీతాస్మృతిం గల్గు భావమును
గానఁగ నీయంత ఘనుఁడు గావలెను
దీనితాత్పర్యంబు దెలియఁజేయుటకు
నే నెంతవాఁడను నీరదశ్యామ
ఘనను కొంచె మేనాలించినట్లు
సే నెనరున దెల్ప నీమాటకతన
జానుఁగ దేవభాషాపరిజ్ఞాన
హీనపామరులకు హితకారి గాఁగ
బాలతుల కేనియు బోధించునట్లు
తెలుగుభాషాశైలి ద్విపదరూపముగ
వెస మృదూక్తులతోడ విరచించి కృతికి
రస హరిసూక్తి తరంగిణి యనఁగ
తగిననామమిడి తత్ప్రతిభాగమునకు
ఒగి తరంగాభిఖ్య నొనరించి పేర్మి
నాకోర్కె నెరవేర నగరాడ్విహార
నాకృతి కన్యకా నాథుండ వీవ
యనుచు నీకృతికన్య నర్పింతు నీకు
అనుకంప దీపింప నఁగి చేకొనుము

కృతికన్యయందుండు నెల్లతప్పులను
చతురతతో నీవ సవరించుకొనుచు
పుత్రికాసంతతి బుట్టించి దీని
పుత్రికల్ భువినిండి ఫాలుపొంద నిమ్ము
మహీ రమా మానినీ మణ్యవతార
మహితయా నల వేలి మంగతో కూడి
అకలంకమగు వేంకటాద్రియందున్న
అకలుషాత్మునకు నీకర్పణంబుగను
అమరు నీనలువ రెండవపరార్ధమున
రమణీయ గౌర వరాహకల్పమున
మలయు వైవస్వత మనువుకాలమున
పలుగాకి కలివేళ బ్రథమపాదమున
అదనగు శాలివాహన శకంబందు
పదునెనిమిది నూర్ల పదియు రెండవది
యవు విరోధ్యబ్దమం దబ్జమానమున
రవి దక్షిణంపు మార్గమునందు నుండ
కలిత శరద్వేళ కార్తికంబందు
సలలిత శుక్లపక్ష తృతీయయందు
వడి బాపముల బాప వరలు నీకృతిని
గడగితి రచియింప గరుణింపవయ్యా.

శ్రీ రస్తు.

హరిసూక్తి తరంగిణి.

అర్జున విషాద యోగము.

ప్రథమతరంగము.

శ్రీ మంజువదన రాజిత కుందరదన
కామినీ మదన వేంకటశైల సదన
ప్రవరార్యగేయ కర్ణరసాయనముగ
నవధరింపుము కథాప్రారంభవిధము
శ్రీమహనీయుడు ధృతరాష్ట్రవిభుడు
సామరస్యమున సంజయున కిట్లనియె
భూమిని సంజయ పుణ్యరాసులకు
సీమ నాఁబడు కురుక్షేత్రంబునందు
దుర్యోధనాది మత్పుత్రకుల్ ప్రబల
ధైర్యసంపన్నులు ధర్మాత్మజాది
పాండు సర్వంసహాపాల పుత్రులును
భండనంబొనరింప వాంఛించి కూడి
ఏమిగావించిరో వెల్లడింపుమనుడు
సామరస్యమున సంజయు డిట్టులనియె

ధృతరాష్ట్ర విను రాజయిన సుయోధనుడు
ధృతబుద్ధి వ్యూహాకృతిగ నొడ్డబడిన
పాండవసైన్యంబు బరికించి యపుడ
ఒండన కెవరితో నొకద్రోణు జేరి
వచియించె నతని కిప్పగిది నమ్రుడయి
సుచరిత్ర నీకు శిష్యుడు బుద్ధియుతుడు
ప్రబల పాంచాల భూవరకుమారుడును
సబలుండునైన ధృష్టద్యుమ్నుచేత
కడక వ్యూహాకృతిగా రచింపబడి
పొడవు మీరెను బాండుపుత్ర సైన్యంబు
పరికింపు మీ పాండవ బలంబునందు
నరయ మహారథుండగు ద్రుపదుండు
ఉరుపరాక్రమవంతు డుత్తమౌజుండు
గురుతర బలశాలి కుంతిభోజుండు
చేకితానుడను కాశీరాజ్యనృపతి
తేకువ గలవాడు ధృష్టకేతుండు
అరిభీకరుండు శైబ్యనృపాలవరుడు
పురుజిద్యుధామన్యు భూరివిక్రములు
ద్రౌపదీసుతులు విరాటసాత్యకులు
ఆపైని యభిమన్యు డతిరథోత్తముడు
ధరణిపాలురు శౌర్య ధైర్యవంతులగు

వరధనుర్ధరు లాహవక్షోణియందు
భీమార్జున సమాన వీరులున్నారు
క్ష్మామరోత్తమ మదీయ బలంబునందును
రక్షకులెవరో వారల నీకు దెలియ
ఈక్షణంబున వచియించెద న్వినుము
మనవారిలో గార్యమతిచేత నెవరు
ఘనులో వారి నెఱింగి గ్రహియింపుమీవు
నీవు భీష్మమును గానీనుండు గృపుడు
వావిరి భూరిశ్రవస్సును నల్లె
ఒకని నశ్వత్థామయును వికర్ణుడును
జగతిని నాప్రయోజన నిమిత్తంబు
ప్రాణంబులును విడువంగ నున్నారు
పూని యనేకు లిప్పుడు చెప్పబడిన
వారికంటెను సైంధవప్రముఖులగు
వీరలందఱు మహావీరశేఖరులు
వివిధాయుధవిశేష విభవభాసురులు
వివిధసాధనముల వెలయువారలును
గాన నుదారసంగర విశారదులు
ఐనను శంతను నాత్మజుచేత
అభిరక్షితంబయ్యె నస్మద్బలంబు
శుభముగా బూర్ణమై చూపట్టకుండె

గాన బాండవుల నొక్కఁగ జాలదేమొ
పూనిక నీపాండవుల సర్వబలము
క్రమముగా భీమాభిరక్షితంబగుచు
ప్రమదపూర్ణముగ జూపట్టుచునుండె
ధీరత వ్యూహప్రదేశమార్గముల
మీరంద ఱెయ్యెడ మీకు నిర్ణీత
దారుణ సంగరస్థలిని మీఱకయె
పేరిమినుండుచు భీష్ము నేమరక
ఒప్పుగ రక్షించుచుందురుగాక
తప్పరాదనుచున్న ధార్తరాష్ట్రునకు
కరము సంతోషంబు గలుగఁ జేయుచును
కురువృద్ధును బ్రతాపగుణవంతుడైన
సురనిమ్నగా తనూజుడు సింహనాద
మరుదుగా గావించి యతిభీకరముగ
పూరించె శంఖంబు పొలుపొంద పిదప
కౌరవ సైనికాగ్రణులు శంఖములు
వరగోముఖానక పణవదుందుభులు
వరుసగబూరించి వాయించిరంత
ఆవాద్యనిర్ఘోష మంతట నిండె
ఆవెన్క ధవళవాహముల బూన్పబడి
ఉన్నతంబై మించు నొకతేరిపయి

ఉన్న కృష్ణార్జును లొక్క వైఖరిని
దివ్యశంఖంబు లొత్తిరి సుచిత్రముల
భవ్యంబుగ మురారి పాంచజన్యంబు
దివిజరాజసుతుండు దేవదత్తమును
పవమానసూనుండు పౌండ్రనామకము
సదనంత విజయంబు శమనపుత్రుండు
తదనంతరము మాద్రితనయు లిద్దఱును
మానసీయ సుఘోష మణిపుష్పకముల
పూని క్రమంబుగా బూరించి రపుడు
అనివార్య విక్రము డర్జునాత్మజుడు
ఘనతరచాపంబు గల కాశిరాజు
అరయ మహారథుండగు శిఖండియును
వరుస ధృష్టద్యుమ్న వర విరాటులును
అపరాజిత బలిష్ఠుడగు సాత్యకియును
ద్రుపద దౌహిత్రులు ద్రుపదభూపతియు
ఈ చెప్పబడిన వీ రెల్ల వేర్వేర
ఏచి శంఖము లొత్తి రిభపురాధీశ
హరి ఫల్గునాది శంఖా మోఘరవము
కరము సంకులమయి గగనంబు నిలను
ప్రతిరవంబుల భీకరముగ నింపుచును
ధృతరాష్ట్ర నృప యుష్మదీయులైనట్టి

దుర్యోధనాదుల దుష్టచిత్తముల
ధైర్యంబు వెడల డెందము ప్రక్కలించె
ఉభయసేనల నున్న యోధాగ్రసరుల
రభసపూరిత శంఖరవము పిమ్మటను
స్వనదిషుపాతంబు వర్తించుచుండ
హనుమద్ధ్వజుండైన యర్జునుండపుడు
మిన్నక పోరంగ మిగుల యత్నించు
చున్న నీసుతుల దుర్యోధనాదులను
కనుగొని తన కార్ముకం బెక్కువెట్టి
వనమాలి నీక్షించి వచియించె నిట్లు
వనజాక్ష యీరణోపక్రమమందు
మొనసి నేనెవరితో పోరంగవలెనో
యోధులై యుండిన యోద్ధు కాములను
నీ ధార్తరాష్ట్రుల నెంత వేగముగ
అరయ జాలుదునో నీవంతె వేగముగ
తురగోత్తమంబుల దోలి యిత్తఱిని
ఇరవొందు రెండు వాహినుల మధ్యమున
సరిగ నాయరదంబు స్థాపింపుమయ్య
దుష్టబుద్ధియుతుండు దుర్యోధనునకు
ఇష్టంబు గావింప నీయుద్ధమునకు
ఏవీరు లీతరి నేతెంచినారో

కావరంబున బోరగల బలిష్ఠులగు
నీవీరులను నేను నీక్షింతు కృష్ణ
నావచోరీతి గ్రన్నన నాచరింపు
అనిచెప్ప మఱియు నిట్లనియె సంజయుఁడు
మనుజేంద్ర విజయుఁడీప్పాడ్కి పల్కఁగను
మురవైరి యుభయ చమూమధ్యమందు
పారిద్రోణ భీష్ముల ముందఱనున్న
సకలరాజన్యుల సంతతి కెదుట
ప్రకటంబుగ రథంబు పడిదోలి నిలిపి
ఓకిరీటి సమీక మొనరింపనున్న
ఈకురుసైనిక బృందంబు గనుము
అని సవ్యసాచితో హరి పలుకునపుడు
వనచరధ్వజుఁ డిరువాగులందున్న
తాతల బినపెద్ద తండ్రులన్ గురుల
భ్రాతల బుత్రుల బౌత్రులన్ సఖుల
మామల మేనమామలనింక మఱియు
భూమీశులందలి పురుష పుంగవుల
ఉపకారులనుగూడ నొగిఁజూచి విజయు
డప్పుడందునున్న వారందరఁజూడ
బంధువులని దయా బంధురుండగుచు
వ దరుచీగతి బలికె గృష్ణునికి

కమలాక్షయని సేయ గాంక్షించివచ్చి
సముపస్థితంబగు స్వజనంబు జూచి
సకలావయవములు సడలుచు నుండె
మొకమెండుచుండె నిప్పుడు మేనవణకు
కడురోమహర్షంబు గలుగుచునుండె
కడిది హస్తమునుండి గాండీవధనువు
జారుచున్నది మేను జ్వలియించు చుండె
సాగెడు నామానసము దిట్టముడిగి
కదలిన దానివైఖరి నుండె గాన
కుదురుగ దేరిపై కూర్చుండ జాల
విపరీత శకునముల్ వీక్షించుచుంటి
చపలత నని బంధుజనమును జంపి
పిదప మేల్గానను విశ్వంభరుండ
ఇదెవిను సమరంబు నేనిచ్చగింప
కోరను రాజ్యంబు కోరను గెల్పు
కోరను సుఖముల గోపాలదేవ
మాకేల రాజ్యంబు మాకేల బ్రదుకు
మాకేల భోగముల్ మాధవాయికను
ఏచిమేద్రోణాది హితులకై యిపుడు
మాచేత మారాజ్య మహిత భోగముల
పట్టగు సుఖములు వాంఛింప బడెనో

అట్టి యాద్రోణాదులగు నెల్లవారు
ప్రాణధనంబులు వర్జించి యిప్పుడు
మానక సంగ్రామమహి నున్నవారు
తాతలు పౌత్రపుత్రకులు తండ్రులును
మాతులస్యాల సంబంధి ముఖ్యులును
క్రౌర్యంబుచే మమ్ము గారించుచున్న
దుర్యోధనాదుల దొడరి త్రైలోక్య
రాజ్యంబుకొరకేని ప్రహరింపబోను
ఈజ్యానిమిత్త మింకేల చెప్పవలె
దుర్యోధనాదుల ద్రుంచుట చేత
పర్యాప్తమగు విష్టపత్రయ ప్రాప్తి
గలిగిననేని నిష్కారణంబుగను
అలిగి వారలు మమ్ము నడపవచ్చినను
వారలజంపగ వాంఛింపనేను
ఆరయ్యా నిదియగా దచ్యుతా వినుము
అనిలోన దుర్యోధనాదుల జంపి
మనకేమి హర్షమౌ మాధవా చెప్పుము
విషము పెట్టినవాడు వెసఖడ్గమూని
విషముడైనరకంగ విచ్చేయువాడు
పరదారహర్తయు బరభూమిహర్త
పరధనహర్తయు భవన దాహకుడు

అనేడు నీయార్వ్వరు నాతతాయులుగ
ననుదు రీదృశులై యగపడుచున్న
ఈధార్త్రరాష్ట్రుల నిల గూల్తుమేని
బాధకపాపమే ప్రాప్తించు మనకు
గాన బాంధవులను ఖండించి యెట్లు
మానిత సుఖులము మనము కాగలము
కావున ప్రమందింపగా రాదు బాంధ
వావృత ధార్త్రరాష్ట్రాదుల మనకు
అధిరాజ్య లోభోపహత చిత్తులగుచు
అధము లీదుర్యోధనాదు లన్వయము
క్షయమొనర్చుటచేత కలుగు దోషమును
భయాద మిత్రద్రోహ పాతకప్రాప్తి
తెలియంగ జూడ రే తెఱగునన్నైన
కులనాశకృతమైన ఘోరదోషమును
గను మనచేత నీకలుషంబు వలన
వినివర్తికొరకు నెవ్విధి గానరాదు
కులనాశమగుచుండ గుణవంతములగు
సలలిత స్థిర కులాచారము ల్వొలియు
ఆచారమడగిన నఖిల వంశమును
ఏచి యనాచారమే యాదుకొనును
జలజలోచన యనాచారంబువలన

కులకామినుల్ చెడుగులయి పోయెదరు
వెలదులు స్వాచార విభ్రష్టలైన
కలుగును వర్ణసాంకర్యంబు కృష్ణ
వర్ణసాంకర్యంబు వంశఘ్నులకును
వర్ణింప సంకీర్ణ వర్ణంబునకును
నరకమొందగ కారణంబుగా నుండు
నరగ నీసంకీర్ణ సహితులౌ వారి
పితృదేవతలు లుప్తపిండోదకాది
హితకృత్యులై యధస్సృతుల గూలుదురు
ఇద్ధరా ద్విజప్రభృతి వర్ణములకు
శుద్ధసంకర మొనర్చుచు నున్నయట్టి
కులనాశకారుల ఘోరపాపముల
వలన పరంపరాప్రాప్తంబులైన
వర్ణధర్మంబులు వంశధర్మములు
ఘూర్ణితంబులుగఁ బోగొట్టంగ బడును
పురుషోత్తమా యట్లు పోగొట్టబడిన
స్ఫురిత కులాచారములు గల్గినట్టి
నరులకు నరకమెన్నడును వాసమగు
పరులకు దప్పింప వశముగా దెవ్వడు
అనవిందుమా ధరిత్రియం దేమికతన
ధనము రాజ్యసుఖ సంపత్ప్రలోభమున

అలిగి బంధుజనంబు నడగింపవలవు
గలిగియుంటిమి దానికతన హెచ్చైన
పాపంబొనర్ప బాల్పడితి మారకట
ఏపున నాయుధోపేత హస్తులయి
దుర్యోధనాదులు తొడరి యాయుధము
గార్యంబునుం బ్రతీకారంబు నుడిగి
ఉన్న నన్ననియందు నోరసి యుద్ధవడి
మన్నిగొనుదురేని మహానిదన్మృతియు
దనరనారు సహింపదగినదే యగును
అనియట్లు పార్థుండు హరితోడబలికి
కానిదుఃఖముచేత గదలింపబడిన
మానసంబునజేతి మార్గణోపేత
ధనువును విడిచి యుద్ధమున దేరిపయి
వనటచుగూర్చుండె పార్థివోత్తముడ
అని ధృతరాష్ట్రున కాసంజయుండు
వినిపించె నీరీతి వివరంబుగాను
ధరనిది త్రిపురసుందరి కటాక్షమున
నరయ శ్రీ సూర్యనారాయణ పుత్త్ర
వనజాక్షమిత్ర శ్రీవత్ససగోత్ర
కనచంద్రకంటి వేంకటశాస్త్రి కృతమౌ
రమ హరిసూక్తి తరంగిణియందు

శమహీనవిజయు విషాదయోగంబు
అనబడు మొదటిది యగుతరంగంబు
దనరనీకిది యర్పితంబౌను గాత
నిహతాహితానీక నిర్మలాలోక
గ్రహరాజతేజ వేంకటశైలపాల.

శ్రీరస్తు.

హరిసూక్తి తరంగిణి.

సాంఖ్యయోగము.

ద్వితీయ తరంగము.

శ్రీవేంకటాద్రీశ శ్రితహృన్నివేశ
నావిన్నపంబు తిన్నగ నాలకింపు
పిదప నాధృతరాష్ట్రవిభుని వీక్షించి
సదమలోక్తులనిట్లు సంజయుండనియె
పరమదయాళుత్వ భరమావహించి
గురుబాష్ప పూరితాదుల నేత్రుండగుచు
మునుజెప్పినటు ఖేదమునుబొందు పార్థు
గనుగొని పంకజేక్షణు డిట్టులనియె
అమరలోకానర్హ మపకీర్తికరము
మమకారసహిత పామరసేవితంబు
అయిన యీపటుమోహ మసమయంబందు
జయశీలనిన్ను నేసరణి దాకొనియె
ఆనవద్య పౌరుష హాని పొల్పడకు
అనుపపన్నమిది నీయందు ఫల్గునుడ

అడచినీమది తుచ్ఛమగు నధైర్యంబు
తడయక లెమ్ము యుద్ధమున కర్జునుడ
అనుడు కృష్ణునకు నిట్లర్జునుండనియె
వనజాతనేత్ర సపర్యార్హులైన
ద్రోణుని భీష్ముని దురమందు నెదిరి
బాణంబులేనెట్లు పరప నోపుదును
అరయగా మహనీయులైన ద్రోణాది
గురువులఁజంపక కుతలంబునందు
భిక్షాన్నభోజన వృత్తి శ్రేయంబు
అక్షయ ద్రవ్యార్థులగు ద్రోణముఖుల
తెగదున్మియును రక్తదిగ్ధ భోగముల
అగడుగ నీలోకమందె భుజింతు
ఎలమితో నాలింపు మింతియె గాక
తలపమేమనియందు ధార్తరాష్ట్రులను
గెలువంగగలమొకో గెలువఁగ లేమొ
సోలయక ధార్తరాష్ట్రులె గెల్తురో కొ
ఏది శ్రేష్ఠంబో మాకీ రెంటియందు
ఆదినోడును గెల్పు నవశంబె యుంగ
ఏధార్తరాష్ట్రుల నిక సంహరించి
ఈధాత్రి బ్రదుకిచ్ఛయింప మందెదము
వారభిముఖమం దవస్థితులైరి

వారక వగవు భావమునందు నిలచె
కృపణత్వమనెడి దుష్కృతశక్తిచేత
నుపహతస్వీయ శౌర్యుండనైనేను
న్యాయంబునందు జ్ఞానంబు చొప్పడక
పోయిన మానసంబు గలట్టినేను
అదిగాద నాకు సయ్యన నిర్ణయింప
బడినశ్రేయస్సెది బలుకుము దాని
నీకు నేశిష్యుండ నిను శరణంటి
చేకొని కరుణచే శిక్షింపునన్ను
అరిది యింద్రియముల కత్యంత శోష
కరమైన నాశోక కలనమెద్దాన
అడగు నక్కార్యంబు నవనిలో నాకు
కడు సమృద్ధమయి నిష్కంటకంబగుచు
నడచు రాజ్యము నమరాధిపత్యమును
బడసియు గానను వసుదేవతనయ
అనియిట్లు పరహంత యగు నర్జునుండు
అనిజేయననుచు దైత్యారినీక్షించి
పలికి యూరకయుండె భారతాయనుచు
దెలిపి సంజయుడప్డు ధృతరాష్ట్రుతోడ.
వెండియునీరీతి వివరింపదొడగె
రెండుసేనలమధ్య పృథివి తేరిపయి

అనపాయ శోక మోహాభిష్టమైన
మనసున ధైర్యంబు మరికాన లేక
పలగు పార్థునిమిత్త మాత్రంబుజేసి
యులఘు గూఢాశ్రయాధ్యాత్మ తత్త్వంబు
పలు మృదూక్తుల పరంపర వెల్లిగొలిపి
మెలమిని లోకోపకృతి సేయదలచి
వగచుచుండిన పార్థు వదనంబు గాంచి
నగధారి హాస్యంబొనర్చువానివలె
వచియింపదొడగె నీవక్ష్యమాణగతి
సుచరిత్ర యోబలసూదనపుత్ర
అడలంగ దగని భీష్మాదుల గూర్చి
అడలుచు బండిత వ్యాహారములను
పలుకుచుంటివి నీవు పండితునట్లు
వెలయ నాత్మానాత్మ విదులైనవారు
మృతిబొందియున్న వారినిగూర్చి మరియు
బ్రతికి యుండినయట్టి వారినిగూర్చి
పండితులకువారు వగవకుండెదరు
గాండీవి సకలలోకప్రభుండనగు
ఏనెప్డు లేకపోయినవాడగాను
అనరిది నవినాశి నగుచెసంగాదను
ఈనీవు లేకపోయినవాడుగావు

ఈశ్వరుల్ లేకపోయినవారు గారు
నరవర్య యీదేహ నాశనంబైన
తరువాతను మనమందఱము నిక్కముగ
వడి లేకపోగలవారము గాము
తడయకీ దేహంబు ధరనశించినను
మనమందఱము చిదాత్మ స్వరూపమున
ననయంబు నిత్యులమై యుండగలము
దేహికి నీస్థూలదేహంబునందు
నూహింప బాల్యము నొగి జవ్వనంబు
జరయను మూఁడవస్థలు గల్గినట్లు
పరగ దేహాంతర ప్రాప్తియుం గల్గు
జడదేహమున కవస్థా భేదములును
మఱియుటగల్గు నాత్మకు గల్గబోవు
కావున ధీరుఁడా కాయవినాశ
భావంబులకు మోహపడకుండు నెపుడు
పంచతన్మాత్రలవలన జన్మించి
అంచితంబులగు శ్రోత్రాదీంద్రియముల
వరివగు శబ్దాది విషయ యోగములు
పొరదిగ శీతోష్ణ సుఖదుఃఖదముల
యోగ వియోగంబు లొప్పుచుండినవి
నేఁగక నిలవు లస్థిరములు గాన

ఓపార్థ యట్టి శీతోష్ణాదులెల్ల
సైపుము సుఖముఁ బ్రసక్తించు వేళ
మోదమున్ దుఃఖంబు మొనసినవేళ
ఖేదమున్ గనకొకాకృతి గల్గియుండు
సురరాజతనుజాత సుఖదుఃఖములను
సరిగనిశ్చలుఁడై మెసంగు నేపురుష
నిట్టి మాత్రాస్పర్శ లేపలేకుండు
నట్టి పూరుషవర్యుఁ డమృతత్వమొందు
పొరిపొరి చెడు దేహమున కున్కి లేదు
పొరి సదాత్మకు లేకపోవుట లేదు
ప్రస్తుతంబైన పరబ్రహ్మమనెడి
వస్తు వెఱింగిన వారలచేత
సమముగ నీరెండు సదసత్తులైన
యమలతరాత్మ దేహముల నిర్ణయము
వీక్షింపఁగాఁబడు వివరంబుగాను
రక్షితాపన్న మేబ్రహ్మంబుచేత
వ్యాపింపబడెనో యీ యఖిల ప్రపంచ
మాపరబ్రహ్మము నవినాశిగాను
ఎఱుగుమవ్యయమైన యీయాత్మనొకడు
నఱిమి నాశ మొనర్ప నర్హుండుగాఁడు
ధ్రువము సంతత మేకరూపమైనదియు

సవతులేనిది వినాశంబు లేనిదియు
ఘనత బ్రత్యక్షాదిక ప్రమాణముల
కనిశం బగోచరమైన యాత్మకును
అనువొందు నీమేను లంతవంతములు
అని తత్వవిదులచే ననబడుచుండు
గాన భీభత్స సంగ్రామం బొనర్పు
మేనరుఁ డీయాత్మ నేఁజంపువాఁడ
అనుకొను నెవ్వఁ డీయాత్మను నిహతు
ననుకొను నాయిర్వు రనభిజ్ఞులరయ
పరముఁ డీయాత్మ చంపఁడు చంపఁబడడు
నరుఁడ యీయాత్మ జన్మము లేనివాఁడు
అనయముం డెడివాఁ డనాది శాశ్వతుఁడు
కనఁగ నీయాత్మ యొకానొకప్పుడును
పుట్టఁడు చావడు ముందు నీయాత్మ
పుట్టి వెండియు ప్రట్టువును బొందబోఁడు
కావున దేహంబు ఖండింపబడిన
చావడందున నాత్మ షడ్భావి గాడు
నృపవరేణ్యా యీయాత్మ నేకరూపునిగ
నవినాశనునిగ నవ్యయునిగా నజుగ
నెవడెఱింగెడినో వాఁ డేప్రకారముగ
నెవనిజంపును నెట్లు నెవని జంపించు

చెలువుగ మనుజుండు శిథిలంబులైన
వలువలు విడిచి నవ్యములైన యితర
పటములుధరియించు వైఖరి నాత్మ
తటుకున శిథిలగాత్రములు వర్జించి
అన్యముల్ గ్రొత్తదేహము లొందుచుండు
మాన్య యీయాత్మను మహాదాయుధములు
దునుమ వీయాత్మ నెందును పావకుండు
అనువుగ గాల్ప డీయాత్మను నీరు
తడుప దీయాత్మ నెత్తఱి మారుతంబు
చెడమిని శోషింప జేయదు పార్థ
చేరిక నీయాత్మ ఛేదింపదగదు
ధారుణి నీయాత్మ దహియింప దగదు
తడవగ నీయాత్మ తడపగా దగదు
ఎడఁజొచ్చి యీయాత్మ ఎండింపదగదు
కావున నీయాత్మ కదలకయుండు
ఈవిశ్వమెల్ల దానే నిండియుండు
అవినాశి సుస్థిరుం డాదిశూన్యుండు
ప్రవచనాలభ్య స్వభావు డీయాత్మ
చక్షురాదుల కగోచరుడు నీయాత్మ
అక్షీణతరుడు మానాగోచరుండు
ఈయాత్మ కర్మేంద్రియమైకావిషయుడు

ఈయాత్మ యనుచు నిక్కెప్పుడు చెప్పబడు
అందున బూర్వోక్తమైన యీయాత్మ
చందమెఱింగి విషాదింప తగవు
ఇలపయి బార్థుండ యేకారణంబు
వలన జన్మించిన వానికింజావు
నిశ్చయమో మృతునికి సంభవంబు
నిశ్చయమోయట్టి నేరికారణమున
అపరిహార్యమగు కార్యంబునకీవు
కృపణత బూని దుఃఖింపగాదగవు
తనువుల్ ప్రధాన తత్త్వస్వరూపంబె
ముమవుగాగలవి యిప్పుడు గానుపించు
మరణ జన్మంబులు మధ్యంబుగలవి
పరగ ప్రధానతత్త్వమునందె లయము
గలవియు నగునట్టి కాయంబులకును
విలపింప నేటికి విజయుండ నీకు
భూమి నొకానొక పురుషుఁడీయాత్మ
నేమిరొయొకప్పుడు నీక్షింపబడని
ఆశ్చర్య వస్తువు నాకస్మికముగ
నిశ్చయంబుగ గాంచు నేర్పునబూను
అటుల వేరొక్కడీయాత్మ నాశ్చర్య
మటుల వేరొకని కొయ్యాన జెప్పుచుండు

ఇతరుఁ డీయాత్మ నెయ్యెడ నద్భుతంబు
గతివినుచుండు నొకానొకండైన
వెలయు నీయాత్మను వినియు జూచియును
పలికియు తెలియనోపఁడు ఫల్గునుండ
అకలంకముగ లోకులందఱు స్వీయ
సకలాంగములయందు సర్వకాలముల
ఓమిత్రుఁడా నిండియున్న నీయాత్మ
నేమాయచేతను నెఱుఁగకున్నారో
అట్టి యీమాయయే యఖిలవిశ్వమును
బెట్టుగభ్రమపెట్టు వినుమెంతవింతో
నరసురాసురముఖ నానాశరీర
ధరుల శరీరవధంబొనర్చినను
ఈయాత్మ యెప్పుడు హింసింపబడదు
ఈయెడ నదిగాన నిక నీకశేష
భీష్మాదికౌరవ విగ్రహంబులకు
ఊష్మగ దుఃఖింప యోగ్యంబుగాదు
కనఁగ నింతియగాదు క్షత్రధర్మమును
కనుగొని యెంతయు గంపింపదగవు
ఆయోధనముకంటె నవని పాలునకు
శ్రేయంబు వేఱొక రీతిది లేదు
స్వైవలోకమునకు ద్వారభూతంబు

ఆవృతిలేనిది యాచింపబడక
ప్రాప్తంబయిన యిట్టి ప్రథన మెవ్వరికి
ప్రాప్తించు నాన్యృవుల్ భాగ్యసంగతులు
తదనంతరమ్ము స్వధర్మ యుక్తముగు
నది యుద్ధమీవు సేయక పోతివేని
దాన నీవాత్మీయ ధర్మఫలమును
మానితంబైన సమాఖ్య వర్జించి
దేవదయాలబ్ధ దివ్యాస్త్రశస్త్ర
పావనచర్య పాపము బొందగలవు
ఇంతియెగాదిల నెల్లప్రాణులును
అంత మొందని భవదపకీర్తి మాట
అనుకొండ్రు శౌర్యధైర్యాది గుణముల
ఘనతసన్మానంబు గనిన ధీరునకు
అపకీర్తి మృతికంటె నధికమై యుండు
కృపణత నీవొందనేల కౌంతేయ
ఏధార్తరాష్ట్రిల కీవెన్న శౌర్య
ధీధైర్య బలగుణాది సమృద్ధిచేత
సన్మానితుండవై చాల నొప్పితివా
తన్మహారథికులౌ ధార్తరాష్ట్రిలిక
భయపడి యనినుండి పారిపోతివని
నియుతవిధంబుల నిను దలంచెదరు

తొలుతను బహుమానితుండవై పిదప
చులకదనంబు హెచ్చుగ పొందగలవు
నీదు సామర్థ్యంబు నిందసేయుచును
నీదు విపక్షు లనేకంబులైన
పలుకరానివి పెక్కు పల్కుచుండెదరు
అలఘు దుఃఖంబేది యగునంతకంటె
అహితులచే యుద్ధమందు నర్జునుడ
ప్రహతుండవైన స్వర్గంబు పొందెదవు
ఒగి శాత్రవుల నీవ యోర్చితివేని
జగతి భోగముల నాస్వాదింపగలవు
గాన బార్థుండ సంగ్రామంబొనర్ప
బూనిన నిశ్చయంబున వేగలెమ్ము
పోరది జయాజయసుఖదుఃఖములను
పొరయు లాభాలాభముల సమమ్ముగను
చేసి పిమ్మట పోరసిద్ధంబు గమ్ము
ఈసరణిన్ రణం బికజేయ నఘము
అందవుగద సాంఖ్యమం దాత్మతత్త్వ
మందలి యీప్రోక్తమగునట్టి బుద్ధి
ఉక్తమైనది నీకు యోగమందింక
రక్తిగ నీబుద్ధి ప్రసరింప వినుము
ఒనర్ప దద్బుద్ధితో యుక్తుండవగుచు

ఘనకర్మబంధంబు గడకొత్త గలవు
కౌరవవర్య యీకర్మయోగమున
నారంభ నాశనం బమరుట లేదు
ప్రాకటంబుగ బ్రత్యవాయంబు లేదు
ఈకర్మయోగమం దేమాత్రమైన
తెరుపక్రమము మహాద్భయద సంసార
విదితబంధమునుండి విడిపించి చనుచు
దావలంబగు నీవిధానంబునందు
ధీవర్య నిశ్చయాత్మిక బుద్ధి వరము
క్రమరీతి నిశ్చయరహితుల బుద్ధు
లమితముల్ బహుశాఖ లమరినదాని
వలె ఫలాసక్తముల్ పాండుకుమార
బలవత్తర స్వర్గఫలలబ్ధికంటె
క్రమమైన దన్యమొకండు లేదనుచు
స్వమనోజ్ఞ వేదార్థవాదములందు
క్షితి నపండితులు పుష్పితశాఖ పగిది
నతి సుందరంబగునట్టి యీస్వర్గ
ఫలము జెప్పెడివాక్కు పల్కుచునుంద్రు
వెలయంగ నీపలుకు వినుము ఫల్గునుడ
చిత్తము కోర్కెలజేరి స్వర్గంబె
ఉత్తమపురుషార్థ మొకడనువారు

స్వర్గ ఫలానుభవము మీదజన్మ
దుర్గ కర్మములను దుష్ఫలంబులను
దనరించు సుఖవిభుత్వ ప్రాప్తికొరకు
పొనరు కార్యవిశేషముల్ బహువిధములు
గలిగి యున్నట్టి వాక్యము జెప్పుచుండ్రు
తలగు సుఖప్రభుత్వముల నాసక్తి
కలిగి క్రియాభేద ఘనపుష్పితోక్తి
బలముచే నపహృత భావుల కెల్ల
తివుటమై నిశ్చయాత్మకమైన బుద్ధి
అవుల సమాధియందు విధింపబడదు
తెనర వేదములు సత్త్వరజస్తమంబు
లను గుణంబులతోడ నలరువారలకు
తదనురూపఫల ప్రదంబులౌ గాన
త్రిదశేంద్రసుత నీవు త్రిగుణాతిగుడవు
చూక్కి-శీతోష్ణాది సుఖ దుఃఖములకు
స్రుక్క-నివాడవు సుస్థిరంబైన
సత్త్వగుణ విశేష సహితుండ వాత్మ
తత్త్వజ్ఞుడవు స్వీయ ధర్మయుక్తుడవు
పరిణయ యోగ క్షేమ రహితుండవగుము
పని యెంతమాత్రము బావియందగునౌ
అంతట జలపూర్ణమగు హ్రదంబునను

అంత ప్రయోజనం బగుచుండుగాన
ఎంత ప్రయోజనంబెల్ల వేదముల
నంత ప్రయోజనంబగును సుజ్ఞాని
యైన బ్రాహ్మణునకు నమరేంద్రతనయ
వినులారగ నీవు వినుము చెప్పెదను
నీదధికారంబు నిత్యనైమిత్తి
కాది కర్మమునందె యమరుచు నుండు
ఆశ కర్మఫలంబులం దొకప్పుడును
లేశమేనియు నీకు లేకపోగాక
ఏకర్మ ఫలమునకేని కారణము
గాకయుండుము నీవు కౌంతేయవినుము
ఏకర్మములబంధ హేతువుగాదొ
ఆకర్మ మేవిద్య యమృత కారణమొ
ఆవిద్యయు గడు శ్రేయంబులై యుండు
ఆవిధంబులు గాని యన్య కర్మములు
ఆవిద్యలన్నియు నాయాసమునకు
ప్రాపిణ్యమునకు గారణములై యుండు
కావున తాదృశకర్మ విద్యలను
భావింప నించుక పనిలేదు నీకు
నీ కకర్మాసక్తి నెరిపోవుగాక
ఆకాంక్షిత ప్రాప్తి నప్రాప్తియందు

బాగుగ సమముగ భావముండుటయె
యోగమంచు ధనంజయుడ చెప్పబడును
ప్రియముగ యోగపరీతుండవగుచు
జయపరాజయముల సముడవై యుండి
ఆసక్తి యుడిగి యుద్ధాది కర్మముల
వేసరకొనరింపు విజయుండ నీవు
శర్మదాకామధీస్వాంత సంయుక్త
కర్మముకంటె సకామకర్మంబు
కనగ దూరంబౌట కడు నికృష్టంబు
ఘనకామ్యఫలములే కారణంబులుగ
నమరువారు నికృష్టులైన సంసారు
లమితు నవ్యయు పరమాత్మ నెవ్వాడు
పడయనేరడొ వాడు పరలోకమునకు
నెడప కేగినయేని కృపణుండె యనుచు
మానక శ్రుతియె సంభాషించుగాన
జ్ఞానంబు విషయమై కర్మ మర్థింపు
అనువుగ ప్రాప్తియం దప్రాప్తియందు
సుసమత్వబుద్ధితో సొంపొందువాడు
పుణ్యపాపముల నీభూలోకమందు
గణ్యంబుగ త్యజించు గాన కౌంతేయ
యుక్తుండవగు బుద్ధి యోగంబుకొరకు

వ్యక్తంబుగాను ప్రాప్త్యప్రాప్తులందు
సుసమత్వబుద్ధి గాంచుటయే కిరీటి
అసమాన కౌశలం బన్నికర్మముల
మోక్షవిషయబుద్ధి బూనినయట్టి
వీక్షితాత్మానాత్మ భేదసంగతులు
కృతకర్మజ ఫలంబులెల్ల వర్జించి
క్షితిజన్మమనెడి సంకెలచేత కరము
వదలంగబడి యెట్టి బాధలులేని
పదమొందుచుందురు పార్థుండవినుము
దీపించి నీబుద్ధి దేహాభిమాన
రూపపంకంబు నిర్మూలించు నెపుడు
అపుడు వినందగు నర్థంబునకును
విపులంబుగానీవు వినినర్థమునకు
పౌనరంగ వైరాగ్యమును బొందగలవు
మును చలించెడి నీదు బుద్ధి వేదాంత
భావంబు వినుటచే పరమనిశ్చలన
భావమొందినదయి పార్థుండ పదప
పారికటజీవాత్మ పరమాత్మలకును
ఏకాత్మభావమే యెన్న సమాధి
ఆసమాధిని నెప్పుడచలమై యుండి
భాసిలునప్పుడు భాసురంబుగను

మొనుపు జెప్పిన యోగమును బొందగలవు
అనుడర్జునుం డిట్టులనియె కృష్ణగని
పలుమారు నీచెప్పబడిన సమాధి
నిలచియు బ్రహ్మంబునే నైతి ననెడి
చలనము లేని ప్రజ్ఞాసమేతునకు
పలుకు లక్షణమేది బ్రహ్మంబునందు
మట్టుపడిన బుద్ధిమంతు డేమనును
ఎట్టుల కూర్చుండు నెట్టులనడుచు
అనుడు కృష్ణుండిట్టులనియె నర్జునుని
తనకెడి ప్రత్యగాత్మ స్వరూపమున
తనయంద యెపుడు సంతసపడుచుండి
మనసుననున్న సమస్తంబులైన
తుచ్ఛకామంబుల దొలగించునపుడు
స్వచ్ఛచాంచల్య శూన్యప్రజ్ఞ గల్గి
అతడు స్థిత ప్రజ్ఞుడని చెప్పబడును
ప్రతిభ నాధ్యాత్మిక ప్రముఖ దుఃఖములు
గలుగ భీతమనస్సు గలుగనివాడు
ఎలమి సుఖంబుల స్పృహలేనివాడు
మును రాగభయరోషములు లేనివాడు
మననశీలుడు స్థిరమతి యనంబడును
క్షను సకల ప్రయోజనముల యందు

సమత నుదాసీనుసరణి స్నేహంబు
దనరనివాడు దత్తచ్ఛుభాశుభము
లొనరి సంతసపడడో యేవపడడో
శుభమున మోదం బశుభమున ఖేద
మభినయింపక యెవ్వ డవిక్కృతినుండు
అప్పూరుషుని బుద్ధి యఖిలకాలముల
జొప్పడియుండును సుస్థిరంబగుచు
ఎప్పుడు నీయోగి యింద్రియంబులను
తప్పక యింద్రియార్థంబులనుండి
అంతట కరచరణాద్యంగములను
ఎంతయు దాఁబేలు నిమిడించుకొన్న
అట్టుల నిమిడించు నప్పుడాయోగి
రాట్టు బుద్ధియె సుస్థిరంబుగానుండు
ఇంద్రియంబులచేత నింద్రియార్థముల
సాంద్రత గ్రహణంబు సలుపుచునున్న
దేహాభిమాన సందీపితాజ్ఞునకు
మోహకారణ శబ్దముఖ విషయములు
అభిలాషతప్ప నొయ్యన బోవుచుండు
శుభపరమాత్మను జూచియున్నట్టి
ఈస్థిత ప్రజ్ఞుని కీప్సితంబేని
సుస్థితిగనక యచ్చుగ పాసిపోవు

బలవదింద్రియములు బ్రహ్మాప్తి కొఱకు
అలఘుత యత్నించునట్టి ధీరుడగు
పురుషుని మానసంబును బల్మి చేత
హరియించుచున్నవి యమరేశపుత్ర
ఆయింద్రియంబుల నన్నింటియోగి
పాయక పట్టి మత్పరుడగుచుండు
ఎవనికి వశమ్మునై యింద్రియావళులు
నివసించువాని మనీష సంతతము
ఆపరబ్రహ్మమంద ధనంజయుండ
చాపల్యమొందక సంస్థితిం జెందు
విడదగు శబ్దాది విషయంబులెపుడు
నుడుగక చింతించుచున్న యాతనికి
ఆసక్తి యావిషయములందు బొడము
ఆసక్తి వలననే యభిలాష గలుగు
అభిలాషవలన జయ్యాన కిన్కబుట్టు
అభివృద్ధమగు కిన్క నవివేక మొదవు
అవివేకమున గురూక్తార్థ విస్మృతియు
వ్యవధిలే కుదయించునట్టి విస్మృతిని
బుద్ధినాశంబగు బుద్ధి నాశమున
బద్ధుడై నశియించు భారతాన్వయుడ
పొడము రాగద్వేషముల చేత విడువ

బడినవై తన మనోవశములై యున్న
ఇంద్రియంబుల చేత నింద్రియార్థముల
తంద్రలేక భుజింపదనరుచునున్న
స్వవశమొందిన మానసము గల్గువాఁడు
ప్రవిమలత్వము గాంచి రాజిల్లఁగలఁడు
క్రమముగ విమలతగనిన యీయోగి
కమిత దుఃఖక్షయంబగు కల్లగాదు
కడు నిర్మలమనంబుగల పూరుషునకు
వడినిశ్చయ స్వరూపంబైన బుద్ధి
పొలుపొంది సుస్థిరంబుగ నిల్చియుండు
కలుషితేంద్రియ వినిగ్రహ విహీనునకు
జానుగ నాత్మవిషయ బుద్ధిలేదు
వానికి నాత్మభావనయును లేదు
వలనుగ బ్రహ్మ భావన లేనివాని
కలఘు చిత్తోపరత్యాప్తియు లేదు
చిత్తోపరతిలేని చెడుగున కెట్లు
హత్తు బ్రహ్మానందమనెడు సౌఖ్యంబు
వివిధేంద్రియంబులు విషయంబులందు
దవిలిచరించుచు దనర నేమనము
బలిమినిపురుషుచే బంధింపబడక
చెలువుగ ననుసరించి చరింపుచుండు

ఆమనం బీపురుసాధము ప్రజ్ఞ
నోమక నీటియందోడను గాలి
కవిసిముంచునటు లాకర్షించుగాన
ఎవని యింద్రియముల నెల్లనంతటను
స్వవిషయంబులనుండి బంధింపబడునో
తివిరి యాతనిబుద్ధి తిరముగానుండు
ఏయాత్మ విషయమై యెసగెడి బుద్ధి
ఏయెడ బుద్ధిరహితులైన యెల్ల
ప్రాణులకు నగోచరంబౌట వలన
అనక నిశవలె నప్రభంబగునో
ఆయాత్మ విషయమింపగు బుద్ధియందు
కాయస్థితేంద్రియగ్రామ నిగ్రహము
ఏమరకుండ నెవ్వేడ జేయువాడు
తా మేలుకొనుచు నాత్మను జూచుచుండు
వృద్ధిగ శబ్దాది విషయమా నెట్టి
బుద్ధియందెప్పుడు భూతంబులెల్ల
జాగ్రితనుండు నాశబ్దాదివిషయ
కాగ్రియబుద్ధి నాత్మావలోకనము
తగజేయు ముని కవిద్యాస్వరూపంబ
యగుటరాతిరి రీతి నప్రకాశమగు
అన్య ప్రవాహతోయములెల్ల నదుల

మాన్యతో యమున నింపబడినదైన
మేర నెన్న డతిక్రమింపక యున్న
వారిరాశిని జేరు వైఖరినన్ని
అభిలాషలే యింద్రియ గ్రామనియమ
విభవసమేతుం బ్రవేశించుచుండు
ఆపురుషుండె బ్రహ్మైక్యంబునొందు
ఓపడు కామకుండొంద నించుకయు
ఏపురుషుండైన నెల్ల కామముల
నేపారవర్జించి స్పృహవిసర్జించి
మసలక యాత్మాభిమానంబు విడిచి
వేస మమత్వంబుతో విరహితుండగుచు
స్వీయ జీవనమాత్ర చేష్టావశేష
దైయెప్డు చరియించు నప్పురుషుండు
ఓపి కైవల్యంబు నొందుచున్నాడు
ఓ పార్థయిదియె బ్రహ్మోద్భవనిష్ఠ
సడల కీబ్రహ్మనిష్ఠను పొంది మోహ
పడకుండు నీపరబ్రహ్మ నిష్ఠయెడ
కాయావసాన తత్కాలమందైన
పాయకనిలిచి నిర్వాణంబునొందు
అని లోకమునకుగా హరితత్త్వమింద్ర

తనయు నిమిత్తమాత్ర మొనర్చి తెలిపె
అని ధృతరాష్ట్రున కా సంజయుండు
వినిపించె నీరీతి వివరంబుగాను
ధరనిది త్రిపురసుందరి కటాక్షమున
నరయ శ్రీ సూర్యనారాయణ పుత్ర
వనజాక్షమిత్ర శ్రీవత్స సగోత్ర
కనదింద్రకంటి వేంకట శాస్త్రికృతము
రమహరిసూక్తి తరంగిణియందు
శమదాయకంబైన సాంఖ్యయోగంబు
అనబడు నిదియు రెండవ తరంగంబు
దనగ నీకిది యర్పితంబౌనుగాత
నిహతాహితానీక నిర్మలాలోక
గ్రహరాజతేజ వేంకట శైలపాల.

శ్రీరస్తు.

హరిసూక్తి తరంగిణి.

కర్మయోగము.

తృతీయ తరంగము.

శ్రీదయాలేశ పూరిత సేవకాశ
వేదశీర్ష నివేశ వేంకటాద్రీశ
సవతులేని దయారస ప్రసారమున
నవధరింపు మదీయమైన విన్నపము
ప్రాగ్వ్యక్తమగు మాధవుని వాక్యసమితి
సర్వంబువిని క్రీడి జ్ఞానకర్మముల
అపవర్గ సాధకంబయిన విద్దియని
సుపథంబుగ నెఱుంగు సూటివాటిలక
వాసుదేవునిజూచి వచియించెనిట్లు
వాసవవినుత పావన చిత్రచరిత్ర
కర్మమూలకమైన జ్ఞానంబెసర్వ
కర్మంబుకంటె యోగ్యంబనినీకు
సమ్మతమేని భీషణ కర్మమునకు

పాత్మనినన్నిట్లు పురికొల్పనేల
తలప రెంటను మిశ్రితంబైనదాని
వలెనున్న సంశయాస్పద వాక్యమునను
పూనినాబుద్ధిని మోహింప జేయు
వానితీరున గానబడుచు నున్నావు
చేసిచేనేను ముక్తిని జెందగలనో
కానమి నీజ్ఞాన కర్మంబులందు
దాని నానతియుమ్ము దగనిర్ణయించి
మానితకరుణ రమా మనోహరుడ
అనుడు నానగధారి యర్జునుంగాంచి
యనుకంప దీపింప ననియె నిప్పగిది
పనిగ నాత్మానాత్మ వస్తువివేక
మొనరువారికి జ్ఞానయోగంబుచేత
నిర్మలచిత్త సందీప్త యోగులకు
కర్మయోగముచేత గమనీయనిష్ఠ
ఇరుతెఱంగుల నిర్ణయించి చెప్పబడె
పురుషుడు యజ్ఞప్రముఖ కర్మములను
ఆచరింపనిచో క్రియాశూన్యమనెడి
వాచకనిశ్చయ భావముంగనడు
దురితకర్మంబుల దొలగుటవలన
పురుషుల కాదర్శమున శుద్ధిమైన

తన యందు నాత్మను దర్శించునట్లు
ఘనతరజ్ఞానంబు గలుగుచున్నయది
కనగ జ్ఞానములేని కర్మసన్యాస
మననె నైష్కర్మ్య విస్ఫుటసిద్ధిగనదు
క్షణమాత్రమైన నొకానొక డేని
అణుమాత్రమును కర్మ మాచరింపక యెం
వసియింపలే డేయవస్థయందైన
ప్రసితుండవై విను పాండుకుమార
అదియుక్తమాగదా యఖిల జనంబు
మొదట రాగద్వేష ముఖ్యంబులైన
ప్రాకృత గుణకదంబముచేత నవశ
మై కర్మమొనరించు నవని నర్జునుడ
ఎవడు వాగాది కర్మేంద్రియంబులను
నవయక పట్టి మానస వృత్తిచేత
వెలయంగ శబ్దాది విషయంబులెల్ల
తలచుచునుండు నాతండవివేకి
యనియు మిథ్యాచారుడని జెప్పబడును
అనవధానుడవుగా కనఘ యాలింపు
సడలకెవ్వడు మదిజ్ఞానేంద్రియముల
నడగించి కర్మేంద్రియంబుల చేత
కర్మయోగము ఫల కాంక్ష లేకుండి

ఓర్మిగ జేయు వాడుత్తముండగును
ఓ నరోత్తముడ జేయుము నీవు నిత్య
మైన సంధ్యావందనాది కర్మముల
ఇప్పుడర్జునుడ యే హేతువువలన
నొప్పుకర్మము సేయ నుడుగుటకంటె
స్వీయకర్మముచేత శ్రేష్ఠతరంబౌ
నే యెడ కర్మంబులేవియు లేక
యమరునీకు శరీరయాత్రయుగూడ
క్షమ ప్రసిద్ధిని బొందజాలదు సుమ్ము
నిగమోక్తి వైఖరినిన్ ధనంజయుడ
భగవద్విషయ కర్మ వర్తనకంటె
ఇతర కర్మమునందు నీలోకజనుడు
తతముగ కర్మబంధన బద్ధుడగును
అలరి యాయజ్ఞార్థమైన కర్మమునె
అలవడు కర్మఫలాసక్తి విడిచి
పొలుపుగ నాచరింపుము సవ్యసాచి
జలజాసనుడు పూర్వ సర్గ కాలమున
ప్రజలను యజ్ఞ సంపదతో సృజించి
విజయుండ యాతడివ్విధమున బల్కె
ఈయజ్ఞమున బ్రజాసృష్టి జేయుండు
ఈయజ్ఞ మిష్టేచ్ఛలిడుగాక మీకు

జనులార యీసుయజ్ఞంబుచే నింక
ననిశంబు మీరలింద్రాది దేవతల
వృద్ధినొందింపుడు వేల్పులిమ్ము
వృద్ధినొందింతురు వృష్ట్యాదికముల
అన్యోన్య మభివృద్ధి నందించుకొనుచు
అన్యోన్యమునకు శ్రేయము నొందగలరు
యజ్ఞంబుచేత బ్రహర్షింపబడిన
యజ్ఞభుజులును హృద్యంబులైనట్టి
స్త్రీపశుధన సుతాదిక భోగములను
ఏవు మీరగ మీకు నిచ్చుచుండెదరు
వారిచేత నొసంగబడి యున్నయట్టి
భూరివృష్ట్యాన్నాది భోగంబులెల్ల
ఎవడీనిలింపులకిడక తానొకడె
తవిలి భుజించునాతడు తస్కరుండె
అమరుల యజ్ఞము సేయ నవశిష్టమైన
యమృత మనంజను నన్నంబుదినెడి
శీలంబుగలయట్టి శ్రేష్ఠపూరుషులు
వైళంబుగ నశేష పంచసూనాది
వృజిన వ్రజముచేత విడబడుచుంద్రు
విజయుడ నూరుట విసుచుటమరియు (యు
డలుక గాల్చుటయు గోయుటయు నూడ్చుట

ఎఱుగు మీసూనంబు లేనని గృహిణి
అఱుమనీవు సురాలయము వానినివియ
మఱువకయుండుమీ మానసంబందు
భువియందు స్వోదర పూరణంబునకు
ఎవరు పాకము పచియింతురో యట్టి
వారు పాపాత్ములు పాపపుంజములె
వారుభుజించెడి వారు ఫల్గునుడ
అన్నముచే ప్రాణులవని బుట్టుదురు
అన్నంబుబుట్టు వర్షాధిపువలన
యజ్ఞంబువలన వర్షాధిపుడగును
యజ్ఞంబు కర్మమునందు జనించు
నిగమంబువలన జన్మించుకర్మంబు
తగుశ్రుతి యక్షరోద్భవమందు నెఱుగు
కావునశ్రుతి యెల్లకతల వ్యాప్తమయి
యేవేళయజ్ఞమందే యుంచబడియె
పొరిపొరి నెవ్వడీ పూర్వోక్తరీతి
స్థిరతబ్రవర్తింపఁ జేయంగబడిన
సలలిత మీజగచ్చక్రంబు నిచట
వలనుగ దా ననువర్తింపకుండు
అతడు పాపాయుషుఁడై యింద్రియార్థ
తతిసక్తుడగుట వ్యర్థము వానిబ్రతుకు

ఎవఁడో కతనయందునే తృప్తుఁడగునో
అవిరత మాత్మయం దాసక్తుఁడగునో
తనయందునే ప్రమోద పడునో యట్టి
కనదాత్మవిదునకు గార్యంబులేదు
పరికింప నాపరబ్రహ్మనిష్ఠునకు
పొరికర్మ మొనరింప పుణ్యంబులేదు
త్యజియింప ప్రత్యవాయం బొందులేదు
విజయుండ యీబ్రహ్మవేత్తకు నెప్డు
సకల భూతములందు స్వప్రయోజనము
సుకరత్వమునకు నించుక యాశ్రయంబు
ఏదియు లేదది హేతువువలన
కాదనకర్జున కార్యకర్మముల
సలుపుము ఫలముల సంగంబులేక
ఫలసంగరహితుఁడై భవ్యకర్మమును
సలిపిన జనుడు మోక్షము నొందగలడు
వలదిక సందేహపడ దీనియందు
జనకాదులైన రాజర్షులు మున్ను
ఘనముగ నిష్కామ కర్మంబుచేత
స్థిరచిత్తపరి శుద్ధిజెందిరి గాన
కరమునీవునిక లోక ప్రయోజనము
కనుచున్నవాఁడవై కర్తవ్యకర్మ

మొనరింపదగుదు వత్స్యాత్స్వహా గరిమ
ఇలబ్రహ్మవేత్త యేయేకర్మ మెలమి
సలుపునోయయ్యది సలుపు బామరుడు
ఎదిప్రమాణము జేయునెపుడు నాజ్ఞాని
అదిప్రమాణము జేయు నజ్ఞానిగూడ
నాకొనరింపగన్ దగినకర్మంబు
లోకమందేది యాలోకింపలేదు
ముందునాచేతను ముల్లోకములను
బొందబడనిదియున్ బొందదగినది
ఐనదెద్దియును లేదావంతయేని
ఐనను గర్మమందు వసించియుంటి
మత్తుడగాక కర్మమునందు నేను
ఒత్తుగ వర్తింప కుండితినేని
నరులన్నివిధముల నాదుమార్గమును
వరుసదప్పకయే ప్రవర్తింపుచుందు)
ఉడుగక కర్మమే నొనరింపకున్న
చెడిపోదురీజనుల్ సిద్ధంబు పార్థ
గాసనే వర్ణసంకర కర్తనౌదు
దానసర్వప్రజాధ్వంసినే నౌదు
అవిరతంబును కర్మమందు సక్తులయి
అవివేకు లొనరించునట్లు కర్మమును

ప్రజలయామార్గ ప్రవర్తనంబెల్ల
విజయ మాన్పుటను గావింపగాదలపు
గనిన యాత్మజ్ఞుడు కరమసక్తుడయి
ఒనరింపగాదగు నూఱకుండక మె
అవని పండితుడు కర్మానురక్తులగు
అవివేకజనుల కర్మాత్యంతసక్తి
గనిన బుద్ధి చలింపగా జేయదగదు
అనవధానత మాని యాచరించుచును
స్థిరతకర్మములెల్ల జేయింపవలయు
సురరాజసుత విను సూటిగా మరియు
తగని యహంకార ధర్మంబుచేత
తగు తెల్విలేని చిత్తముగల్గువాడు
ప్రకృతిసంజాత కార్య కరణరూప
సకలేంద్రియములచే సరవిగవాని
వికృతులచేతను వివిధరీతులుగ
ప్రకటంబుగ నొనర్పబడిన కర్మముల
నేనె చేసితినని నిత్యంబుదలచు
జ్ఞానవంతులతోడ సంగంబుగలిగి
తత్త్వంబుదెలియు నుత్తముడైన మొదల
సత్త్వాదిగుణముల సంతతిన్ వాని
కర్మంబులన్ విభాగపు వేళయందు

పేర్మి నింద్రియములు విషయంబులందు
చరియించునని యెంచి సక్తుండుగాడు
పరమాత్మ తత్త్వంబు పరికించుచుండు
ప్రకృతిజన్యములు సత్త్వముఖంబులైన
సకలగుణంబుల సమ్మాధులగుచు
ఎవరింద్రియంబుల నింద్రియార్థముల
నవిరతం బాసక్తులగుచు నుండెదరో
స్వైకమందులయి సర్వజ్ఞులుగాని
వారల బుద్ధిసంపద సంచలించి
తొలగిపో నాత్మవిదుండైనవాడు
సలుపగూడదు సుమ్ము సత్యప్రతాప
మానక సర్వకర్మములు నాయందు
జానుగనునిచి సుజ్ఞానబుద్ధి మెయి
మహిని నిష్కామివై మమకారముడిగి
విహితకార్యంబని విగతతాపమున
కాదనకింక సంగ్రామంబొనర్పు
నాదు కార్యంబున నమ్మికగల్గి
ఏమి యసూయ నామెడలేనియట్టి
ఏమానవులు ప్రీతినీనామతంబు
వారక యెప్పు డనువర్తించుచుండ్రో
వారెల్లరును పుణ్యపాపస్వరూప

కర్మబద్ధులుగారు కౌంతేయవీర
శర్మద మీమదాశయ మొకింతయును
ఎవరసూయను నాశ్రయింపకుండెదరో
అవివేకులు నశేషమగు జ్ఞానమందు
పరమమూఢులునైన వారినినీవు
పరికించిచెడినట్టి వారిగా దెలియుము
మిగుల జ్ఞానముతోడ మెలయువాడైన
స్వగత జన్మాంతర సంస్కారమునకు
సరిగవర్తించును సర్వభూతములు
వరుసగ స్వస్వభావము నొందుచుండు
జ్ఞానేంద్రియ వినిగ్రహము నాజ్ఞయును
జేనిజేయగజాలు దివిజేంద్రపుత్ర
ప్రమదమిష్టమున వైరమనిష్టమందు
రమణన్ బ్రతీంద్రియార్థములందు గలవు
వీనిదానంబున నీపూరుషునికి
పూనిరాగద్వేషములు మోక్షగతికి
అంతరాయములైన యరిపక్షములుగ
అంతటనెంతురో యానిదానమున
విశసించునారాగ విద్వేషములకు
వశుడుగాగూడదు పాండురాట్తనయ
ఓపి సమ్యగ్రీతి నొనరింపబడిన

'స్వాపర వర్ణాశ్రమాచారముఖ్య
ధర్మంబుకంటె నింద్యంబైనస్వీయ
ధర్మంబు శ్రేష్ఠంబు తనధర్మమందు
మరణమైనను భవ్యమార్గంబు జూపు
పరధర్మము నరక భయము నొందించు
అనవుడు పార్థుండు హరి కిట్టులనియె
వనజాక్షపురుషుండు పాపంబుజేయ
ఎద నిచ్చలేకపోయిన బల్మివలన
ఎదికారణంబున భృత్యునిరీతి
ప్రేరితుండగుచు దుష్కృత మాచరించు
కారుణ్యమున దెల్పు కమలపత్రాక్ష
అనిన వివ్వచ్చున కనియె కృష్ణుండు
అనఘ యాకర్ణింపు మదివచించెదను
ఇవుడు నీవడిగిన యికారణంబు
చపల రజోగుణజంబు కామంబె
ఈకామమొకనిచే నెడల కొట్టబడి
పోకక్రోధాకారమున వికారించు
అధిక భక్షణమైన యది పాపరూప
మదిగాన నీకామమకట యీమోక్ష
గతియందు వైరిగాగ నెరుంగు పార్థ
సతతంబునేరీతి సహజ ధూమమున

జ్వలన తేజము గప్పబడునో యేరీతి
మలినత నద్దంబు మరుబడు నెల్లు
మావిచే గర్భంబు మాగ్పడియుండు
అవిధంబున నమ్మహా కారణమున
అరయ నీజ్ఞాన మావృతంబయ్యె
పూరింపగ నశక్యముగ నున్నదియును
చాలిమిలేక యిచ్ఛా స్వరూపంబు
వాలాయమును జ్ఞానవంతుని కరియు
ఐన యిక్కామ మాయతశక్తిచేత
జ్ఞాన మావృతమయ్యె గాండీవివినుము
మొనసిన యిక్కామమున కధిష్ఠాన
మెనయు మనోబుద్ధు లింద్రియంబులును
ఈయింద్రియములచే నీ హేయకామ
మాయతజ్ఞానంబు నరికట్టియుండు
దేహిని పైకైన తెలుగులచేత
మోహింపజేయును పూనికతోడ
కావున నింద్రియగ్రామనిగ్రహము
కావించి ముందుగ కౌంతేయనీవు
అనయమాత్మజ్ఞాన మనుభవజ్ఞాన
మునుడుల్చునది పాపమూర్తియునైన
ఈకామముం ద్యజియింపు లెస్సగను

కైకొనుమీబుద్ధి కడునిష్ఠమెయిని
అలఘుపండితులు శ్రోత్రాద్యింద్రియములు
కలిత దేహాదులకంటె శ్రేష్ఠములు
అని చెప్పుచుండెదరట్లు మానసము
ఘన మింద్రియంబులకంటెను బుద్ధి
మానసంబునకంటె మానితంబాత్మ
మానిత నిశ్చయాత్మక బుద్ధికంటె
వ్యతిరిక్తమగు సాక్షిభావంబుచేత
అతులిత స్థితినున్న యదిపరమాత్మ
ప్రతిభతో నీప్రకారము బుద్ధికంటె
వ్యతిరిక్తమైయున్న యాత్మ నెరింగి
మనసును నాత్మచే మరి నిగ్రహించి
ఘనదుఃఖమున బొందగల కామరూప
వైరిసంహారంబు వారక జేసి
పారమార్థికవృత్తి బడయు మర్జునుడ
అనుచు నర్జునుగూర్చి యతులితాదరము
గనుపింప బోధించె గరుడకేతనుడు
అని ధృతరాష్ట్రున కాసంజయుండు
వినిపించె నీరీతి వివరంబుగాను
ధరనిది త్రిపురసుందరి కటాక్షమున
నరయ శ్రీసూర్యనారాయణ పుత్ర

వనజాక్షమిత్ర శ్రీవత్ససగోత్రి
కనదింద్రకంటి వేంకటశాస్త్రికృతము
రమహరిసూక్తి తరంగిణియందు
క్రమసమీరితమైన కర్మయోగంబు
అనబడునిదియె మూడవ తరంగంబు
దనర నీకిది యర్పితంబానుగాత
నిహతాహితానీక నిర్మలాలోక
గ్రహరాజతేజ వేంకటశైలపాల.

శ్రీ ర స్తు.

హరిసూక్తి తరంగిణి.

జ్ఞానయోగము.

చతుర్థ తరంగము.

శ్రీవేంకటనగాక భృతభక్తలోక
ఆవాసితశ్రీక యవధరింపుమిక
ధీనిధిౖమెన కౌంతేయు నీక్షించి
జ్ఞానచిత్తవిహారి శౌరి యిట్లనియె
ఆదియం దవ్యయంబైన యీయోగ
మాదివాకరున కేనదుగఁజెప్పితిని
వనరుహాప్తుడు వైవస్వతుండనెడు
మనువునకుంజెప్పె మరల నామనువు
వచియించెనిక్ష్వాకు వసుమతీపతికి
ప్రచురమయ్యెఁబరంపరా ప్రాప్తినిట్లు
నిమిముఖ్యరాజర్షి నివహంబు దీని
క్రమమెఱింగి రనంతరము కాలమమిత
మైననీలోకమందది నష్టమయ్యె
ఘనుగ విచ్ఛిన్న సంప్రదాయమయి

భక్తుండవనినాకు వరసఖుండవని
ప్రోక్తమైనది యిప్డు యోగంబునీకు
ఓపార్థయిదితొంటి యోగంబెసుమ్మా
జ్ఞాపితంబిది రహస్యం బనుత్తమము
అనుఁడు పార్థుఁడు సంశయావిష్టుఁడగుచు
ఘనవిధేయత కృష్ణగని వాసుదేవ
భవదీయజన్మంబు ప్రకృతమైయుండె
సవితృని జన్మంబు సర్గాదినయ్యె
అతనికీవీయోగ మానతిచ్చితని
మతినెట్లునమ్ముదు మాధవాయనిన
వనజలోచనుఁడిట్లు వచియింపఁదొడఁగె
వినుము నేవివరింతు విజయ యిప్పటికి
నీకును నాకు ననేక జన్మములు
దాకొని క్రమశీలత నతిక్రమించె
ఏనెఱుంగుదువాసి నెల్ల తెల్లముగ
ఈనీవెరుంగలేవిది పరంతపుఁడ
భయదజన్మములేని వాడనైయుండి
వ్యయముగానని స్వభావంబు గల్గియును
స్వయముగా బ్రహ్మాది సకలభూతముల
నియమించువాడనై నిజమాయయందు
నివసించి నేనుదానికిలోనుగాక

అవతరించుచునుందు నాత్మీయమాయ
ఎప్పుడెప్పుడు ధర్మహీనమౌచుండు
నెప్పుడెప్పు డధర్మవృద్ధియౌచుండు
అప్పుడప్పుడు భూమి నామాయచేత
దప్పక సృజియించెదను నన్ను నేను
సుకృతసంగతుల శిష్టులనురక్షింప
సుకృతాన్యరతుల దుష్టులను శిక్షింప
ప్రతియుగంబందు ధర్మంబునిల్పుటకు
క్షితియందు నవతరించెదఁ బాండవేయ
అప్రాకృతమును మాయారూపమైన
నాప్రకృష్టతర జన్మప్రకారంబు
ధన్యావనాది మత్కర్మప్రకార
మీన్యాయమైన చెయ్ది యథార్థముగను
ఎవఁడెఱుంగునో యాతఁడే మేనువిడిచి
భువి పునర్భవ మొందఁబోఁడు నన్నొందు
కను కెంపు వెరపు రాగము నుజ్జగించి
నను నాశ్రయించుచు నాస్వరూపముగ
పరిణమించిన మనః పరమవృత్తులయి
ధరననేకులు జ్ఞానతపముచే నిత్య
పరిశుద్ధులైనాదు ప్రత్యక్షరూప
మరసి పొందిరి పూర్వమందు ఫల్గునుఁడ

ఏరీతినెవరు నన్నెఱుంగు చుండెదరొ
వారినట్లు ననుగ్రహించు చుండెదను
మనుజులు పార్థ సమస్త వైఖరుల
ననుసరించుచునుందు రస్మదీయగతి
కర్మ ధామ నరలోకమున వేగముగ
కర్మజఫలసిద్ధి ఘటియించు గాన
నిజకర్మ ఫలసిద్ధి నెరిగోరి జనులు
యజయింతురిందె యింద్రాదిదేవతల
సురరాజతనయ యీకోణిపైతొల్లి
గురుకర్మ సత్వాది గుణ విభాగముగ
నాచేద్విజాది వర్ణ చతుష్టయంబు
ఏచిధనంజయ సృజియింపఁబడియె
వానికిగర్తనై వరలుచునుందు
నైన నకర్త నవ్యయుగ నన్నెఱుఁగు
రావు సృష్ట్యాది కర్మములు నన్నంట
అవంత కర్మ ఫలాశ నే నెఱుఁగ
ఈ తెఱంగున నన్ను నెవ డెఱింగెడినొ
యాతడు కర్మ సంహతిఁ గట్టుబడడు
పొలుపుగ నీవిధంబు నెఱింగి మున్ను
గల ముముక్షువులచేఁ గర్మ మెంచఁబడె
నదిగాన మును జనకాదీష్టమైన

యది పురాతన కర్మమయొనర్పనీశ్రు
కర్మమెట్టి దకర్మకలన మెట్టిదని
పేర్మి మోహితులైరి విబుధులునిందు
ఏకర్మ మెఱిఁగి కీడెనయకుండెదవొ
యాకర్మ మెఱుఁగ నీకరసి చెప్పెదను
కడక కర్మాకర్మక వికర్మములయు
కడిమి నెఱుంగుట గహనంబు గాన
మహిశాస్త్రవిహిత కర్మముయొక్క నిజము
ప్రహితంబుగ నెఱుంగవలసియునుండె
ఒగి దూష్యకర్మంబు యొక్కయు నిజము
తగువారి కధిక బోద్ధవ్యముం గలదు
క్షితికర్మరహిత తూష్ణీంభావమందు
నతుల తత్వమెఱుంగ నగునది గలదు
సకలేంద్రియ క్రియా సద్భావమందు
నకలంకముగ సాక్షియై యున్న తనకు
ఎవ డకర్మత్వంబు నీక్షించుచుండు
తవుల బ్రహ్మంబు జ్ఞాతంబగుచుండ
దనకుఁగాఁ జేయఁగఁ దగిన కర్మంబు
దనరగృతంబని దర్శించునెవఁడు
ధరవాఁడు నిశ్చయాత్మకబుద్ధి యుతుఁడు
మరియు సమస్త కర్మకరుండు వాఁడె

యోగినాఁబడును మర్త్యులయందు వాఁడె
ఈగతి నెప్పుడు నీక్షించు నెవని
కర్మంబులెల్లను కామసంకల్ప
నిర్ముక్తములయి రాణించుచునుండు
ప్రకటితజ్ఞాన పావకదగ్ధమైన
సకల శుభాశుభాశ్రయ కర్మములను
కలుగు నప్పురుషునొక్కని బ్రహ్మవిదులు
పలుకుచునుందురు పండితాగ్రణిగ
ఎడపక కర్మ కర్తృత్వాభిమాన
మడచియు విషయంబులందును కర్మ
ఫలమునందును గర్తృ భావంబుఁగొక్క
కలితాభిమానంబు గానకయుండి
జ్ఞానంబుచేతను సంతృప్తుఁడగుచు
ఆనికలేనివాఁడయి కర్మమందు
వర్తించుచుండిన వాఁడయ్యునతఁడు
కర్మనాఁబడకుండు కాసంతయేని
పొరలేము నిజచిత్తమును బాహ్యకార్య
కరణ సంఘాతంబు కడిమినిర్జించి
అఖిలవస్తు పరిగ్రహంబువర్జించి
నిఖిలాశ లుడిగి ప్రాణిక తనుస్థితికై
యుపయోగమగు కర్మమొనరించు జనుడు

ఎప్పుడును ఘోరసంసృతి బంధరూప
దురితంబు బొరయఁడు దూరీకృతారి
పరులయాచింపక బడయులాభమున
పరితుష్టినొంది ద్వంద్వములెల్లఁగడచి
పరిహృతమత్సర భావంబుబూని
చిరయదృచ్ఛాలాభ సిద్ధికాలమున
యరయదాని యసిద్ధియైన కాలమున
సముడైన జనుడు కర్మములు చేసియును
భ్రమరూపసంసార బద్ధుండు గాఁడు
సంగంబుజెందక సంసారబంధ
సంగతి నెడబాసి జ్ఞానమందున్న
స్వాంతంబుగలవాఁడు యజ్ఞంబుకొరకు
సంతతంబును లోక సంగ్రహార్థంబు
కర్మముచేసిన ఘనునికి సఫల
కర్మమెల్ల నశించు కౌంతేయవినుము
బ్రహ్మంబె హోమకారణ సాధనములు
బ్రహ్మంబె గోఘృత ప్రముఖహవిస్సు
బ్రహ్మాగ్ని కర్తృరూపకమైన యట్టి
బ్రహ్మంబుచేతను బ్రహ్మంబె హుతము
బ్రహ్మకర్మమున స్వరసమాధిచేత
బ్రహ్మమే గంతవ్య ఫలమందు తెలివి

పొందిన వానికెల్లపుడు కర్మమేది
కొందఱు కర్మయోగులు దేవయజన
సాధనమైన యజ్ఞమునే ఫలేచ్ఛ
సాధుతరంబుగ సలుపుచుండెదరు
ప్రాజ్ఞులు కొందఱొప్ప హవిస్సిద్ధాది
యజ్ఞసాధనములచే నతిపరమార్థ
పరివృతాత్మను పరబ్రహ్మాగ్నియందు
విరజస్సమాధిచే వేల్చుచుండెదరు
కొంద ఱుత్తమ నైష్ఠికులును శ్రోత్రంబు
మొందగు నింద్రియంబుల నిగ్రహమను
సందీపితాగ్నులజాడ వేల్చెదరు
కొందఱు శబ్దాది గురువిషయముల
కుందక యింద్రియాగ్నుల వేల్చుచుండ్రు
కొందఱొనర్చు భంగులు పార్థవినుము
జ్ఞానకర్మేంద్రియాఘ విషయంబులను
ప్రాణాది దశ మరుద్వ్యాపారములను
జ్ఞానరూపేంధన సమితి సందీప్త
మౌనిజాత్మ యమయోగాగ్ని వేల్చెదరు
పుడమిని గొందఱు పుణ్యతీర్థముల
దడయక ద్రవ్యప్రదాన యజ్ఞమును
చపలతవిడి కృచ్ఛ్ర చాంద్రాయణాది

తపమను యజ్ఞముత్తములు కొందఱును
అపోవ ప్రాణసంయమనాదియోగ
రూపయజ్ఞము నొనర్తురు గొందఱనఘ
స్వాధ్యాయ పారాయణాఖ్య యజ్ఞమును
సాధ్యశాస్త్రార్థ విజ్ఞాన యజ్ఞమును
యజియింత్రుకొంద ఱొయ్యన కొందఱరయ
సజవ జితేంద్రియుల్ సంశితవ్రతులు
ఇలయకకొందఱు ప్రాణమువృత్తి
నల యపానము వృత్తియందువ్రేల్చెదరు
వలనుగ కొందఱపానమ్ము వృత్తి
నలరి ప్రాణము వృత్తియందు వ్రేల్చెదరు
రేచకపూరక వృతకుంభకముల
నాచరింపఁగల ప్రాణాయామమందు
నమరెడివారు ప్రాణాపానగతుల
క్రమముగనరికట్టి కడఁకవ్రేల్చెదరు
పరిమితాహారులై పరగుకొందఱొగి
పొరలు వాయువిశేషములను బూర్వంబు
స్వవశీకృతములైన వాయువులందు
నవియొక వ్రేల్చుచున్నారు ఫల్గునుఁడ
ఈయుక్తమైన వారెల్ల యజ్ఞవిదు
లైయజ్ఞ దూరీకృతాఘులై యుందురి

ధర యజ్ఞశిష్టామృతంబు భక్షించు
పురుషులు బ్రహ్మంబు బొందుచుండెదరు
మునువచించిన యజ్ఞముల నొక్కటేని
నొనరింపనోపక యున్నమర్త్యునకు
అరయుమీలోకమే ప్రాప్తింపకుండు
పరలోక మెబ్బంగిఁ బ్రాప్తించుఁ బార్థ
క్షితినిట్లు బహువిధాకృతుల యజ్ఞములు
శ్రుతిముఖంబుననె విశ్రుతములైయుండె
గనుము వానినినెల్ల కర్మజంబులుగ
పొనరనిట్టులెఱింగి ముక్తుండవగుదు
జ్ఞాన యజ్ఞము ద్రవ్యసాధన సాధ్య
మైన యజ్ఞముకంటె నగును శ్రేయంబు
చిరకర్మమెల్ల నశింపకుండియును
పొరయు బ్రహ్మజ్ఞానమున సమాప్తమగు
అకలంక తత్త్వజ్ఞులగు జ్ఞానవంతు
లొకట నీకేజ్ఞాన ముపదేశసరణి
అడరించెదరో దాని సాష్టాంగవినతు
లిడుటచే నెఱుఁగని వెల్లభాగముల
చొప్పడుగుటచేత శుశ్రూషచేత
గొప్పగాఁదెలియుమీ కురువంశవర్య
విజ్ఞానము నెఱింగి యికయిట్టిమోహ

మజ్ఞుండవై యెప్పు డొందకుండెదవొ
ఏజ్ఞానమహిమచే నెల్లప్రాణులను
ప్రజ్ఞ చేనీయందఁ బరికింపఁగలవొ
ఆయనంతరము బ్రహ్మస్వరూపుండ
వైయున్న నాయంద యటుచూడఁగలవు
పాపాత్ములగు నెల్లవారలకంటె
పాపమెక్కుడొనర్చు వాడవై యున్న
నీవొక్క జ్ఞానంబనెడి తెప్పచేత
తావక కిల్బిషోదధి దాటఁగలవు
పాండవేయ జ్వలించు వహ్నికట్టియల
మండింపఁజేసి భస్మమొనర్చునట్లు
జ్ఞానాగ్నిహోత్రంబు సర్వకర్మముల
మానక గాల్చి భస్మముగా నొనర్చు
జ్ఞానంబుతోడను సాటిపవిత్ర
మైనది యీలోకమందెందు లేదు
విహిత యోగాభ్యాసి పెక్కుకాలమున
మహాసిద్ధుఁడై తనమది జ్ఞానమొందు
తగఁ శ్రద్ధధానుఁడై తత్పరుండగుచు
నిగృహీత చంచలేంద్రియుఁడైన నరుఁడు
జ్ఞానంబునొందును జ్ఞానంబునొంది
మానితంబగు శాంతి మరివేగమొందు

జ్ఞానహీనుడును విశ్వాస హీనుండు
మానస సందేహి మనుజుండు చెడును
ఎందును సందేహ వృతమానసుండు
ఇందునందును జెందఁ డేమేలుగనఁడు
విమలయోగంబున విడువంగఁ బడిన
అమిత కర్ముఁడయి బ్రహ్మజ్ఞానరూఢి
ఛిన్న సందేహుఁడై స్థిరమనస్కుఁడయి
సన్నుతిగను వాని సర్వకర్మములు
బంధింపనేరవు పాండవోత్తముడ
అందున సుజ్ఞాన మనెడిఖడ్గమున
అవివేక సంజనితాత్మ సంశయము
జవమున ఖండించి జ్ఞానయోగంబు
అనుసరించి యొనర్పు మడలకీవిపుడు
అనిజేయ లెమ్ము సయ్యాన యర్జునుండ
అనుచు మురారి దయారసం బొలుక
గనుచు పార్థునకు నికరణేన్వచించె
అని ధృతరాష్ట్రున కాసంజయుండు
వినిపించె నీరీతి వివరంబుగాను
ధరనిధి త్రిపురసుందరి కటాక్షమున
నరయ శ్రీసూర్యనారాయణ పుత్ర
వనజాక్షమిత్ర శ్రీవత్ససగోత్ర

కనదంద్రకంటి వేంకటశాస్త్రి కృతము
నమ హరిసూక్తి తరంగిణి యందు
సమధి కేష్టదమైన జ్ఞానయోగంబు
అనబడు నిదియె నాల్గవ తరంగంబు
ధనర నీకిది యర్పితంబౌను గాత
నిహ తా హితానీక నిర్మలాలోక
గ్రిహ రాజతేజ వేంకట శైలపాల.

శ్రీ ర స్తు.

హరిసూక్తి తరంగిణి.

కర్మసన్న్యాస యోగము.

పంచమ తరంగము.

శ్రీస్తుతచరణ వైరికదంబహరణ
కౌస్తుభాభరణ వేంకటశైల శరణ
నీదయారస దృష్టినెఱయ జేయుచును
నాదగుమనవి పూర్ణముగ నాలింపు
గాండీవి కృష్ణునిగని యిట్టులనియె
పుండరీకాక్ష సత్పూరుషపక్ష
ప్రాగుక్త శాస్త్రీయ వరకర్మములకు
త్యాగమన్నరల శాస్త్రప్రోక్తమైన
కర్మయోగమ్ము పల్కఁబడె నీచేత
కర్మదమీ రెండు సరణులందొకటి
ఏదియో దానిని దృఢముగా జెప్పుము
ఆదటనన గిరీటి కసురారియనియె
కర్మపరిత్యాగ కరణంబునాఱియు

కర్మయోగము రెండు కైవల్యదములె
ఆరెంట కర్మ సన్న్యాసంబుకంటె
గౌరవమైనది కర్మయోగంబు
పొలుచు రాగద్వేషములు లేనివాడు
బలమైన సంసార బంధంబువలన
నతిసులభంబుగా నధిక వేగమున
నతులిత మోక్షంబు నందునుగాన
ఏదియు ద్వేషింప కేదియుగోర
కేదోషమును లేక యేకర్మయోగి
నిలుచునో యాతడు నిత్యసన్న్యాసి
బలవైరిసుత మఱి వచియింతువినుము
కర్మసన్న్యాసంబు కర్మయోగమును
వేర్మిభిన్నములంద్రు వృథమూఢ జనులు
జ్ఞానవంతులు జెప్పజాలరప్పగిది
గాన నీసాంఖ్యయోగముల రెండింట
నొకదాన లెస్సగ నున్నవాడేని
ప్రకటంబుగా రెంటి ఫలమొందగలడు
ఘను జ్ఞానవంతు లేస్థానమొందెదరో
శ్రమకర్మయోగు లాస్థానమొందెదరు
గాన జ్ఞానంబును కర్మయోగమును
ఏనరుం డొకఫలంబే యిచ్చుననుచు

గనునో యాతడు లెస్సగ నెఱుంగువాఁడు
అనిమిష ప్రభుపుత్ర యాలింపు మఱియు
కర్మయోగంబు లేకయె పరమార్థ
ధర్మమొందుటకు ఖేదము నిమిత్తమగు
ఘనతర కర్మయోగసమేతుఁడైన
మననశీలుండు బ్రహ్మము నొందు వేగ
ఉరుగుణ నిజకర్మ యోగయుక్తుండు
పరిశుద్ధచిత్తుండు ప్రజిత దేహుండు
వ్యాకృతేతరుఁడు బ్రహ్మాది భూతముల
యాకృతియగు ప్రత్యగాత్మరూపంబు
గలవాఁడు నింద్రియగ్రామ నిగ్రహము
గలపూరుషుఁడునైన ఘనుఁడు కర్మముల
జేయుచున్నను వానిచే నంటఁబడఁడు
ఏమెడను యథార్థ మెఱిగినవాఁడు
కనుచును ముట్టు చాఘ్రాణించుచుండి
తినుచును గన్నులు దెఱచుచున్ వినుచు
విడుచుచు నిట్టూర్పు విడుచుచున్ గొనుచు
నుడువుచు కన్నుల న్మూయుచు నుండి
నడుచుచు గూర్చుండు సర్వేంద్రియములు
తడయక యింద్రియార్థములందు మెలగు
నని నిశ్చయించు వాఁడయి యుంచుకేని

పనియు నేనాచరింపగ లేదటంచు
ప్రవర సమాహిత స్వాంతుడై తలచు
ఎవడు బ్రహ్మమునందు నెల్లకర్మముల
నిలిపి ఫలాసక్తిని బరిత్యజించి
సలుపునో యాతండు సలిలంబుచేత
వనజ పత్రమువలె పాపంబుచేత
తనుకంగబడడు పృథాతనూజాత
స్థిరకర్మయోగులు చిత్తశుద్ధికయి
పరిపాటి ఫలకాంక్ష పారంగద్రోలి
అలరు దేహమున స్నానాదికర్మమును
అలమానసమున ధ్యానాది కర్మమును
అలఘు బుద్ధిని నిశ్చయాది కర్మమును
నెలకొను కేవలేంద్రియ రాజిచేత
శ్రవణాది కర్మమున్ సలుపుచునుంద్రు
రవిజేంద్రతనుజ సుస్థిరవృత్తిబూని
గురుసమాహిత మనస్కుడు కర్మఫలము
పరిహరించి పరాత్మపర నిష్ఠయందు
పొసగిన శాంతిని బొందుచున్నాడు
అసమాహిత స్వాంతు డభిలాషచేత
అతికర్మఫల సక్తుడై గట్టబడును
జితసకలేంద్రియ స్థితిగల్గువాడు

మనసుచే స్వకృత సమస్త కర్మముల
ననువుగ దొమ్మిది ద్వారంబులున్న
పురముబోలిన దేహమున జేరవిడిచి
ధరను జేయింపక తాను జేయక యొ
పౌనర ననాయాసముగనుండు ననఘ
జనునకుం బరమాత్మ జగతి నెన్నడును
కర్మంబులైనను కర్తృత్వమైన
కర్మఫలంబుల కాంక్షయునైన
సృజియింప డిక మఱియేమన్న వినుము
ప్రజలస్వభావంబె వర్తించుచుండు
ఓపిన యాత్మ యొండొకభక్త జనుని
పాపమేనియు బుణ్యాపటలమేన్గొనడు
అజ్ఞానమున జ్ఞానమావరింపబడు
ప్రజ్ఞావిహీనులు ప్రాణులందఱును
అతిమోహపడుదు రాయజ్ఞానముననె
సతమాత్మవివరణజ్ఞానంబుచేత
నరయ నేజనుల యాయజ్ఞానమెల్ల
పరిహృతంబుగ జేయబడునో వారలకు
బరగు జ్ఞానము సూర్యుపగిది జ్ఞాతకును
పరమైన పరమాత్మవస్తువుంజూపు
పరిచితజ్ఞానంబువలన నిర్ధూత

దురితముల్గలవారు దుర్లభ్యమైన
ఆబ్రహ్మమందె సంప్రాప్తబుద్ధులయి
ఆబ్రహ్మమే స్వకీయ స్వరూపులయి
ఆబ్రహ్మమందునే యభినివిష్టులయి
ఆబ్రహ్మమే స్వగమ్యస్థానులయి
క్రమ పునరావృత్తి రహిత మోక్షమును
క్షమమున గాంతురు కౌంతేయవినుము
•వినయవిద్యలుగల విప్రునియందు
వినుత ధేనువునందు ద్విరదంబునందు
శునకంబునందును శునకంబువండి
తినుచుండునీచజాతీయునియందు
ఉడుగని సమదృష్టియుతులు పండితులు
సడలకెవ్వరిమానసము బ్రహ్మసదృశ
భావమందచలమై పరగునోవారు
పావనులై పునర్భవము సిద్ధరనె
వడిగెల్తురెందుచే బ్రహ్మంబుదోష
మెడలినదో యది హేతువుచేత
ఆసమదర్శులాయ్యన బ్రహ్మమందు
భాసిల్లుచుందురు పాండుతనూజ
సందియమొందని సద్బుద్ధియుతుడు
విందును మోహంబు నెఱుగనివాడు

అగు బ్రహ్మవిదుడు బ్రహ్మమునందునుండి
ఒగి ప్రియంబును బొంది యుబ్బ డెప్పుడును
తలికి యప్రియ మొందియును భయంపడడు
వెలిబుట్టు శబ్దాది విషయంబులందు
ఆత్మని మనసుతో నమరువాడగుచు
చిత్తవృత్తి నెవండు స్థిరత నేసుఖము
బడయుచుండునో వాడు బ్రహ్మంబునందు
కడు నిర్మలాంతరకరణంబుగలిగి
చెడని యానందంబు జెందుచునుండు
అడరెడి విషయేంద్రియంబులనుండి
పొడమిన యేసుఖంబులు హృషీకములు
ఒడగూడియుండుట యుడిగిపోవుటయు
గలవో యావిషయభోగములు బాధలకు
నెలవులౌటను బ్రహ్మనిష్ఠు డావిషయ
భోగంబులందు లిప్తుడుగాడు పార్థ
భోగలదేహంబు పోవుటకంటె
మునుపుగా నీలోకమున నే జనుండు
మొనయు కామక్రోధములనుండి పొడము
వేగంబు సైప బ్రవీణుండో వాడు
సేగి నొందవనివాడు చిరజితేంద్రియుడు
అంతరాత్మమున సౌఖ్యము గల్గువాడు

అంతరారాముండు నాంతరజ్యోతి
గలవాడునెవడా యాఘనయోగి బ్రహ్మ
కలితస్వరూపుడై కను బ్రహ్మసుఖము
అపగతాఘులు సందియము లేనివారు
సుపథనిర్జితమానసులు సర్వభూత
హిత నిషక్తులునైన ఋషులు బ్రహ్మమున
ప్రతిపత్తి మోక్షంబు బడయుచుందురు
పాడము కామక్రోధముల చేత విడువ
బడియు సన్నియమితస్వాంతంబు గలిగి
యతులకిందందు బ్రహ్మానందమొదవు
అతులవిక్రమ పార్థ యాలింపుమరియు
ఎవడు సంతతమున్ బహిర్భవంబులగు
శ్రవణాదికముల ద్వారంబుల చేత
సాంద్రబుద్ధిని జొచ్చు శబ్దాదులైన
ఇంద్రియార్థంబుల నెడలించి వెలికి
మీటిభ్రూమధ్యగా మిగ గంటిచూపు
మాట్రిప్రాణాపానమారుతంబులను
నాసికాంతరగముల నడుచు వానిగను
జేసి ప్రవీణత చెలువార మిగుల
న్నియమింపబడిన యింద్రియ మనోబుద్ధి
రయుడయి భయమనోరథ కోపములను

అడగించి మోక్షమందాసక్తుడగుచు
నుడుగక మననంబు నొనరించుచుండు
అతడు నిత్యము ముక్తుడనబడుచుండు
కృతయజ్ఞ తపములకెల్ల దెల్లముగ
దేవతాకృతిచే బ్రతీత భోక్తనగు
ఈవిష్టపముల కెవ్వాడ నియామకుడ
ఊర్వి ప్రాణులకెల్ల నుపకారి నగుచు
సర్వసాక్షియునయి శాశ్వతుండనయి
పర్వునన్ను నెఱింగి పారమార్థికుడు
సర్వసంసారోప శాంతినిబొందు
అనుచును పుండరీకాక్షు డత్తరిని
కనికరంబున దెల్పె గాండీవికిట్లు
అని ధృతరాష్ట్రున కాసంజయుండు
వినిపించె నీరీతి వివరంబుగాను
ధరనిది త్రిపురసుందరి కటాక్షమున
నరయ శ్రీసూర్యనారాయణ పుత్ర
వనజాక్షమిత్ర శ్రీవత్సస గోత్ర
కనదింద్రకంటి వేంకట శాస్త్రికృతము
రమ హరిసూక్తి తరంగిణియందు
అమరెడు కర్మ సన్న్యాసయోగంబు
అనబడు నిదియు నైదవ తరంగంబు

దనర నీకిది యర్పితంబౌనుగాత
నిహతాహితానీక నిర్మలాలోక
గ్రహరాజతేజ వేంకట శైలపాల.

శ్రీ రస్తు.

హరిసూక్తి తరంగిణి.

ఆత్మసంయమ యోగము.

షష్ఠ తరంగము.

శ్రీ వేంకటగిరీంద్ర చిరదయాసాంద్ర
నావిన్నప మవధానము గల్గి వినుము
భగవంతుడైన శ్రీవాసుదేవుండు
నగుమొగంబున ఫాల్గునకు నిట్టులనియె
కర్మఫలాపేక్ష గనక కర్తవ్య
కర్మకలాపంబు గావించువాడు
ధరకర్మముల పరిత్యాగియున్ విమల
తర సుమనస్సమాధానుండునగును
గతమైనయగ్నులు గలవాడు గాడు
గత తపోదానాది కర్ముండుగాడు
కడుఫలవిషయ సంకల్ప మంతయును
ఉడుగని యాతడొండొకడైన కర్మ
యోగి గాడదిగాన నోపాండవేయ
బాగుగ దేనిని బండితుల్ కర్మ

కాండపరిత్యాగ కరణలక్షణము
ఉండినదానిగ నొప్పిచెప్పెదరో
అదియె కర్మాచరణాగ్రి లక్షణము
గదయని యెఱుగుమింక దృఢంబుగాను
జ్ఞానయోగము నెక్క గాంక్షించుమునికి
ఙానగు కర్మంబు సాధనంబగును
జ్ఞానయోగము నెక్కి క్రాలునమ్మునికి
మానుగ సర్వకర్మ నివృత్తి పరము
సాధనంబగునని సరవి జెప్పబడు
సాధుత నెప్పుడు శబ్దాదులందు
తగిలి యుండడో కర్మతతులందు సక్తి
నెగడడో యప్పుడు నిఖిలసంకల్ప
పటలివీడిన స్వభావము గల్గువాడు
పటుతరజ్ఞానంబు బడసినవాడు
అని చెప్పబడుచుండు నాసక్తి లేని
మనసుచే సంసారమధ్యనిర్మగ్ను
తనునుద్ధరించుకో దలపగాదగును
తను నధోగతిని బొంద నొనర్పదగదు
ఘనవశీకృతమైన తన మానసంబె
తనకు జుట్టంబగు దనకులోబడని
మనసే యరాతి యేమనసు చేతనదు

తను కరణాది బృందము గెల్వబడునో
అత్మను కరణాదికౌఘ మామదికి
నత్మినచుట్టమై యనయంబు నమరు
అజిత మనస్కునకైన మానసము
అజితారివైఖరి నపకారియగును
సుపథనిర్జిత మనస్కుండైన యట్టి
ఉపశాంత పురుషుని కురువుగామనసు
శీతోష్ణ సుఖదుఃఖ సిద్ధులయందు
ఆ తెరంగుననె మానావ మానముల
పరగిన యాత్మానుభవమందె యుండు
అరలేని శాస్త్రజన్య జ్ఞానమునను
పరిచితాత్మానుభవ జ్ఞానమునను
పరితృప్తిగనిన భావము గల్గువాడు
పనివడి కదలింపబడకుండువాడు
అనిశ మింద్రియ నిగ్రహము గల్గువాడు
ఒగి పెంకు పైడి రాలొకటైనవాడు
నగు జ్ఞానవంతుడ యాత్మానుభవము
గలవాడనంబడు కౌంతేయవీర
అలఘు సద్గుణునందు నగుణునియందు
ఉపకారియందు నయోగ్యుని యందు
కపటమానసుని మైత్రి గలవానియందు

పరులయందు నపక్షపాతులయందు
పరమపాపులయందు బంధువులందు
తనతో విరోధించు దారుణులందు
అనఘులయందు మధ్యస్థునియందు
ధృతిమెయి సమబుద్ధినెవ్వాడు మెలగు
నతడు యోగారూఢుడని చెప్పబడును
పొరి సదాత్మధ్యానముంగలవాడు
పరసహాయము లేనివాడయి యుండి
నియమిత మానసేంద్రియ శరీరుండు
నయి యాశలేనివా డపరిగ్రహుండు
నయి రహస్యస్థలియందు గూర్చుండి
రయ చలదంతఃకరణము నెప్పుడును
నిగ్రహింపందగు నిపుణత్వమమర
అగ్రియము పవిత్రమగు ప్రదేశమున
రజమును దుడిచి నిర్మలము గావించి
అజినచేలములుం గుశాళిపై బరచి
కడు క్రిందుగాక మిక్కుట మెత్తుగాక
తడయకాస్తరణంబు తనకు జేసికొని
వ్యగ్రత లేకుండ పరమ నైష్ఠికత
అగ్రిస్థిరాసనమందు గూర్చుండి
మనసు చాంచల్యంబు మలప నేర్పుమెయి

అనిశ చిత్తేంద్రియ వ్యాపారములను
అడచి యోగాభ్యాసి యాత్మనిర్మలత
నడరంగ యోగంబు నభ్యసింపదగు
క్రమముగా నచలంబుగా నుండుటకును
సమముగా దేహ మస్తక కంఠములను
ధరియించి స్థిరుడయి తననాసతుదను
పరికించి దిక్కులవైపు గన్గొనక
శమితమానసుడయి సాధ్వసంబుడిగి
అమలిన బ్రహ్మచర్య వ్రతమందు
బాయకయుండి యొప్పగ నిల్పి మనసు
నాయందు జిత్తంబు నాటించి నేను
అతులితోత్కృష్టా శ్రయము గల్గియుండి
అతిసమాహిత చిత్తుడై యుండవలయు
నియత మానసుడైన నిర్మలయోగి
యయిన వాడీరీతి సనయంబు మనసు
సుసమాహితము జేయుచును మోక్షపదమై
అసమానముగనున్న యస్మదధీన
సకలసంసారోప శాంతిని బొందు
అకలంక విక్రమ యమితాశనునకు
ఒక్కింతయు భుజింపకుండు వానికిని
సుకరాక కడునిద్ర జొక్కువానికిని

తనుకు లేకపుడు మేల్కొన్నవానికిని
ఘనతరంబైన యోగము పట్టువడదు
అనుగుణాహార విహారముల్ గలిగి
పనులందు దగిన వ్యాపారంబు గలిగి
తగిన నిద్దురయును సుస్థానంబుగలిగి
నెగడిన పూరుషునికి దుఃఖహాని
యగుయోగము ఘటిల్లు నహిత వీరఘ్న
పగవానిగెల్చిన పగిదిపోనీక
ఎడపక చిత్తమెవ్వేడ నిగ్రహింప
బడినదై తనయందె వఱలునో యెప్పుడు
అఖిలవాంఛలనుండి యపగతాశుడయి
సుఖియైన యోగియనుచు వచింపబడును
గాలి వీవనిచోట కలితదీపంబు
ఏలాగున జలింపకెసగునో యట్లు
మనసునకుసమాధి మహితయోగమును
పనుపఱ్చు నియమిత స్వాంతంబుగల్గు
యోగికి నానిష్ఠ యుపమానమనుచు
యోగశాస్త్రజ్ఞుల యుక్తి రాజిల్లు
బాగురీతిగ నేయవస్థలో మనసు
యోగాచరణముచే నొగి నిగ్రహింప
బడినదై యుపరతి బడయుచుండినదో

నడపి యంతఃకరణంబుచే నెట్టి
దశయందు పరమాత్మదర్శియనగుచు
వశి తనలో మోదపడుచు నున్నాడో
ఏయవస్థను సకలేంద్రియంబులకు
నేమెడ గోచర మింతయుగాక
బుద్ధిచేత గ్రహింపబోలునే సుఖము
సిద్ధమై కలదో నశింపకయున్న
ఆసుఖంబు నెఱింగి యలరుచున్నాడో
వాసవి యానందవాసమై యున్న
ఏయవస్థనుగల యీయోగివరుడు
రోయక తత్త్వస్వరూపంబునుండి
అచలుండ యగునో యేయాత్మలాభమును
ప్రచురంబుగాబొంది పరగ నాయాత్మ
లాభంబుకంటెను లాతిలాభమును
ఆభోగమున నెక్కుడని యెంచబోడో
ఏయాత్మతత్త్వమందె వసించువాడు
పాయని పటుదుఃఖపటలంబుచేత
పొరలింపబడడో యాపూర్వోక్తమైన
గురుదుఃఖములతోడ గూడికలేక
యుండినయునికిని యోగనామమున
నిండియుండిన దానినిగ నెఱుంగనగు

సంశేహారహితనిశ్చయముచే దుఃఖ
మొందని మనసుతో సూఱకుండకయెం
ఆయోగమును గూర్పనగు నేర్పుమీఱ
ఏయెడ సంకల్పమేనిదానముగ
వెలసినకోర్కెల నిశ్శేషముగను
అతిముఱి వెడలించి స్వాంతంబుచేత
నిఖిలేంద్రియంబుల నియమించి విజయ
సుఖముగా యోగ మచ్చుగ గూర్పవలయు
ధృతిచే గృహీత బుద్ధిబలంబుచేత
ప్రతివేళ మనసును బరమాత్మయందు
ఉనిచి యల్లల్లన నుపరమింపంగ
నొనరింపగాదగు నుద్యమంబునను
ఎదియేని జింతింప హితవుగాదనఘ
కదలిక శీలంబు గలయదిగాన
స్థిరముగాను మనంబు తివిరి యేతటిని
అరసి యేయేవిషయములందు దిరుగ
నరుగు నాయావిషయంబులనుండి
సొరదిగా నీమనస్సును మరల్పుచును
తనయందె వశము నొందగ జేయవలయు
చన నశించిన మానసము గల్గువాడు
నష్టమైన రజోగుణము గల్గువాడు

ఇష్టజీవన్ముక్తి నెనసినవాడు
అపగతపాపుడునైన యీయోగి
అపరిమితానంద మదె పొందుచుండు
ఎలమి నీవిధముల నెల్ల వేళలను
నలుగు సంతతఃకరణం బధీనముగ
జేయుచు నొనరి ప్రక్షీణపాపుడును
ఐయున్న యోగి యనాయాసముననె
పరమాత్మమును లెస్స బరికించి గనుచు
పరమసౌఖ్యంబును బడయుచునుండు
సకలభూతములందు సమదర్శనుండు
ప్రకటయోగయుతాంతరంగంబు గలిగి
అన్నిభూతములందు వ్యాపించియున్న
తన్నును దనయందు దనరుచునున్న
ఎల్లభూతంబుల నీక్షించుచుండు
ఎల్లభూతములందు నెవ్వాడు నన్ను
దర్శించునో సమస్తంబు నాయందు
దర్శించునో యట్టి ధన్యునికేను .
సతతంబు మరిపరోక్షము నొందకుందు
అతడు నాకు పరోక్షుండకయుండు
వెలయునేయోగి యభేదంబునొంది .
పొలుచుచున్న సమస్తభూతంబులందు

ఒలయు నన్ను భజించుచుండునో వాఁడు
పలువిధంబులచేత వర్తించుచున్న
వర్తించుచుండును వాఁడు నాయందె
పూర్తిగ వినుమిది పురుహూతపుత్ర
సునయయోగి యెవండు సుఖదుఃఖములను
తనతోడ సరిగ భూతముల నన్నింట
గనుచుండునో యట్టి జ్ఞానిశ్రేష్ఠుండు
అనుమతుండును నాకు నగునుర్వియందు
అనుడు కిరీటి మురారి కిట్లనియె
తనర మనస్సమాధానంబుచేత
ఇప్పుడు నీచేత నీయోగమమర
నొప్పుగ ప్రోక్తమై యుండెనో నేను
ఎపుడు చంచలమౌట నీయోగమునకు
చపలతలేని శాశ్వతమైన స్థితిని
కానను గావున కమలనేత్రుండ
మానసంబతుల కంపన శీలయుతము
బాధించునది పట్టువడకుండునదియు
శోధింప నామనస్సురీతి నిరోధమును
అనిలనిగ్రహము చాయను సుదుష్కరమె
అని నేదలంచెద నసురసంహార
సావుడు వసుదేవ నందనుండనియె

భావింపఁగ మనంబు బహుచంచలంబు
పట్టనశక్యమై పరగుచుండునది
అట్టిదియైన సమాహితత్వమున
ప్రతిలేకయున్న వైరాగ్యంబుచేత
హితకరంబుగ నిగ్రహింపఁగాబడును
నియమింపబడక యుండిన మానసంబు
రయసమేతునిచేత రమ్యయోగంబు
పొందనశక్యంబు భూరియత్నంబు
నందంబుగనొనర్చు స్వాధీనమనసు
గలవానిచేతను ఘనతరోపాయ
బలముచే పొందఁగ వచ్చునటంచు
నామతంబిదియని నరకారిబలుక
భీమానుజుడు కృష్ణు వీక్షించి యనియె
తెలుపు మచ్యుతుడ యాస్తికబుద్ధిగరిమ
గలవాడు నియమసంగతి లేనివాడు
యోగంబువలన విచ్యుత మనస్కుడయి
యోగసిద్ధఫలంబు నొందకవాడు
ఏగతినొందఁగ నేగుచున్నాడు
బాగుగ పరమాత్మ పద్ధతిందెలియ
జాలనిమూఢు డాశ్రయహీనుడగుచు
మూలకర్మజ్ఞానముల రెంటనుండి

గళితుడై భిన్నమేఘంబు కైవడిని
పొలిసి పోవుండునే పురుషవరేణ్య
నీవు నాకిట్టి సందియమెల్ల దీర
భావించియిప్పుడు పలుకనోపుదువు
ఈసంశయము దీర్పనింకనీకంటె
వాసిమీరిన వాడు పరుడు లేడుగద
అనుడు పార్థునిజూచి హరియిట్లులనియె
అనఘ ధనంజయ యాలింపుమీవు
అట్టి యోగభ్రష్టుడైన మర్త్యునకు
ఎట్టులైన వినాశ మీలోకమందు
నిట్టలంబుగ లేదు నిజమింతెగాక
అట్టులు పరలోకమందును లేదు
ఓయన్న శుభకృత్య మొనరించువాడు
నేయెడ నొకడైన నెట్టిదుర్గతిని
గానడు గాదె యొకందును గాని
జ్ఞానయోగమునుండి జారినవాడు
పుణ్యవంతుల లోకముల పొంది సుజన
గణ్యుడై యందనేక సమంబులుండి
సాధుమంతులును సదాచారవంతులును
శ్రీమంతులగువారి గృహమందు బుట్టు
అదిగాని చో నిశ్చయాత్మకబుద్ధి

కుదిరిన యోగుల కులమందు బుట్టు
ఏహేతువున నిట్టి యేయీభవంబు
ఊహింప దుష్ప్రాప్యమో లోకమందు
ఆయోగకులమందు నపుడు తొల్లింటి
కాయమందానరిన ఘనబుద్ధితోడ
కలయిక లభియింపగలదనంతరము
చెలగి పూర్వజ్ఞాన సిద్ధికై మరల
తడయక గడు బ్రయత్నంబాచరించు
అడరిన పూర్వ జన్మాభ్యాసముననె
అనధీన మానసుండైనను వాడె
అనువుగా వడివిషయంబులనుండి
తొలగింపబడియుండు దురమిత్రదమన
మెలకువతోడను మెలగుచునుండి
వలసి యోగస్వరూపంబు నెఱుంగ
దలచినవాడు వేదప్రతిపాద్య
కర్మాచరణ ఫలకామిగాకుండు
నిర్మలినజ్ఞాన నిష్ఠుండు మిగుల
యతమానుడగుచుం బ్రయత్నంబువలన
కృతపాప పరిశుద్ధి కీలితుండగుచు
బహుజన్మ సంస్కృతివలన శుద్ధుడయి
మహనీయగతిని బిమ్మట బొందగలడు

ధారుణి కృచ్ఛ్రాది తపములుంగల్గు
వారలకంటెను ప్రవరుండు యోగి
నిగమశాస్త్రార్థ పాండిత్యంబుచేత
తగువారికంటె నుత్తముఁడైనవాఁడు
బహుళకర్మఠులకంటె పరముండుగాన
గ్రహణార్థ యోగంబు గలవాఁడవగుము
అనుచు యదూద్వహుం డర్జునుండలర
వినరెడు వాక్యామృతము వెల్లిగొలిపె
అనిధృతరాష్ట్రున కాసంజయుండు
వినిపించెనీరీతి వివరంబుగాను
ధరనిది త్రిపురసుందరి కటాక్షమున
నరయ శ్రీసూర్యనారాయణ పుత్ర
వనజాక్షమిత్ర శ్రీవత్సగోత్ర
కసదింద్రకంటి వేంకటశాస్త్రి కృతము
రమహరిసూక్తి తరంగిణియందు
అమృతదం బాత్మసంయమన యోగంబు
అనబడు నిదియ యాఱవతరంగంబు
దనరసీకిది యర్పితంబౌనుగాత
నిహతాహితానీక నిర్మలాలోక
గ్రహరాజతేజ వేంకట శైలపాల.

శ్రీ ర స్తు.

హరిసూక్తి తరంగిణి.

విజ్ఞాన యోగము.

సప్తమ తరంగము.

శ్రీమహర్షి ప్రవన పోషిత సర్వభువన
కామాబ్దపవన వేంకటశైలభవన
అవధరింపుము మదీయంబైన మనవి
ప్రవచించె వనమాలి పార్థునకిట్లు
వేగనాయందు బ్రవిష్ట చిత్తమున
యోగంబుజేయుచు నున్నవాడవును
నేనెయాశ్రయముగా నెగడువాడవయి
మానితాఖిలగుణ మండితుండనగ
అలరు నన్నెటుసందియము లేకెఱుంగ
గలవా యాజ్ఞాన మాకర్ణింపుపార్థ
ఈముక్తికయిచేని నెఱిగినన్నల
నేమియు మిగులదో నెఱుగబోలునది
నానిజానుభవ జన్యజ్ఞానసహిత

మైనయాశ్రవణం జన్య జ్ఞానమెల్ల
పొలుపుగ నాలింపు పూర్ణంబుగాగ
తెలియజేసెదనేను దివిజేంద్రతనయ
ఘనతరశాస్త్రాధికార యోగ్యులగు
మనుజులవేలలో మహి నొకానొకడు
పరమాత్మసిద్ధికై యత్నించుచుండు
వసునయత్నించెడి వారలలోను
వైశిషసిద్ధులౌ వారలలోను
వెలయునందొకరుండు వెలయంగనన్ను
దవిరవాస్తవముగ దెలియుచున్నాడు
అవని తన్మాత్రంబయగు గంధగుణము
అనలము తన్మాత్రమగు రూపగుణము
అనిలము తన్మాత్రమగు స్పర్శగుణము
అంబువు తన్మాత్రమగు రసగుణము
అంబర తన్మాత్రమగు శబ్దగుణము
అలఘు మనోబుద్ధ్యహంకారములని
పొలుచు నెన్మిదిభేదముల నాదుప్రకృతి
హనుమద్ధ్వజ నికృష్టమైన దీప్రకృతి
అనఘమీప్రకృతికన్యంబయిప్రాణి
ధారణహేతు భూతంబైన దాని
నారయు ముత్కృష్టమగు నాప్రకృతిగ

పననీజగము వ్రాల్పబడుచుండె వాని
వెస వివరంబుగా వేసరకీవు
సారజ్ఞ తెలియుము సర్వభూతములు
కీరెండు ప్రకృతులే హేతువులందు
ఆప్రకృతిద్వయ ద్వారము చేత
ఈప్రపంచంబునకే నేనుత్పత్తి
కారణంబును నాశకారణంబగుదు
భారత వంశసంభవ వీరవర్య
నాకంటె కడువరేణ్యంబైన దితర
మేకారణముకొంచె మేనియు లేదు
నాయందు నీయఖండ ప్రపంచంబు
పాయక దారాన పటురత్నతతులు
వలెను గూర్పంబడె పాండుకుమార
జలములందు రసంబు శశిసూర్యులందు
ప్రభయు వేదములందు ప్రణవాక్షరంబు
నభమందు శబ్దంబు నరజాతియందు
పురుషభావంబేను పురుషాగ్రగణ్య
ధరయందు సురభిగంధము నగ్నియందు
రాజించు తేజంబు ప్రాణులందెల్ల
ప్రాణధారకమైన బ్రదుకును నేను
తాపసులందును తపమును నేనె

ఓ పృథాపుత్ర నిత్యుఁడనైననన్ను
శంకలేకెఱుఁగుము సకలప్రాణులకు
అంకుర కారణంబైన వానిఁగను
ఇంతియె గాక నే నెవివేకశక్తి
మంతుల నిశ్చయాత్మకమైన బుద్ధి
ఆగక తేజస్వులగు వారియొక్క-
ప్రాగల్భ్యమును నేనె పాండుపుత్రుఁడ
కలుషితకామరాగంబులు లేని
బలముగల్గినవారి బలమును నేనె
స్వ నితంబినులయం దపత్యార్థమగుచు
అనువగు ధర్మశాస్త్రావిరుద్ధతను
గని ప్రాణులందున్న కామంబు నేను
అనఘుండ గుణములం దగ్రియంబయిన
అమల సత్త్వగుణంబునందుద్భవించు
శమదమాదికములై చను పదార్థములు
అల రజోభవదర్ప హర్షాదికములు
పొలుచు తామసశోక మోహాదికములు
ఏవియున్నవో యవియెల్లను పార్థ
నావలనన పుట్టినవని నీవెఱుఁగు
ఆభావముల దేనియం దేని లేను
ఆభావములు గలవన్ని నాయందు

తరముగ మూఁడు విధంబులైనవియు
గుణతో సత్త్వాది గుణవికారములు
నవనీశమాది పదార్థసంతతుల
నవివేకయుందు జేయఁబడినట్టి
ఈవిశ్వమంతయు నీభావములకు
వైవిలక్షణుఁడ నవ్యయుఁడనౌ నన్ను
తెలియనేరదో కింత దేవేంద్రతనయ
సలలిత మహిమానశక్తుండనయిన
నాదుసంబంధము త్రైగుణ్యమయము
నాటవ్య మీయస్మ దాయత్తమాయ
ఎందుచేతను తరియింపగారాదో
అందుచేతను నన్ను నవనిలో నెవరు
శరణుజొత్తురో వారు సరగనీమాయ
తరియించుచున్నారు తప్పక విజయ
వృజినముల్ చేసి వివేకంబులేని
ప్రజలలో నధములు పటుమాయచేత
అపహృతజ్ఞాన పదార్థంబు కలిమి
ఎపుడు నాసురమైన హింసానృతాది
భరితభావమున నన్భజియింప రవని
దురమిత్ర దుర్మార్గ దురితబాధితుఁడు
అలఘు శార్దూల చోరాది పీడితుఁడు

నిల నన్నెరుగ నిచ్ఛయించినవాఁడు
ధనకాముఁ డార్తి తత్త్వ మెరింగినతఁడు
అనెడు నీనలు తెగలైయున్న ధన్య
జనులు నన్ను భజింతురి సతత మర్జునుడ
అనుపుగా నీనల్వరి గువారియందు
అనఘు యోగముఁ ముఖ్యంబైన భక్తి
గనిన సుజ్ఞానంబు గలవాఁడు ఘనుఁడు
నేను మిక్కిలియు జ్ఞానికి నెప్డుప్రియుఁడ
జ్ఞానియు నాకు నిష్టంబైనవాఁడు
ఈనల్వురును మహాత్ములేయందు
జ్ఞాని నేనేయని సతము నామతము
అజ్ఞాని నియమిత స్వాంతంబుగల్గి
ప్రజ్ఞ చేతను నన్నె ప్రబలమైనట్టి
గమ్యపదంబని గనుచుండుగాన
సౌమ్యసద్గుణగణోజ్వల యాలకింపు
పలుజన్మముల కడపటను జ్ఞానంబు
గలిగినవాఁడయి గ్రాహ్యామై కాన
బడునది యంతయు వాసుదేవుఁడని
పుడమి నెవ్వఁడు నన్ను బొందుచున్నాఁడో
అట్టి మహాత్ముఁడత్యంతదుర్లభుఁడు
పట్టుగ స్వీయ స్వభావంబుచేత

కాసితుల్ సత్త్ర ద్వేషంబు రాజిచేత
గాసిజెందిన వివేకము గల్గువారు
వ్యయాతి నాయాదేవతారాధనాది
నియమ మధిష్ఠించి స్వీయభక్తులయి
ఇతర దేవతల మహిం భజించుచుండు(రి)
ధృతినెవ్వడేయే యభీష్టంబు గల్గి
చనువున భక్తుడై శ్రద్ధాళువగుచు
దనరి యేయే దేవతావిగ్రహమును
స్థిరత బూజింప వాంఛించుచున్నాడో
కరము నాయాకోర్కె గలవానికేను
అట్టి శ్రద్ధనె తిరంబైన దానిగను
నట్టికసేయుచున్నాను పార్థుండ
వాడు నాచే జెప్పబడు శ్రద్ధతోడ
వీడకా దేవతావిగ్రహార్చనము
ఆచరించుచునుండు నత్యంతముగను
నాచేత నీబడిన యభీష్టములను
ఆవిగ్రహమునుండి యందుచున్నాడు
వారిరి యన్యదేవతల బూజించు
వారలాయన్యదేవతల నొందెదరు
ఆరూఢమై యున్న యల్పబుద్ధిగల
యాయన్యదేవతాభ్యర్చకులొందు

నాయాఫలంబంతమై యుండునదియే
నాభక్తులగువారు నన్నె పొందెదరు
శోభాకరము నాశశూన్యంబు పరము
నిరతిశయంబుగ నెగడు నారూప
మరయజాలని మూఢు లప్రకాశకుని
నను ప్రకాశమునొందిన మనుష్యునిగను
అనిశము భావింతు రర్జునా వినుము
ఎల్లలోకమున కేదృశ్యుండగాను
ఉల్లసిత జ్ఞాన మొనర కీజనుడు
ఘనయోగమాయచే గప్పంగబడుచు
నను జన్మరహితుగా నాశహీనునిగ
కడకనెఱుంగడు గాండీవధన్వ
కడచినవున్నవి కాగలయవియు
నైన భూతముల నేనె యెఱింగియుందు
ఏనాడునొకడైన నెఱుగడునన్ను
జననకాలమున నిచ్ఛాద్వేషములను
జనియించి సుఖదుఃఖచయహేతువైన
అవివేకబలమున నఖిలభూతములు
అవిరత మజ్ఞాన మందుచున్నయవి
రాజిత సుకృతకర్మము గల్గియున్న
యేజనంబుల పాపబృందనాశనము

పొందునో యాజనంబుల సుఖదుఃఖ
సందోహ హేతువై చను నవివేక
బలముచే విడువంగబడినవారలయి
వలనుగ నియమసంపన్నులై నన్ను
భజియించుచున్నారు పొందుటనూజ
స్వజరామరణయుక్తి వదలుటకొరకు
ఎవరు నన్నే యాశ్రయించి యత్నంబు
అవని జేయుదురో వారా బ్రహ్మవిధము
ప్రత్యగాత్మ విషయవస్తువు నెల్ల
నిత్యకర్మములెల్ల నేర్తురెఱుంగ
అధిభూత మధిదైవ మధియజ్ఞమనెడి
విధముల మాటితో వెలయు నన్నెవరు
ఎఱుగుదురో వారు మృతికాలమందు
మఱువక నియమితమానసులగుచు
నను నెఱింగెదరు నిర్ణయమ్ముగా విజయ
అనుచు క్రీడికి దెల్పె యదుపుంగవుండు
అని ధృతరాష్ట్రున కా సంజయుండు
వినిపించె నీరీతి వివరంబుగాను
ధర నిది త్రిపుర సుందరి కటాక్షమున
నరయ శ్రీసూర్యనారాయణపుత్ర
వనజాక్షమిత్ర శ్రీవత్ససగోత్ర

కనదింద్రకంటి వేంకటశాస్త్రికృతము
వను హరిసూక్తి తరంగిణియందు
స్వమనఃప్రియంబు విజ్ఞానయోగంబు
అనబడు నిదియ యేడవతరంగంబు
దనర నీకిది యర్పితంబౌను గాత
నిహతాహితానీక నిర్మలాలోక
గ్రహరాజతేజ వేంకటశైలపాల

శ్రీ రస్తు.

హరిసూక్తి తరంగిణి.

అక్షరపరబ్రహ్మ యోగము.

అష్టమ తరంగము.

శ్రీ వేంకటాద్రీశ దృఢచిత్ప్రకాశ
నావిన్నపము ప్రసన్నతనొంది వినుము
పనివడిక్రీడి యాబ్రహ్మాదికముల
విసగోరి రుక్మిణీ విభునకిట్లనియె
యాదవవల్లభా యాబ్రహ్మమేది
ఏదయ్యా యధ్యాత్మ మేదికర్మంబు
అధిభూతమెట్టిదియని చెప్పబడును
అధిదైవమెట్టిదియని పలకఁబడును
అరిభీమ యీదేహమం దధిష్ఠాత
వర ప్రయోజకుడును ఫలదాయకుడును
ఎవడీవిషయమందు నెటుల జ్ఞేయుండ
వవుదువు ప్రాణప్రయాణకాలమున
ప్రజితచిత్తము గల్గువారలచేత
ద్విజపూజ్య నీవెట్లు తెలిసికోబడుదు

అనిన బార్థునకిట్లు హరిపల్కఁదొడఁగ
అనఘుండ నిరతిశయ బ్రహ్మమెప్పుడు
భయశూన్య మాపరబ్రహ్మంబు యొక్క
వ్యయముఁ నొందని ప్రత్యగాత్మ భావంబు
అనిశంబు నధ్యాత్మమని చెప్పబడును
అనఘ మేనున బ్రత్యగాత్మరూపమున
అధివసించునది యధ్యాత్మ మర్జునుఁడ
అధికమైనదియు బ్రహ్మస్వరూపంబ
నులుసులేకెల్ల బ్రాణుల స్వరూపమును
కలిగించునట్టియు క్రతుభుజులకుఁగ
కృత పురోడాశాది హితపదార్థముల
తవిపరిత్యాగ ముక్తము కర్మమనుచు
బ్రాణిజాతమనంగ వ్యయమొందుజన్మ
మైనవస్తువన నూర్వ్యాంతర్గతుండు
బ్రాణుల సకలేంద్రియ గ్రాహకుడును
విన హిరణ్య గర్భాభిధానుండు
తనుధారులందు మొదటివాడు పురుష
డని చెప్పబడువాడు నఖిల భూతముల
ఆదికర్తయగు బ్రహ్మజనించెస్సృష్టి
కాదియందనుచు శ్రుత్యర్థంబు గలదు
అధికముగా దేవతాధిప్రజ్ఞాట

అధిదైవతంబని యుండ్రు దేహమున
మహాసర్వాంగజ్ఞాభిమాని విష్ణుడను
మహిత దేవతనేనై మానవశ్రేష్ఠ
కనుగొనయజ్ఞంబు కాయంబుచేత
నాచరింపబడుటచే నొడలియందుండె
నని యొడలాధారమై యుండెననియా
విని దీనిభావంబు విజయనివెఱుగు
మరణవేళనునన్నె స్మరియించుచెవడు
ధరయందు దేహముం ద్యజియించిచనునో
వాడు నారూపంబు బడయుచున్నాడు
క్రీడి లేదిక దీనికిన్ సందియంబు
తనకు గాలమువచ్చు తఱిని డెందమున
తనర నేయే దేవతా విశేషమును
తలచుచు దనమేను ద్యజియించువాడు
తలరకాయాదేవతా విశేషమునె
భావించి తద్భావ భావితుండగుచు
నావేళ తద్భావ మందుచున్నాడు
ఏకారణంబున స్మృతికాలమందు
నాకంటె నితర చింతనము జేయుటను
క్షమ బువర్జన్మాది కారణంబగునో
అమరేంద్రతనయుండ యాకారణమున

సకల కాలములందు స్మరియింప నన్ను
ప్రకట శాస్త్రప్రకారము పోరాడ నన్ను
నీవు నాబుద్ధిని నిలుపు నాయందే
తథ్యంబుగా నన్ను జెందెదవు
ఓ యర్జునుడ వినుము కౌంతేయ
ఈయర్థమందు లేదే సంశయంబు
ఒనరిన యభ్యాస యోగంబుతోడ
నెనసి యన్యంబట్టని చిత్తవస్తువును
గానసిద్ధైన నిష్కలుష చిత్తమున
భానుమండలమందు ప్రభవించినట్టి
పరమపూరుష శాస్త్ర పద్ధతివలన
వరగురూపదేశ వాక్యంబువలన
పరగ తలంచుచ పరమపూరుషుని
పొరయుచు నుండును బుధుడు కౌంతేయ
పరముడు నఖిల ప్రపంచశిక్షకుడు
అరసి తలంప శక్యము గానిరూప
భరితుడు నాదిత్య వర్ణంబువంటి
స్థిరమైన చైతన్య తేజంబువాడు
ప్రణతికర్త్రుండు సర్వమెఱుంగువాడు
అణువుకంటెను కరంబణువైనవాడు
ఘనతరాజ్ఞాన లక్షణమైన మోహ

౧౧౦ అక్షరపరబ్రహ్మయోగము.

మను తిమిరముకంళ్ళ నవ్వలివాఁడు
శౌరి పురాతనుఁడైన పురుషునెవ్వాఁడు
స్మరియించునో వాఁడు పరగ నాపురుషు
పొందుచున్నాఁడు పూరువంశజుఁడ
కందక దేహాంత కాలంబునందు
చలనమొందని మానసంబుతో భక్తి
బలముతోను సమాధి బలజసంస్కా-ర
జనిత చిత్తస్థైర్య సంజ్ఞితంబైన
తనయోగబలముతో దనరువాఁడగుచు
కనుబొమ్మలకుమధ్య గతముగాఁబ్రాణ
మనువాయువును జక్క-నమరించి యెవఁడు
నిలిపి నాపరమపూరుషునిఁ డెందమును
సూచితంబుగ దలంచుచుండునో వాఁడు
తేజోమయుండు నుత్కృష్టరూపుఁడును
రాజిల్లు పురుషు జేరఁగలండు పార్థ
వేదార్థమెఱిగిన విద్వదగ్రణులు
నాదట నేతావు నక్షరంబనుచు
ప్రవచింతురో వీతరాగులైనట్టి
స్వవశీకృతేంద్రియుల్ సన్న్యాసులెప్పుడు
చెడని యేపదమును జెందుచున్నారో

పడయు కేయక్షరస్థానమాసించి
వడినెఱుంగుటగోరి బ్రహ్మచర్యమును
ఉడుగక చేయుచున్నారొ యట్టి
యక్షరాఖ్యంబైన ప్రాప్యపదంబు
వీక్షించి నీకు జెప్పెద సంగ్రహముగ
తొమ్మిదిద్వారముల్ తొలుత లెస్సగను
కిమ్మి హృత్కమలభాగమునందు మనసు
అరికట్టియపుడు వశ్యంబైన మనసు
సరణిచే హృదయకంజముకంటె నూర్ధ్వ
గామియౌ నాడిచే కడగి యూర్ధ్వముగ
నేమరకెక్కించి యిరవుగా శిరము
చేరువ భ్రూమధ్యసీమంబునందు
వారక తనప్రాణవాయువు నిల్పి
యోగధారణచేసి యుత్కృష్టమైన
బాగుగ చిద్బ్రహ్మ వాచకంబయిన
ఓమను ముఖ్యమౌ నొక్కవర్ణమును
ప్రేమారువల్కుచు వలయునోంకార
వాచ్యుండనగు నన్ను వడి దలంచుచును
నైచ్యమొందిన మేను నవయకుండగను
పరిహరించుచునున్నవాడై యెవండు
అరుగుచున్నాడొ యాతడుత్కృష్ట

మను తిమిరముకంట్కె నవ్వలివాడు
శౌరి పురాతనుడైన పురుషు నెవ్వాడు
స్మరియించునో వాడు పరగ నాపురుషు
పొందుచున్నాడు పూరువంశజుడ
కందక దేహాంత కాలంబునందు
చలనముందని మానసంబుతో భక్తి
బలముతోను సమాధి బలజసంస్కా-
జనిత చిత్తస్థైర్య సంజ్ఞితంబైన
తనయోగబలముతో దనరువాడగుచు
కనుబొమ్మలకుమధ్య గతముగా బ్రాణ
మనువాయువును జక్క-నమరించి మనసు
శుచి నాపరమపూరుషుని డెందమునందు
నుచితంబుగ దలంచుచుండునో వాడు
తేజోమయుండు నుత్కృష్టరూపుడును
రాజిల్లు పురుషు జేరగలండు పార్థ
వేదార్థ మెఱిగిన విద్వదగ్రణులు
నాదట నేతావు నక్షరంబనుచు
బ్రవచింతురో వీతరాగులైనట్టి
స్వవశీకృతేంద్రియుల్ సన్యాసులెప్పుడు
చెడనియే పదమును జెందుచున్నారొ

పడయు కేయక్షరస్థానమాసించి
వడినెఱుంగుటగోరి బ్రహ్మచర్యమును
ఉడుగక చేయుచున్నారో యట్టి
యక్షరాఖ్యంబైన ప్రాప్యపదంబు
వీక్షించి నీకు జెప్పెద సంగ్రహముగ
తొమ్మిది ద్వారముల్ తొలుత లెస్సగను
కమ్మి హృత్కమలభాగమునందు మనసు
అరికట్టియపుడు వశ్యంబైన మనసు
సరణిచే హృదయకంజముకంటె నూర్ధ్వ
గామియౌ నాడిచే కడగి యూర్ధ్వముగ
నేమర కెక్కించి యిరవుగా శిరము
చెరువ భ్రూమధ్యసీమంబునందు
వారక తనప్రాణవాయువు నిల్పి
యోగధారణచేసి యుత్కృష్టమైన
బాగుగ చిద్బ్రహ్మ వాచకంబయిన
ఓమను ముఖ్యమౌ నొక్కవర్ణమును
వేమారు వల్కుచు వలయునోంకార
వాచ్యుండనగు నన్ను వడి దలంచుచును
నైచ్యమొందిన మేను నవలందుండగను
పరిహరించుచున్నవాడై యెవండు
అరుగుచున్నాడో యాతడుత్కృష్ట

౧౮-౨ అక్షరపరబ్రహ్మయోగము.

పరమైన ప్రాప్యపదమునొందగలవు
పరమార్థమిది నీకు బల్కితిన్ విజయ
ఎవడన్యవిషయవిహీనచిత్తుడయి
తవిలినన్బరమేశు దాను జీవించి
యున్నంతవరకును నోలి బ్రత్యహము
ఎన్నిక వడి స్మరియించుచున్నాడో
స్వాంతః సమాహిత చిత్తుడై యున్న
ఆయోగికరయ నేనతిసులభుండ
కరమనుత్తమబుద్ధి గలవారు నన్ను
ఇరవుగ బొంది యుత్కృష్టమైనట్టి
మోక్షసంసిద్ధిని బొలుపొందగాంచి
అక్షయాధ్యాత్మికాద్యఖిలదుఃఖముల
ఆలయంబు ననిత్యమగు పునర్జన్మ
మేలాగు నేన్ బొందరిలయందు విజయ
సఖుడ యాబ్రహ్మవిష్టపముతో గూడ
నఖిలలోకములు వెండియును రాగలవి
ననుబొందిరేని గానరు పునర్భవము
వినుమేను వివరింతు వెండియు విజయ
ఇల నహోరాత్రము లేజనుల్ దెలియ
గలవారో యాజనుల్ గమలగర్భునకు
యుగసహస్రముదాక నుండు నేపగలు

యుగసహస్రము దాకనుండు నే రాత్రి
దానిని దానిని దాకెఱుంగుదురు
ఆనలువకు బవ లరుదెంచునప్పుడు
అజునియందు జరాచరాత్మకంబైన
ప్రజలందఱుదయింతు) పాండుతనూజ
అజునకెప్పుడు రాత్రి యరుదెంచునపుడు
ప్రజలాచతుర్ముఖునం దడంగుదురు
మను కల్పమందు నేభూతజాలంబు
జనియించె నాభూతజాలంబె యిద్ది
అవశమై యిదిపవలరుదెంచుతఱిని
భువిపుట్టుచుండు పొల్పుగ రాత్రియైన
అజునియందే లీన మగుచునున్నయది
ప్రజ యిట్లు ప్రభవించి ప్రభవించియణగు
అగుట నాపూర్వోక్తమగు భూతతతికి
తగుకారణంబౌ విధాతృనికంటె
పరమంబు వ్యతిరిక్త మత్యగోచరము
స్థిరతరంబైనదై దీప్తిమంతమయి
పరగు నేయక్షరబ్రహ్మంబుగలదో
పరికింప నప్పరబ్రహ్మంబ శేష
భూతముల్ నశియించి పోవుచుండినను
ఏతెఱంగున నశియింపకేయుండు

అవినాశియని యింద్రియాగోచరమని
ప్రవరమౌ నేపరబ్రహ్మముక్తమగు
దాని నుత్కృష్టగంతవ్యధామంబు
గా నుడువుచునుందురి కపికేతనుండ
ఏభావమును బొంది యిలబుట్టరారో
ఆభావమస్మదీయః పరంగ్వా పదము
ఏపూరుషునిలోన నెసగునో ప్రాణు
లేపూరుషునిచేత నీసర్వజగము
వ్యాపింపబడెనో యాపూరుషుండు
చాపల్యవిరహితజ్ఞానలభ్యుండు.
ఏవేళయందు బోయిన కర్మయోగు
లావృత్తిగని జన్మమందుచున్నారో
ఏవేళయందు బోయిన కర్మయోగు
లావృత్తిగన కుదయంబందరారో
ఆవేళ నాకృతి నాలింపు విజయ
నే వివరంబుగా నీకు చెప్పెదను
జ్వలనాభిమాని దేవతయు నవ్వలను
మలయు జ్యోతికి నభిమానిదేవతయు
మఱల మీద దినాభిమానిదేవతయు
మఱి శుక్లపక్షాభిమానిదేవతయు
వహింతతో నొప్పు షణ్మాసరూపమగు

మహాదుదగయనాభిమానిదేవతయు
సరణినైయున్నదా సరణిని జన్న
పరమాత్మవేత్తలై పరమసమాధి
భరితాంతరంగులై పరగుమానవులు
వరుసగా బ్రహ్మంబు పడయుచున్నారు
మలసెడి ధూమాభిమాని దేవతయు
మలినయారాత్ర్యభిమాని దేవతయు
మరి కృష్ణపక్షాభిమాని దేవతయు
సరవిగ నాఱుమాసముల రూపమయి
అభిమతంబగు దక్షిణాయనంబునకు
నభిమానిదేవత యాయెనమైయుండె
ఆమార్గమున నేగనగు కర్మయోగి
సోమసంబంధమై సొంపొందుచుండు
శ్లథమగునట్టి యిష్టాపూర్త ఫలము
అధిగమించియు బునరావర్తి నొందు.
పూని జ్ఞానాజ్ఞానముల ప్రకాశకము
లైనట్టివియు ననిత్యంబులైనవియు
జగమునకంతకు సమ్మతంబులును
అగునవి యీరెండె అయనముల్ పార్థ
చూడుమీగతులలో శుక్లపక్షగతి
జాడనేగినరాదు జగతికిన్ మఱల

ఇరవుగ నితరమా కృష్ణపక్షగతి
నరిగిన దిరిగి వాడరుదెంచుపార్థ
కన్నన నీప్రోక్త గతుల నెఱింగి
యున్న యొకానొక యోగిమోహంబు
నెనయడుగావున నెల్లకాలముల
ఒనరనీవిక యోగయుక్తుండవగుము
తపముల క్రతువుల దానంబులందు
విపుల వేదములందు విజయమేపుణ్య
ఫల ముపదేశింపబడెనో యాసర్వ
ఫలము నతిక్రమింప గలండుయోగి
ఇంతియు గాదెల్ల యీయర్థమెఱిగి
అంతట నుత్కృష్ట మాదికారణము
అనుపమంబైన బ్రహ్మము నొందుచుండు
అనుచు క్రీడికి దెల్పె యదుపుంగవుండు
అని ధృతరాష్ట్రున కాసంజయుండు
వినిపించెనీరీతి వివరంబుగాను
ధరనిది త్రిపురసుందరి కటాక్షమున
నరయ శ్రీసూర్యనారాయణ పుత్ర
వనజాక్షమిత్ర శ్రీవత్ససగోత్ర
కనదింద్రకంటి వేంకట శాస్త్రికృతము
రమహరిసూక్తి తరంగిణియందు

భ. శ్రీమహాదక్షరపరబ్రహ్మయోగంబు
అనఁబఱగునిది యెన్మిదవ తరంగంబు
దనరనీకిది యర్పితంబౌఁగాత
సహితాహితానీక నిర్మలాలోక
గ్రహరాజతేజ వేంకటశైలపాల.

శ్రీ ర స్తు.

హరిసూక్తి తరంగిణి.

రాజవిద్యా రాజగుహ్య యోగము.

నవమ తరంగము.

శ్రీవేంకటనగాధ్య హ్యాతభక్తమాధ్య
శ్రీవల్లభుండు కిరీటికిట్లనియె
ఓగుణాకరమదీయోక్తి నాలింపు
బాగుగ సంసార బంధంబువలన
ఏగతి నేజ్ఞాన మెఱిగి ముక్తుడవు
కాగలవోయట్టి కడురహస్యంబు
అగణితాను భవజన్య జ్ఞానసహిత
మగు నీద్వ్యర్థజ్ఞాన మనసూయుడవగు
నీకు నేజెప్పెద నిర్ణయంబుగను
ఊకోని యాలింపుమో సవ్యసాచి
ఈపరబ్రహ్మంబతీడితజ్ఞాన
మేపట్టున మహాతత్త్వమైనదియు
అతిపావనంబు విద్యలగుఁ దుశ్శ్రేష్ఠ

మతిరహస్యములందు సతివరిష్ఠంబు
సులలిత ప్రత్యక్ష సుఖబోధకంబు
తొలగని ధర్మంబుతోడ గూడినది
పనిసేయసుకరంబు వ్యయము లేనిదియు
అనుపమానంబైన యానందమొసగు
ఈదృశాత్మజ్ఞాన హృద్యధర్మమును
ఆదృతినమ్మక నాస్తికులయిన
పురుషాధములు నన్ను బొందక మృత్యు
కరణసంసార మార్గమునందె యుంద్రు
సకలేంద్రియాళి గోచరముగానట్టి
ప్రకటరూపంబున బరగునాచేత
ఈదృశ్య విశ్వమెల్లెడ వ్యాప్తమయ్యె
పొదుగ సర్వజీవములు నాయంద
ఉన్నవి వానియందుండను నేను
పన్నగ నాయందు బ్రహ్మాయాదియును
స్థావరంబంతమై తనరు భూతములు
లేవ క్షేమనిన నాలింపుమర్జునుడ
జాణుగ నీశ్వర సంబంధమైన
నానిపుణత్వమెంతయు గనుంగొనుము
పరికింప నాస్వరూపమ్ము ప్రాణులను
భరియించునదియును ప్రాణులవృద్ధి

బొందించునదియైన భూతంబులందు
పొందియున్నదికాదు పురుహూతపుత్ర
అంతట నిండియున్నదియు గొప్పదియు
నంతంబులేనిదియగు వాయువెట్లు
ఉప్పరంబుననుండునో యట్లుప్రాణు
లొప్పగనాయందు నుండు నంచెఱుగు
ప్రళయవేళను నెల్ల ప్రాణిజాలములు
పొలుచునామాయను బొందుచున్నయవి
సృజన కాలమునందు నెల్లప్రాణులును
విజయుండ సృజియింతు వెండివెండియును
అకలుష స్వీయమాయను స్వీకరించి
ప్రకృతివశంబున స్వాతంత్ర్యమెడలి
చనిమెలంగెడు భూత జాలంబునెల్ల
ఎనయంగ మఱిమఱి సృజియించుచుండు
ఆకర్మములు నెట్టి యవసరంబునను
ఆకర్మములయందు నభిమానముడిగి
నిరపేక్షుకుని రీతి నివసించునన్ను
అరసి బంధింపవు హనుమద్ధ్వజుండ
అకలంకమగు సాక్షియైన నాచేత
ప్రకృతియే సచరాచర ప్రపంచంబు
పుట్టించుచున్నదెప్పుడు సవ్యసాచి

ఇట్టి సాక్షిత్వమన హేతువుచేత
ప్రచురంబుగ జగంబు వర్తించుచుండె
అచలత ప్రాణి నియామకంబగుచు న్
నలువుగ పరమైన నాదుతత్త్వమును
తెలియని మూఢులు తుచ్ఛునినన్ను
అధమ మానవదేహ మవలంబితునిగ
వృథ నవమానింతు రిల ఫల్గునుండ
వ్యర్థాశ గలవారు వ్యర్థకర్ములును
వ్యర్థకుజ్ఞానసమాశ్రితులైన
అవివేకజనులు హింసాత్మకంబగుచు
అవిరత కామదర్పాది యుక్తమగు
బహుమోహన స్వభావము నాశ్రయించి
మహనీయు నన్నవమానించుచుంద్రు
క్షమ మహాత్ములు దేవసంబంధమైన
అమల స్వభావంబు నాశ్రితులగుచు
భూతకారణు నాశము లేనినన్ను
ప్రీతితోడ నెఱింగి వేఱైనచింత
మాని భజింతురు మానవశ్రేష్ఠ
మాని జితేంద్రియుల్ మానితవ్రతులు
అయిన కొందఱు సత్సమాధి చింతనులు
అయినన్ను విడక నిత్యము దలంచుచును

మహాస్తాభక్తి నమస్కరించుచును
బహుతరంబుగనన్ను భజియించుచు దృఢ
అనఘ కొందఱు జ్ఞాన యజ్ఞంబుచేత
నను యజించుచు నిరంతరము సేవింతురి
ఒకడను భావంబు నూని కొందఱును
ప్రకటించి వేఱుభావమున కొందరును
నానావిధముల కొందఱు నన్ని మొగముల
ఆననంబులతోడ నమరువానిగను
తొడరి సేవించుచుందురు ధనంజయుడ
ప్రథమ జ్యోతిష్టోమ ముఖములు నేను
ఖ్యాతిజెందిన స్మార్త కర్మంబు నేను
పైత్ర్యకాన్నము నేను పరమౌషధంబు
నేను మంత్రంబేను నేనెయాజ్యంబు
నేను హోమక్రియ నేనెయగ్నియును
జనకుడనేనె యీజగమునకెల్ల
జననియు నేనె విశ్వఫల ప్రదుండ
నేనె నేనెఱుగంగ నిహితవస్తువును
నేనె పావనవస్తు వేను ప్రణవంబు
నేనె ఋగ్వేదంబు నేను సామంబు
నేను యజుర్వేద మింద్రాంశభవుడ
గతిక ర్మఫలపోషక స్వామి సాక్షి

కృతనివాసము లాశ్రయింపగాదగిన
చేతనాభేదంబు చిరసుఖోత్పత్తి
నీతమయ స్థితి నిక్షేపములును
రూపములని జగత్ప్రరోహ కారణము
ఓపార్థ నేనని యూహించు కొనుము
సృష్టినేనె తపింప జేయుచున్నాను
వృష్టినేనె వర్షించుచున్నాను
వారిలేమ వానను వారింతునేను
స్థూలసూక్ష్మములు మృత్యుప్రజీవనంబు
నేనెయంచును నను న్సేవింత్రుబుధులు
పూని వేదత్రయంబు నెఱింగియెవరు
సోమపానముచేసి శుద్ధపాపులయి
భూమి నగ్నిష్టోమముఖ యజ్ఞములను
ననుభక్తి బూజించి నాకలోకగతి
గనగోరుదురో వారకల్మషంబైన
దివిజేంద్రలోక మొంది కిరీటియందు
తివిరి యప్రాకృత దేవభోగముల
వ్యాజముల్గొనివి యనుభవింతురవరు
ఆజనుల్ విస్తారమగు స్వర్గసుఖము
అనుభవించి నిజపుణ్యక్షయంబైన
మనుజలోకమునకు మ్మఱలవచ్చెదరు

మహినిట్లు వేదకర్మము నాశ్రయించి
బహువిషయంబుల వాంఛించు జనులు
గమనాగమనములఁ గావించుచుందురు
అనఁ రెడు నాకంటె నన్యదైవముల
కనదుపాసనలేమి గన్న యేజనులు
ననుస్మరించుచునుండి నను భజించెదరో
అతిసమాహితచిత్తులగు సజ్జనులకు
అతులయోగక్షేమ మందించుచుందు
ధరణి నేజను లన్యదైవభక్తులయి
పొరసిన యాస్తిక్యబుద్ధితోఁగూడి
తవిలి భక్తి యజించెదరో యట్టిజనులు
అవని మోక్షప్రాపకాభావవిధియె
పూర్వకంబుగ నన్నె పూజింపుచుందురు
పర్వ శ్రౌతస్మార్తవరకర్మములకు
భోక్తయు ప్రభువునై పొలుతు నేనెకద
ఊక్తయాథార్థ్యసంయుక్తి చేనెవరు
నన్నెఱుంగరో వారు నరలోకమందు
మున్ను కృతావిధి పూర్వకంబైన
యాగఫలంబును నందకుండెదరు
బాగుగ దేవతావ్రతులైనవారు
దేవతలంబొంది తేజరిల్లెదరు

సావీర్యమున పితృవ్రతులైనవారు
పితృదేవతలఁజేరి వెల్గుచుండెదరు
హితభూతపూజల నింపొందువారు
అనుగమింతురు వినాయకాది భూతముల
నను యజించినవారు నన్నే పొందెదరు
నాకొఱకెవ్వఁడెంతయు భక్తితోడ
ఆకునైన ప్రసూనమైన పండైన
సలిలంబునైన నొసంగుచున్నాఁడో
కలితపావన బుద్ధి గలవాని చేత
మానితభక్తి సమర్పితంబైన
దానినే భుజియించెదను పాండుతనయ
ఏనినొసఁగుదువో ఏని వ్రేల్చెదవో
ఏని భుజింతువో ఏని నిచ్చెదవో
ఏనితపింతువో [illegible]పిజేంద్రపుత్ర
దానిని నాకర్పితంబుగానెంపు
ఒగిని నీరీతి త్యాగోపాయసహిత
మగు నాత్మతోడ శుభాశుభరూప
ఫలములుగల పుణ్య పాపవికార
కలితకర్మాఖ్య శృంఖలములనుండి
విడువంగబడెదవు విడువంగబడిన
తడయక నను జెందెదవు ధనంజయుఁడ

సకలభూతములందు సముడను నేను
ఒకడైన ప్రియుడప్రియుడు నాకు లేడు
ఎవరు ననున్ భజియించుచున్నారో
అవనివారుండ్రు నాయందు భక్తిమెయి
వసియింతునేను నాభక్తులయందు
వసుధదురాచారవంతుడై యున్న
అజుడగు నాకంటె నన్యదేవతను
భజియింపకుండినవాడయి నన్ను
నుడుగక భజియించుచుండెనే న్వాడు
కడుసదాచారంబు గలవాడెయనుచు
నెఱుగంగదగువాడదేమన్ననతడు
అతిమతి ముక్తికై యత్నించుచుండు
ఆపురుషుండు నత్యంతవేగంబ
ఓపిధర్మమునందు నుండు మనస్సు
గలవాడెయగును చక్కంగ నిత్యమును
పొలుపగు నుపశాంతి బొందుచునుండు
వ్యక్తంబుగ ధనంజయా యస్మదీయ
భక్తుండు చెడడని ప్రతినగావింపు
కడునీచజన్మంబుగల మనుష్యులును
పడతులు వైశ్యులు పతితశూద్రులును
ననునాశ్రయించి యున్నతమైనగతిని

గనుచునుండెరిగదా గాండీవధరుడ
వరభక్త రాజర్షి పావన ద్విజులు
గరిమ మహాత్మ్యాప్త గతిని బొందెదరు
అనిచెప్ప నేల నిత్యంబు గానిదియు
గన నించుకేని సుఖంబు లేనిదియు
నైన యీలోకంబునందుండి నీవు
పూనినన్ను భజింపు పురుషాగ్రగణ్య
మనసు నాయెడ నిల్పి పలయు వాడవును
మనుజులలోన మామక భక్తుడవును
చిరనమస్కృతి నాకు సేయువాడవును
పరమార్థచింతన బరగువాడవును
అగుమీవిధమున నాయందు సంప్రీతి
జిగిమీఱ మనసును జేర్చి నాయందు
నను జెందగలవు పాండవవీరవర్య
అనుచు క్రీడికి దెల్పె యదువల్లభుండు
అని ధృతరాష్ట్రున కా సంజయుండు
వినిపించె నీరీతి వివరంబుగాను
ధరనిది త్రిపురసుందరి కటాక్షమున
నరయ శ్రీ సూర్యనారాయణ పుత్ర
వనజాక్షమిత్ర శ్రీవత్ససగోత్ర
కనదింద్రకంటి వేంకటశాస్త్రికృతము

౧౩౮ రాజవిద్యారాజగుహ్యయోగము.

రమ హరిసూక్తి తరంగిణియందు
అమలిన రాజ విద్యారాజగుహ్య
మనుయోగమిది తొమ్మిదవతరంగంబు
దనర నీకిది యర్పితంబౌను గాత
నిహతాహితానీక నిర్మలాలోక
గ్రహరాజతేజ వేంకటశైలపాల.

శ్రీరస్తు.

హరిసూక్తి తరంగిణి.

విభూతియోగము.

దశమ తరంగము.

శ్రీవేంకటక్షోణిభృ ద్వారాగార
సావధానమున నీవాలింపునన్ను
పిదప పార్థునకు గోవిందుడిట్లనియె
ముదమున నాలకింపుము దీనివిజయ
పరమసంతోషంబు పడుచున్ననీకు
పరికించి మేలొనర్పగ కోర్కెచేత
అలఘు తరోత్కృష్టమైన యేపలుకుఁ
పలుకంగగలనో యాపలుకును వినుము
అభయ భృగ్వాది మహర్షులు నాదు
ప్రభుశక్తి మహిమ నోపరు తెలియఁగ
దేవతలైనను దెలియంగలేరు
దేవతలకు సర్వదేవర్షులకును
పరమర్షులకును సర్వప్రకారముల
నరయంగ నేనాదినైన వాడగద

మొదలును లేకయు పుట్టువు లేక
పొదలి లోకసమూహము న్నియమించు
నను నెవ్వఁ డెఱుఁగునో నరులందు వాఁడు
అనభిజ్ఞతా శూన్యుఁడగుచు నశేష
వివిధ పాపములచే విడువంగఁబడును
అవిరత బోధ దార్ఢ్యంబు జ్ఞానంబు
అంతరింద్రియ నిగ్రహంబును సుఖము
సంతాపమును నోర్పు సత్యంబు భయము
బహిరింద్రియ జయంబు భయములేమియును
అహింస మోహము లేమి యధిక దుఃఖంబు
తపమహింసయు సమత్వము నాశనంబు
అపకీర్తి కీర్తియు హర్షము నీఁగి
ఈవిధి ప్రాణులకెల్ల బుద్ధ్యాది
భావముల్ నన్నుండె బహురీతిఁ గలుగు
ఆదిని ఋషులు భృగ్వాదులేడ్వురును
తాదృశుల్ నలువురు తాపసోత్తములు
సనకాదులును మరి స్వాయంభువాది
మనువులు మద్గతామల భావనులయి
మనసున జన్మ సంప్రాప్తులై మనిరి
వినుమీ జగంబున వీరలవలన
ఈచరాచర రూపవ్యాప్తమైన ప్రజలు

వైచిత్ర్యముగ సంభవం బొందిరప్రుడు
భువియందు నీనావిభూతి యోగమును
ఎవడు యథార్థత నెఱుగుచున్నాడో
వాఁడు చంచలయోగ బలయుక్తుడగును
క్రీడ నీనికి లేదొకింత సంశయము
జగమంతటికి నేను జన్మకారణుడ
జగమెల్ల నన్నుండి సాగుచున్నయది
అని తలంచి బుధుల్ మహాభావయుక్తి
చెనసి వారలునన్ను సేవించుచుంద్రు
నాయందు సక్తమానసులైనవారు
నాయందునిడిన ప్రాణంబులుగల్గి
ననుప్రకీర్తింపు చెంతయు సంతసింత్రు
అనయంబు రమియింతు రర్జునావినుము
శాతకారణయోగ సంయుక్తులగుచు
ప్రీతి పూర్వకముగా దృఢత సేవించు
వారికాజ్ఞాన సంబంధయోగమును
వారక యొసగెద వారు తద్బుద్ధి
యోగంబుచేత నన్నొందు చుండెదరు
బాగుగ వారినేవడికరుణింప
స్వాశయస్థుడ నేను భాసిల్లుచున్న
పేశలజ్ఞాన శోభి ప్రదీపమున

అవివేకజంబైన యంధకారమును
దవు దవ్వుల నశింప దరుముచుండెదను
అనుడు గృష్ణునకు నిట్లనియె నర్జునుడు
అనుపమం బుత్కృష్టమైన బ్రహ్మంబు
ఉత్కృష్ట తేజంబు నుత్కృష్ట పూత
ముత్కృష్టుడవునీవె యురగేంద్రశయన
నిన్ను బూరుషునిగ నిత్యునిగాను
ఉన్నతి వెల్గుచు నున్నవానిగను
భూశంస్యసురలలో మొదటివానిగను
లేశమేజన్మంబు లేనివానిగను
అసమ ప్రభునిగ దివ్యముని నారదుడు
అసితుండు నాజనునట్టి దేవలుడు
వ్యాసమహానియు వసిష్ఠాద్యృషివరులు
వాసిగనందరు వచియించుచుంద్రు
అత్తెఱంగుననె యత్యాదరంబొప్ప
ఇత్తఱినుడివితి వీవునాతోడ
ఏమంజుతరవాక్య మీవుపల్కితివొ
దామోదరుడ యదంతయు సత్యమనుచు
తలచుచుంటిని భవన్మహిమ మెంతయును
తెలియజాలరుగదా దేవదానవులు
ప్రాణుల కభివృద్ధి నందించువాడ

ప్రాణుల నియమించువాడ దేవేశ
పురుషోత్తమా సర్వభువనాధినాథ
వరద శ్రీకృష్ణ శ్రీవర వాసుదేవ
మాన్యజనావన మావలెనీవు
అన్యగురూపదేశాపేక్ష లేక
నీవు నీచేతనే నిన్నెఱుంగుదువు
కావున నాత్మీయ కలితమాహాత్మ్య
విస్తారములను శోభించుచుండుగద
నిస్తులంబైన యేనీదుమాహాత్మ్య
విస్తారముల నీవనేకలోకముల
విస్తరింపగ నీవు వెలయుచున్నావొ
వినుత తన్మాహాత్మ్యవిస్తారములను
అనవశేషత దెల్ప నర్హుండవీవు
నేనెట్లు వనజాక్ష నిన్ను సంతతము
ధ్యానించుచుం దెలియంగ నోపుదును
పూనియేయేవస్తువులయందు నిన్ను
ధ్యానించుటకు నర్హుడౌదువు నాకు
భూతిత్వ నియోగమును విభూతియును
విస్తరంబుగ మఱి వివరించి చెపుము
తావక సూక్త్యమృతము శ్రవణాంజలుల
గ్రోలిన నాకింక దనివిలేదుగద

అనిన కృష్ణుడు క్రీడి కనియె నిబ్బంగి
అనఘ యోయి ధనంజయా స్వీయమైన
సరళమాహాత్మ్యవిస్తారంబులేవి
పరగునో వానిని బ్రాధాన్యముగను
విస్తరించెదను మద్విషయ మాహాత్మ్య
విస్తారమునకు నెవ్విధి మేర లేదు
ఏనెల్ల ప్రాణుల హృదయంబులందు
ధ్యానింప యోగ్యుండనై యున్నవాడ
మానితంబగు పరాత్మ స్వరూపుడను
ప్రాణులకాదికారణము సంస్థితియు
ఛేదంబునే నవిచ్ఛేదనై ఖరిని
ద్వాదశాదిత్యమధ్యమున విష్ణుడను
జ్యోతిస్సులందు నంశుపి రాజి రవియు
మాతరిశ్వుల నడుమ మరీచి నేను
సాంద్ర తారలయందు చంద్రుండు నేను
ఇంద్రియంబుల మానసేంద్రియం బేను
సరి చేతనుల సాక్షి చైతన్యమేను
సరసులలోపల సాగరం బేను
సర్వ దేవతలందు శక్రుండు నేను
పర్వతంబుల మేరుపర్వతం బేను
సకలరుద్రులలోన శంకరుండేను

ప్రకటవసువులలో పావకుండేను
వేదంబులను సామవేదంబు నేను
చీదరవిడి విస్ను సేనానులందు
రాక్షసఘ్నుడు కుమారస్వామి నేను
యక్షరాక్షసులందు నర్ధేశుడేను
సద్విప్రపురోహితులం దసామాన్యుడైన
గురుని నన్నుగ నెఱుంగుము సవ్యసాచి
సకలవాక్యములందు శ్లాఘింపబడుచు
ఒక యక్షరంబైన యోంకారమేను
హితమహర్షులయందు భృగుమౌని నేను
శతయజ్ఞములలోను జపయజ్ఞమేను
నిఖిల స్థిరములందు నీహారగిరియు
అఖిలవృక్షములందు నశ్వత్థమేను
అనిమిషర్షులయందు నమరు నారదుడ
ఘనచిత్రరథుడేను గంధర్వులందు
అనుపమాశ్వములలో నమృతంబుతోడ
జనియించినట్టి యుచ్చైశ్శ్రవస్సు
క్రమత సిద్ధులలోను కపిలుండు నేను
రమణీయకరుల నైరావతంబేను
మహింగల నరులలో మనుజేంద్రుడేను
ప్రహరణంబులలోను వజ్రంబు నేను

ధేనువులన్ గామధేనువు నేను
ప్రాణుల బుట్టించు ప్రసవాస్త్రుడేను
బలితసర్పములలో వాసుకి నేను
అలఘు నాగులలో ననంతుండు నేను
పరిశుద్ధికరులలో వాయువు నేను
వరధనుర్ధరులలోపల రాముడేను
పణిత దైత్యులయందు ప్రహ్లాదుడేను
గణియించువారిలో కాలంబునేను
మహిమమత్స్యములందు మకరంబు నేను
మహిమవన్నదుల నిర్మలగంగ నేను
ఆదినుండియు సాగు నఖిలసృష్టులకు
ఆదిమధ్యాంతంబులన్నియు నేను
చోద్యంబులై పరిశుద్ధంబులైన
విద్యలందధ్యాత్మవిద్యయు నేను
ఆదట సత్యప్రియన్యాయరీతి
వాదించువారల వాదంబు నేను
కలితాక్షరములం దకారంబు నేను
వెలయుచుండు సమాస విసరంబునందు
భయరహితుండ ద్వంద్వసమాసమేను
క్షయము నొందకయుండు కాలంబు నేను
తలపగర్మఫల ప్రదాయకుండైన

నలుమొగంబుల వేల్పు నళినజుండేను
ఎవియునుహరియించు మృత్యువు నేను
ఉదయింపగలవారి యుత్పత్తి నేను
లలనలలోకీర్తి లక్ష్మియువాకు-
తెలివియు బుద్ధియు ధృతియోర్పు నేను
అలరు సామములన్ బృహత్సామమేను
కలిత ఛందస్సుల గాయత్రి నేను
క్షితిమాసముల మార్గశీర్షంబు నేను
ఋతువులందు వసంతఋతువును నేను
ఒలసి వంచించు మర్త్యులజూదమేను
తెలియ తేజస్వుల తేజస్సు నేను
ప్రవరసాత్త్వికుల సత్త్వగుణంబు నేను
వ్యవసాయమును విజయంబును నేను
భావింప యాదవ వంశ్యులలోన
ఈవాసుదేవుడై యొసగువాడేను
క్షితిపాండవులలోను క్రీడివి నేను
అతులితమునులందు వ్యాసుండు నేను
కవులందు భార్గవ కవియును నేను
భువిని దండించు భూపులదండమేను
విజయేచ్ఛగలవారి పృథునీతి నేను
ప్రజగోప్యముల మౌనభావంబు నేను

జ్ఞానవంతులయొక్క జ్ఞానంబు నేను
పూని యేదియ శేష భూతప్రరోహ
కారణమైనదో గననది యేను
ఆరయంగ జరాచరాత్మకమైన
ప్రాణిజాతంబు నావలన గానిదియు
ఈ నేలగల దేదో యెందదిలేదు
ధీమంత మామక దివ్యమాహాత్మ్య
విస్తారములకు నుర్విని మేర లేదు
పూనియర్జున యీవిభూతి విస్తరము
నేను సంగ్రహముగా నీకు జెప్పితిని
జగమునం దైశ్వర్య సంయుక్తమగుచు
జిగినొంది యుత్సాహ సిద్ధితో గూడి
యేయేపదార్థ మెయ్యెడ నొప్పుచుండు
నాయాపదార్థంబు నస్మదీయమగు
తేజోంశజంబైనది యటంచు నెఱుగు
రాజజ యీప్రకారంబుగాకున్న
ఈ తెల్వి చేత నీకేమి కార్యంబు
ఏతత్తియందేనె యేకపాదమున
అనసర్వభూతచయ స్వరూపమున
అనవశేషంబుగా నఖిల మీజగము
వ్యాపించియుంటిని పాండుకుమార

ఈపరమాత్మకు నెల్లజగంబు
ఒకపాదమని శ్రుతియుం జాటుచుండె
ఇక నెఱుంగుమనె నా కృష్ణుఁ డర్జునుని
అనిధృతరాష్ట్రున కా సంజయుండు
వినిపించెనీకత వివరంబుగాను
ధరనిది త్రిపురసుందరి కటాక్షమున
నరయ శ్రీ సూర్యనారాయణపుత్ర
వనజాక్షమిత్ర శ్రీవత్సగోత్ర
కనదింద్రకంటి వేంకట శాస్త్రికృతము
రమహారిసూక్తి తరంగిణియందు
ఘనపవ్యాదంబు విహాతియోగంబు
అనబడు నిది పదియవ తరంగంబు
దనరఁ గీకిది యన్నితంబౌనుగాత
నిహతాహితానీక నిర్మలాలోక
గ్రహరాజతేజ వేంకటశైలపాల.

శ్రీరస్తు.

హరిసూక్తి తరంగిణి.

విశ్వరూప సందర్శన యోగము.

ఏకాదశ తరంగము.

శ్రీతరుణ్యావన దుష్కృతతూలపవన
ఖ్యాతి పూర్ణభువన వేంకటశైలభవన
ప్రణుత దయారసార్ద్ర కటాక్షకలన
గనుచు నామనవి యాకర్ణింపుమిపుడు
అమితభక్తిని క్రీడి హరికిట్లులనియె
కమలలోచన నన్ను గరుణింపగడగి
అరసియుత్కృష్టమై యతిరహస్యముగ
పరగునాత్మానాత్మవస్తువివేక
విషయమేవాక్యమోపి వచింపబడెనో
విషమమైన మదీయ విపులమోహంబు
పరిహరింపబడె నవ్వాక్యంబుచేత
సరసిజాతదళాక్ష సరణి దప్పకయె
ప్రాణులయుద్భవ ప్రలయసంగతులు
నేను నీవలన వింటి సవిస్తరముగ

భవదీయమాహాత్మ్యభంగియున్ వింటి
అవునిది యిట్లె వ్యత్యాసంబులేదు
రూపించి యాత్మస్వరూపమేపగిది
చూపి చెప్పితివో యాసూటిగ నీవు
నైడైశ్వర్యరంబైన నీస్వరూపంబు
జూడగోరుచునుంటి సుజనమందార
ఆరూపముగన నాకలవియా ననుచు
ధీరత నీకు మదిందోచె నేని
తదనంతరము నిరంతరముగా నిండి
పొదలు నీరూపు జూపుము పుణ్యపురుష
అనవుడు కృష్ణుడిట్లనియె బార్థునకు
అనఘ పెక్కు విధంబు లప్రాకృతములు
వివిధవర్ణంబులు వివిధంబులైన
అవయవస్థితి విశేషాకృతుల్ గలిగి
శతముల మఱివేల సంఖ్యలై యొప్పి
ప్రతిలేని నాదురూపములు దర్శింపు
భద్రప్రభానిధుల్ పన్నిద్దరినులు
రుద్రులు పదునొకండ్రును రౌద్రముఖులు
ఎనమండ్రు వసువులు నేడువాయువులు
తనరు నశ్వినిదేవతలు వారిరువురు
చూడుము వీరి నర్జునుడ యెన్నడును

౧౪౨ విశ్వరూపసందర్శనయోగము.

చూడనివన్నియు సొరదిగా నీవు
పరమాద్భుతంబులు పరికింపు నేడు
స్థిరచరంబులతో నశేషజగంబు
ఈనాశరీరమం దేకభాగమున
స్థానంబుగా నున్నదానిగా దలచి
ఏది దర్శింపగ నిచ్ఛగించెదవొ
సాదరంబుగ దాని నంతయుంగనుము
ప్రాకృతంబైన యీస్వప్రేక్షణమున
నీకు నవ్వీక్షింప నేర్పుచొప్పడదు
ఇదె దివ్యదృష్టి నీకిచ్చుచున్నాను
అది గనుగొనుము నాయైశ్వరశక్తి
నని కృష్ణువాక్యంబు నాసంజయుండు
వినజెప్పి ధృతరాష్ట్రవిభునకిట్లనియె
ధృతరాష్ట్ర యధికంబయిన యోగములకు
పతియైన కృష్ణుడీవైఖరింబలికి
ఊరడించుటగాక యొక్క కవ్వడికి
ఊరకయుండక యుత్కృష్టతరము
ఈశ్వరసంబంధ మిష్టంబునైన
విశ్వరూపము జూపె విజయునకప్డు
పెక్కుమొగంబులు పెక్కుకన్నులును
చక్కనైనది మహాశ్చర్యదర్శకము

బహుదివ్యభూషణ భరితమైనదియు
బహుళదివ్యోద్యత ప్రహరణాంచితము
దివ్యమాల్యాంబర దీప్తమైనదియు
భవ్యమాల్యానులేపనశోభితంబు
సంతతానేక విస్మయరూపయుతము
అంతట మొగముల నతిభాసితంబు
అంతంబులేనిదియగు భగవంతు
వింతరూపంబును విజయుండుగాంచె
ఆకసంబందు సూర్యసహస్రకాంతి
ఏకకాలమునందు నెగయునో యొద్ది
ఆకాంతియే యామహాత్ముని కాంతి
యాకృతితుల్యమై యమరగా వచ్చు
బహువిధంబులచేత బ్రవిభక్తమైన
మహిత సర్వజగత్తు మాధవు మేన
ఒకప్రక్క నిమిడిక నున్నదానిగను
ప్రకటంబుగా నప్డు పార్థుండుగనియె
తదనంతరము కపిధ్వజుడక్కజంబు
నెదగలవాడయి హృష్టరోముడయి
విశ్వరూపము దాల్చి వెలుగుశ్రీకృష్ణు
విశ్వసించి శిరంబు వేగంబ వంచి
ప్రీతితోడ నమస్కరించి కేల్మోడ్చి

ఈతెఱంగున వచియించె నర్జునుడు
దేవ దేవా భవదీయదేహమున
దైవతబృందంబు దర్శించుచుంటి
ప్రభతోడ భాసిల్లి పద్మాసనమున
ప్రభువైన బ్రహ్మను ప్రాణికోటులను
భాసురర్షులను దివ్యంబులై యున్న
వాసుకిప్రముఖ సర్పముల నీక్షింతు
విశ్వ నియామక విశ్వరూపధర
అశ్వరంబులుగా కనంతంబులైన
భుజములు నుదరముల్ ముఖములతొడలును
వ్రజములై గల్గినవాని నిన్నన్ని
వలకులనమితరూపంబులు గల్గి
యొలయువానిగ జూచుచున్నాను మరియు
ప్రోదిగ నీవిశ్వరూపమూర్తికిని
ఆదిమధ్యాంతంబు లరయ గన్పడవు
కాంత కిరీట చక్రగదాభియుక్తి
కాంతిపుంజముగాన గడలయందెల్ల
కడుప్రకాశము గల్గి కష్టంబుచేత
తడవునకు గన వింతగ శక్యుడవగు
తేజరిల్లుచునున్న తీక్ష్ణాగ్ని రవుల
తేజంబువంటిది తేజంబు గల్గి

చెన్నుమీఱ నపరిచ్ఛేద్యుండవైన
నిన్నె చూచుచునుంటి నేనెల్లయెడల
పరికింపనగు పరబ్రహ్మమీవయని
పరమాశ్రయంబు విశ్వంబునకీవ
శాశ్వతధర్మరక్షకుడవు నీవ
అశ్వరత్వము లేని యాతండవీవ
పొనరుచున్న పురాణపురుషుండ వీవ
• యనినామతంబు సత్యము వాసుదేవ
ఆదియు మధ్యంబు నంతమున్ లేక
మేదురంబై యప్రమేయవిక్రమము
కలిగి పెక్కులు బాహుగణములు గల్గి
సలలితచంద్రార్క చక్షువుల్ గల్గి
మండుచుండిన యగ్నిమంటయోయనగ
నుండిన మొగముతో నుద్దాము నిన్ను
విపులస్వతేజోభివృద్ధి నీజగము
తపియింపజేయుచుం దనరువానిగను
వీక్షించుచుంటిని విశ్వంభరుండ
ఈక్షణంబందు నీయేకరూపమున
• రోదసి నడుమ నిరుద్ధమవ్యోగద
ప్రోదిగ దిశలందు పూర్ణమైయుండె
ఆశ్చర్యధుర్యమై యత్యుగ్రమగుచు

విశ్వరూపంబుగను నీవీయిట్టిరూపు
లోకముల్ మూడు నాలోకించి కృష్ణ
వ్యాకులితంబయి భయపడుచుండె
ఈభీషు యుద్ధమం దేతెంచియున్న
భూభారవారణంబునకు మర్త్యులయి
వసుధజన్మించిన వస్వాదిదేవ
వినరముల్ నిన్ను బ్రవేశించుచుండె
వారిలో కొందఱు భయనియుక్తులయి
భీరుత కేల్మోడ్చి కీర్తించుచుండ్రి
శ్రీస్తుతుండ మహర్షి సిద్ధసంఘములు
స్వస్తియటంచని సంపూర్ణమైన
స్తుతులచేతను నిన్ను స్తుతియించుచుండె
అతులితప్రతిభాఢ్య యతిసంతతీడ్య
వసువులు నెనమండ్రు ద్వాదశాదిత్యులును
అసమ రుద్రులు సాధ్యు లాశ్వినేయులును
అసురగంధర్వ యక్షామరసిద్ధ
వినరంబులును సర్వపితృదేవతలును
వీరలందఱుగూడి విస్మితులగుచు
చేరువ నిన్ను వీక్షించుచున్నారు
బహువదనంబులు బహులోచనములు
బహుబాహుదండములల్ బహులోదరములును

బహువరణంబులు బహుళోదరములు
గ్రహియింపబడి విచిత్రప్రకారమయి
పెక్కుకోరలచేత భీకరంబగుచు
అకరాజంబైన నీయాకృతింగాంచి
ప్రాణులందఱు భయంపడుచున్నారు
నేను నారీతి చింతించుచున్నాను
ఆకాశమండలంబంటిమండుచును
ప్రాకటానేకవర్ణంబులుగల్గి
ప్రోజ్వలద్వివృతాస్యపుంజముల్ గల్గి
ప్రజ్వలద్దీర్ఘనేత్రంబులుగల్గి
వెలుంగుచుండెడి నిన్ను వీక్షించుచుంటి
తలగనకలంచిత్తము గల్గునేను
అదరుచు ధైర్యంబు నందకున్నాను
కావరి మనస్తుష్టి జెందకున్నాను
కోరలచే భయాంకురకారణములు
ఘోరకాలాగ్నులతో సమంబులైన
పెక్కు నీముఖములన్ వీక్షించిమిగుల
దిక్కోప్తిన నేదిక్కు దెలియకున్నాను
ఎంతేని సౌఖ్యంబు నెఱుగకున్నాను
వంకమాన్పు జగన్నివాస దేవేశ
నిరగుణనాకు బ్రసన్నుండవగుము

౧౫౮ విశ్వరూపసందర్శన యోగము.

ధరణీశసంఘయుక్తముగనందఱును
ఈధార్తరాష్ట్రులు నీశాంతనవుడు
రాధేయు డరు పరాక్రముడు ద్రోణుడును
నాదుసంబంధులున్నతవీరులరుల
మోదు ధృష్టద్యుమ్నముఖ యోధవరులు
తొట్టి దుర్యోధనాదులు వేగపడుచు
బెట్టైన కోరల వికృతముల్ భీతి
కరమౌ నీదు వక్త్రములలోపలను
బారపడుచున్నారు సూ వారలందు
కొందఱు శతకోటి ఘోరదంతముల
సందులగొందుల చక్కగజిక్కి
పొడిజేయబడు శిరంబులతోడజూడ
బడుచునున్నారదే భయదస్వరూప
బహువాహినీ భూరి వారివేగములు
మహాదబ్ధికెదురుగా మరలి యేకరణి
చేరి వార్ధిని బ్రవేశించుచుండినవా
ఆరీతి నీవీరు లగువారలెల్ల
నెలవుల విలసిల్లు నీవక్త్రగుహల
చెలరేగుచుం బ్రవేశించుచున్నారు
మిడుతలొక్కుమ్మడి మృతినిబొందుటకే.

ఆడరిన వడిగలవై మండుచుండు
భీకరానలముం బ్రవేశించునట్లు
లోకులు నిర్గతాలోకులై వేగ
నీల్గుట కొరువడి నీదువక్త్రముల
వెల్గుచునుండం బ్రవేశించుచుండు
మునుకొనిమండు నీముఖములచేత
జనులగుంపుల నొక్కసారె మ్రింగుచును
ఎల్లెడ రుచిచూచు చెసగుచున్నావు
కొల్లగ తావక ఘోరంబులైన
స్ఫుటిత దీధితులు తేజోరాజిచేత
తటుకున భువనమంతట నిండియుండి
స్థిరముగ దపియింప జేయుచున్నయవి
శరణు నీకిదె నమస్కారమౌగాక
జలజాక్ష నాకుం బ్రసన్నుండవగుము
తెలియదు నీప్రవృత్తి యొకింతయేని
ఇంతఘోరాకృతి నెవ్వాడవీవు
అంతయు నాద్యుండవౌ నిన్ను నేను
తెలియగోరుచునుంటి తెలుపుము నాకు
జలరుహనాభ భాస్కర సమప్రభ
అనుడు కృష్ణుండిట్లులనియె పార్థునకు
వినులోకమడపన్ బ్రవృద్ధమైయున్న

౧౧ం విశ్వరూపసందర్శనయోగము.

కాలంబు నేనౌ లోకములం గ్రసింప
ఈలీలనిపుడు ప్రవృత్తుండ నైతి
ప్రతి సేనయందును బ్రతిపక్షులగుచు
కృతులయిపోరగా నెవ్వరున్నారో
వారెల్ల బ్రతుకనోపరు నీవు దప్ప
కౌరవ శ్రేష్ఠ తత్కారణంబున నె
కడు వేగయుద్ధంబు గావింపలెమ్ము
తొడరి దుర్యోధనాదుల నీవు గెల్చి
గనుము యశంబు నిష్కంటకంబయిన
అనుపమ రాజ్యమిదనుభవింపుమిక
భారత యీనీదు పగవారు మున్నె
దోరింపబడిరి నాదు దృగాయుధముల
గాన నీవు నిమిత్త కారణంబగుము
ధీనిధి భీష్మ రాధేయ సైంధవులు
ద్రోణుండు నితర యోధులును నా చేత
ప్రాణమాత్రావలంబనులుగా మున్నె
హరింపబడిరి యీయోధులనెల్ల
వెనుదీయక జయింపు వెరవు జెందకుము
కలను గావింపుము కలహమందరుల
గెలువంగగలవు శంకింపగావలదు
అని హరి పలికిన నల్లాంబికేయునకు

వినిపించి మరియిట్లు ప్రీతి సంజయుడు
అనఘుండ పాండురాజాత్మజుండవుడు
వనమున క్షేత్ర సమన్వితుండగుచు
పదపడ వడకుచు వసుదేవసుతుని
నుతి విని మ్రొక్కి పాణులు ముకుళించి
మాటిమాటికి భయంపడుచు కృష్ణునికి
పాటవమున వటి బ్రాహ్మణ్యమిగ్గియుత్తెడు
కమల తోడుత్రాటుకాను గళముతో బలికె
హృదయము నీకీర్తనంబున బొంగుచుండె
అనురాగమున జాల నలరుచున్నయది
కనగ భీతులయి రాక్షసులు నల్గడల
పరుగిడుచున్నారు పలులోకులగులగ
చిరభక్తిని సమస్తసిద్ధసంఘములు
ఘనసి నమస్కృతి సేయుచునుండె
అటువటిగలదా యనదియు యుక్తంబు
పురుషోత్తముండ సర్వోత్కృష్టుండైన
బ్రాహ్మణచూలి కీర్తనీడానమైన
నీకేమిటికి నతినేయకయుండు
చేకొనకే పరిచ్ఛిన్నభావంబు
దివిజప్రపంచములకు దేవుండవగుచు
ఘనసగరాధారభూతుండవైన

వెన్నుండ నాశన విరహితంబగుచు
ఉన్నదిలేదను నుభయంబునకును
పరమైనదేది యావస్తువునీవె
పరిమితిలేని రూపము గల్గువాడ
ఆదిదేవుడవీవె యతిపురాతనుడ
నా దనరు పురుషుండవు నీవెస్వామి
పరజగదాధారవాచ్యుండ వీవె
పరమేశ్వరుడవీవె పరమాత్మ వీవె
తెలిసినవాడవు తెలియంగదగిన
యలఘుపదంబీవె యఖిలవిశ్వంబు
నిండింపబడియుండె నీశక్తి చేత
దండధరుండు సుధాకరుండగ్ని
వరుణుండు వాయువు బ్రహ్మ తత్పితయు
అరసిన నీవైతి వయ్యందువలన
మఱిమఱి నీకు వేమార్లు మ్రొక్కెదను
మఱియు నేమ్రొక్కెద మఱియుమ్రొక్కెదను
ఎదుటను వెనుకను నెల్లదిక్కులను
ఇదె నీకుమ్రొక్కెద నింద్రాదిదేవ
అమిత సామర్థ్యంబు నమితవిక్రమము
నమరిన నీవె యీయఖిలజగంబు
నిండియుంటివి గాన నఖిలరూపుడవు

కుండలీంద్ర శయాన గురుగీయమాన
విమల నీవయిన యీవిశ్వరూపంబు
క్షమనీమహిమ మెఱుంగమిని నాచేత
చనువునవైన నజ్ఞతచేతనైన
అసశంబు చెలికాడవనుచు నేదలచి
ఓయోయి కృష్ణుడ యోయి స్నేహితుడ
ఓయాదవుడయని యుల్లంఘనముగ
కీడు బలాత్కారంబుగా నెట్టివాకు
నుడువంగబడెనో మున్నుగ దాసినైపు
స్వామినాచే నీవు పరిహాసమునకు
వేమారులందందు విహరించునపుడు
శయనకాలమున భోజనకాలమందు
ప్రియమునగూర్చుండు వేళలయందు
అవమానితుడవైతి వనునేదిగలదో
కవిరాజనుత యది గాకపోయినను
అరయ నీవు పరోక్షమైన వాడవయి
అరిధి తత్ప్రత్యక్షమందైన గాని
అవమానితుడవైతివను నేదిగలదో
కవిసి యప్యాపబాధ కరణంబుగూర్చి
అపరిమేయుండవై యమరుచునుండు
నప్రాకృతుని నిన్ను బ్రార్థించుదునైప

౧౫౮ విశ్వరూపసందర్శన యోగము.

ఖ్యాత ప్రభావ చరాచరరూప
మై తేజరిల్లు నీప్రాణిసంతతికి
జనకుడవును సమర్చకు నర్హుడవును
అనఘ గురుండవు నీవైతివిగాన
మూడులోకముల నిన్బోలినవాడు
లేడు నీకధికుండు లేడన్యుడొకడు
గాన సాష్టాంగంబుగ నమస్కరించి
నేను నీయామకు నిఖిలనుత్యార్హ
నిన్ను ప్రసన్నాత్మునిగ జేసికొనుదు
మిన్నకసుతు నేరమిని దండ్రివలెను
చెలికాని నేరమి చెలికానివలెను
అలప్రియురాలి కృతాపరాధమును
ప్రియువలె నాతప్పు ప్రీతిమైసైప
న్యయదూర మేయవసరము నందైన
వీక్షింపనట్టి యీవిశ్వరూపమును
ఈక్షించి యత్యంత మెలమి బొందితిని
నామనంబు భయంబున జలింపబడియె
ఆ మొదలింటి నీయాకారమీవు
నాకు జూపుము జగన్నాథ దేవేశ
నాకు ప్రసన్న మనస్కుండవగుము
వేయుబాహువుల నొప్పిన విశ్వమూర్తి

పాంచజన్యమాల్యతో భాసిల్లువాని
గదగలవాని చక్రసమేతహస్తు
వదన పద్మజిత శుభాకరునిన్ను
గనగోరుచున్నాను గా భువన నిపుణు
వనజోదరా చతుర్బాహుఫల్లలు
మునుపటి నిరూపమును దాల్పవయ్యా
అనుచు మురారి యిట్లనియె బార్థునకు
ధీశితేంద్రియ దేవదీన రూపంబు
తేజోమయంబైనదియు ననంతంబు
ఆద్యమైనది యుష్మదన్యునిచేత
వేద్యంబుగాని దేవేశయుండైన
మునుజూడబడనిది ముఖ్యమైనదియు
వినుమైనట్టి యీవిశ్వరూపంబు
అతి ప్రసన్నుండనైనట్టి నాచేత
అతులాత్మయోగ దార్ఢ్యంబుచేనీకు
చూపింపబడినది చూడుమీవిజయ
ఓపి యీవిశ్వరూపోన్నతుండునగు
నేనీజగంబున నీకంటె నితరు
డైన మర్త్యునిచేత నామ్నాయపఠన
యాగదాన తపఃక్రియాదులచేత
బాగుగదర్శింప బడనేరకున్ను

ఇట్టి భీకరమగు దాకృతిని జూచితివి
ఎట్టిబాధయు బుద్ధిహీనతయేని
నీకుగాగూడదు నిర్భయుండవయి
ప్రాకటసంతోష భరితుండవగుచు
నాపూర్వ రూపమందముగ వెండియును
జూపెద జూడు మచ్చుగ సవ్యసాచి
అనెనంచు సంజయుం డాంబికేయునకు
వినిపించి హరిపల్కె వెండియిట్లనియె
అని యిట్లు శ్రీకృష్ణు డర్జునుతోడ
ననుచున్ స్వకీయ పూర్వాకృతిజూపి
శాంత స్వరూపుడై జలజోదరుండు
ఎంతయు భయసమాహితుని నర్జునుని
మఱల నోదార్చె పిమ్మట ఫల్గునుండు
కడివేల్పుగనిపల్కె గమలనేత్రుండ
స్వామి నీమానుష్య సౌమ్యరూపంబు
ఈమాడ్కి దర్శించి యిపుడు స్వస్థతను
పొందితి జైతన్యమునుగూడి ప్రకృతి
నొందియుంటిని పురుషోత్తమాయనిన
హరియును నేమదీయ స్వరూపంబు
నరసి కాంచితివా యత్యంతముంగనగ
నలవిగానట్టి యీయాకృతిజూడ

పలుమారుసురలును వాంఛించుదుంగ్రూ
ఎటుల నన్గంటివో యిట్టిరూపముల
పటుతరంబుగ దాల్చువాడనౌ నేను
శ్రుతులచేతను తపస్సులచేతనైన
క్రతువులచేత త్యాగములచేనైన
గన శక్యుడను గాను కౌంతేయవినుము
అనితరాసక్తమైనట్టి భక్తిమెయి
అనఘమౌనిట్టి విశ్వాకృతిదాల్చు
నను వాస్తవముగ గానగ వచ్చునెన్న
తెలియంగవచ్చు ముక్తిని జెందవచ్చు
కులవర్ధనుండ నాకొరకు కర్మములు
హితవుగసలుపు వాడే నాయుత్కృష్ట
గతియు గాగలవాడు గాటంపుబత్తి
పలువిధంబులనన్నె భజియించువాడు
తలగని బంధుమిత్ర కళత్రపుత్ర
ధనసంగతుల పరిత్యక్తుండు నిలను
జననమొందిన సమస్తప్రాణులందు
పగలేనివాడు నెవ్వడో వాడు ప్రీతి
నాగిసుఖంబుగ నన్నునొందుచున్నాడు
వనజాక్షుడీరీతి పాండుపుత్రునకు
తన విశ్వరూపంబు దర్శింపజేసె

౧౧వ విశ్వరూపసందర్శన యోగము.

అని ధృతరాష్ట్రున కా సంజయుండు
వినిపించె నీరీతి వివరంబుగాను
ధరనిది త్రిపురసుందరి కటాక్షమున
నరయ శ్రీసూర్యనారాయణ పుత్ర
వనజాక్షమిత్ర శ్రీవత్ససగోత్ర
కనదింద్రకంటి వేంకటశాస్త్రికృతము
రమ హరిసూక్తి తరంగిణియందు
క్షమ విశ్వరూపదర్శన సుయోగంబు
అనునిది పదునొకండవ తరంగంబు
దనర నీకిది యర్పితంబానుగాత
నిహతాహితానీక నిర్మలాలోక
గ్రహరాజతేజ వేంకటశైలపాల.

శ్రీ ర స్తు.

హరిసూక్తి తరంగిణి.

భక్తి యోగము.

ద్వాదశ తరంగము.

శ్రీ వేంకటాధీశ సేవకుండనగు
నావిన్నపము ప్రసన్నత చిత్తగింపు
కృతవైరి విజయుడవ్యోడ ధనంజయుండు
ప్రతిభాగ్రిమతికి శ్రీపతికిట్టులనియె
ధరణి నీగతి భవత్కార్యాదులందు
పరతసమాహిత స్వాంతులైనిన్ను
వరభక్తి ధ్యానించు భక్తులయందు
నిరవుగనున్న సర్వేంద్రియంబులకు
వారక గనరాని బ్రహ్మంబుచింత
బారుగఁగావించు వారలయందు
ఎవరు మిక్కిలి యోగమెఱిఁగిన వారు
వివరింపుమనుఁడు గోవిందుఁడిట్లనియె
మనము నాపైనిల్పి మరి భక్తియుక్తి
ననుపమాన శ్రద్ధనన శాయవృత్తి
అతిసమాహిత చిత్తులై నన్నుఁగోరి

వ్రతముగా ధ్యానించు వారలునాకు
ప్రియులును దృఢయోగ విత్తముల్వార
వ్యయములేనిది యిట్టి దనగరానిదియు
అంతట నిండియున్నదియు సంతతము
చింతింప నెంతేనిఁ జేకూడనిదియు
రూపాది రహితంబు ధ్రువము నైనదియు
ఏపట్టున చలింప కేపారునదియు
ప్రకృతిస్థమగు పరబ్రహ్మంబు నెవ్వరు
నొకటిని ధ్యానించుచున్నట్టివారు
ఇంద్రియ గ్రామమెందేని గ్రహించి
తంద్రయించుకయుఁ గొందక యెల్లెడల
అతులిత సమబుద్ధి నలరువారలును
ప్రతిభూత హితకార్యరతులైనవారు
ఓపార్థ వినుము నన్నేయొందుచున్నారు
ఆపరబ్రహ్మమం దాసక్తమైన
స్వాంతంబు గలవారికది కష్టతరము
అంతంబులేని దేహాభిమానంబు
గలవారిచేత నక్షరరూపసరణి
యలవడంబడదు కష్టమగుభంగిగాన
ఉలుకు నందును నేనె యుత్కృష్టగతిగ
గలవారలై సర్వకర్మఫలములు

ఓలి నాకర్పించుచుండి నాకంటె
నాలంబనం బన్యమమరించుకొనని
అలఘు యోగారూఢి ధ్యానించుచుండి
చెలిమి తోడను నన్నె సేవించువారు
నాయందుఁ జిత్తమంతయుఁ జేర్చు రెవ్వ
రాయుత్తములను సయ్యన మృత్యుసదృశ
మైన సంసారఘోరాంభోధినుండి
నేనుద్ధరించెద నిజముగా విజయ
నీమనోబుద్ధులు నిలుపు నాయందె
యేమరి యుండక యీమేనువిడిచి
యామీఁదనీవు నాయంద నిల్చెదవు
నీమది నిది నమ్ము నిస్సంశయంబు
స్థిరముగ నాయందుఁ జిత్తంబు పార్థ
తరళంబు గాకుండ స్థాపించు పనికి
కడుఁ జతురుండవు గానిచోఁ బిదప
నుడుగక యభ్యాస యోగంబుచేత
సభ్యత నన్నుఁ జెంద సరగ వాంఛింపు
మభ్యాసయోగమం దలసుండవయిన
ప్రతిపత్తి మత్కర్మ పరముడ వగుము
సతతంబు నాకుఁగా సత్కర్మములను
సలుపుచునుండి మోక్షము నొందగలవు

అలసి యీపనినైన నాచరించుటకు
సుసమర్థుఁడవు గానిచో ననంతరము
వెసనసంయమిత చిత్తవృత్తిఁ బెంపొంది
బాగుగఁ గృతకర్మఫల పరిత్యాగ
మాగక సేయుమీ వమరేంద్ర తనయ
ఒనర నీయభ్యాస యోగంబు కంటె
ఘనమౌను జ్ఞానయోగ మదానికంటె
ధ్యానముత్తమమైనయది దానికంటె
మానితంబౌను గర్మఫలంబు విడుపు
దానికంటె శమంబుదార మర్జునుఁడ
ప్రాణులయందు వైరము లేనివాఁడు
క్షమ గలవాఁడహంకార శూన్యుండు
మమకార రహితుండు మైత్రి సంయుతుఁడు
సుమతి దయాళుండు సుఖదుఃఖములను
సమ బుద్ధిగలవాఁడు సంతుష్టుడెపుఁడు
యతమనోవృత్తియు ధ్యానతత్పరుఁడు
ధృతి బుద్ధిమనసు నాయెడ నుంచువాఁడు
ఈకీర్తితగుణాళి నెసఁగువాఁడగుచు
నాదు భక్తుండైన నాకు సమ్మతుఁడు
భయపడకుండు నెవ్వనినుండి జనము
భయమొందఁడు జనంబులవలన నెవ్వండు

ప్రీతి భీతి క్రోధపీడలనుండి
ఖ్యాతిగ నెవడు సంత్యక్తుడై పరగు
వాడు నాకు బ్రియుండు వసుధ కౌంతేయ
ఏడని మద్భక్తి వెలుగు పావనుడు
పక్షపాతము లేనివాడవ్యథుండు
దక్షుండు కోరుకలింతయు లేనివాడు
భువి సర్వసంకల్పముల పరిత్యాగి
అవునెవండో వాడె యస్మత్ప్రియుండు
మోదఖేదంబుల పొందమి లేక
ఏదియు ద్వేషింప కిచ్ఛలు లేక
సుగుణయుక్తిని శుభాశుభ పరిత్యాగి
యగుభక్తుడే నాకు నధికప్రియుండు
ధూతసంగుండయి స్తుతినిందలందు
శీతోష్ణసుఖదుఃఖ సిద్ధులయందు
సహిం కృతమానావమానంబులందు
స్వహితాహితులయందు సమబుద్ధి గల్గి
మౌనంబు బూని యేమాత్రంబుచేత
ఐన సంతసమందు చనికేతుడగుచు
స్థిరమతినైనన్ను సేవించుచుండు
నరుఁడు నాకుఁ బ్రియుండు నరలోకవీర
కడు నేనె యుత్కృష్టగతిగాగ యుండి

తడయక మోక్షప్రదంబైనయట్టి
యమృతంబుదీని నొయ్యన విశ్వసించి
రమణ నేచెప్పిన క్రమము దప్పకయె
భావించి సేవించు భక్తులందఱును
ఏవేళలందు నాకెంతయుం ప్రియులు
అని జనార్దనుడు దయారసంబు మెయి
అనువుగ వచియించె నర్జునుండలర
అనిధృతరాష్ట్రున కాసంజయుండు
వినిపించెనీరీతి వివరంబుగాను
ధరనిది త్రిపురసుందరి కటాక్షమున
నరయ శ్రీ సూర్యనారాయణపుత్ర
వనజాక్షమిత్ర శ్రీవత్ససగోత్ర
కనదింద్రకంటి వేంకట శాస్త్రికృతము
రమహరిసూక్తి తరంగిణియందు
ప్రమదప్రదంబగు భక్తియోగంబు
అనునిది పదియు రెండవ తరంగంబు
దనర నీకిది యర్పితంబౌనుగాత
నిహతాహితానీక నిర్మలాలోక
గ్రహరాజతేజ వేంకటశైలపాల.

శ్రీ ర స్తు.

హరిసూక్తి తరంగిణి.

క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగ యోగము.

త్రయోదశ తరంగము.

శ్రీవత్సవక్ష రాజీవపత్రాక్ష
క్ష్మావధూపక్ష వేంకటనగాధ్యక్ష
సహజపుణ్యశ్లోక సమరసాలోక
మహనీయ దయ నాదు మనవి యాలింపు
వాసవాత్మజుఁడైన పార్థుండు పిదప
వాసుదేవుని గాంచి వచియించెనిట్లు
వికచాబ్జలోచన వినుము నామనవి
ప్రకృతిని బురుషు క్షేత్రమును క్షేత్రజ్ఞు
జ్ఞానంబు జ్ఞేయ మీసర్వంబు దెలియ
నేనుగోరుచునుంటి నిర్వచింపుమిక
అనవుడు శౌరి యిట్లనియె కవ్వడికి
తనరు నీతనువు క్షేత్రంబనంబడును
ఈతనువును నెవ్వ డెఱుఁగుచున్నాఁడొ
ఆతని క్షేత్రజ్ఞుఁడందు రత్తద్విదులు

౧౭౭ క్షేత్రక్షేత్రజ్ఞవిభాగయోగము.

క్షేత్రంబులన్నింట క్షేత్రవేత్తనుగ
వృత్రారిపుత్రిక వెఱుఁగుమీసన్ను
తెలప క్షేత్రమును క్షేత్రజ్ఞుని దెలియు
తెలివి యేదో యది తెలివినామతము
ఈవార్య యాక్షేత్ర మెట్టిదో యేదో
ఏవికృతి గలదో యేకారణమున
ఏదికార్యము జనియించునో యదియు
అదినా క్షేత్రజ్ఞుడనగ నెవ్వాడో
వారకెట్టిది ప్రభావము గల్గువాడో
ఆరూపమును సంగ్రహముగ జెప్పెదను
నాపల్కువలన దిన్నగ నాలకింపు
వ్యాపకంబుగ వసిష్ఠాది మహర్షి
వరులచే తత్స్వరూపము పెక్కుగతుల
పరిపఠితంబయ్యె బహువిధంబులగు
శ్రుతులచే వేరుగా సూచింపబడియె
అతియుక్తి యుక్తంబు లతినిశ్చితములు
నగు బ్రహ్మసూత్ర వాక్యముల చెప్పబడె
తగ పృథివ్యాది భూతము లహంకృతియు
పిమ్మట బుద్ధి యావెనుక మాయయును
ఇమ్ముగ జ్ఞాన కర్మేంద్రియమ్ములును.
మనసును శబ్దాదిమ ద్విషయములు

అను చతుర్వింశతియైన తత్వములు
ధృతిసుఖంబును దుఃఖమిచ్ఛ వైరంబు
ప్రతతదేహేంద్రియ ప్రముఖసంహతియు
తతమనోవృత్తియు తత్తద్వికార
వృతమిది క్షేత్రమనం జెన్నంగబడును
జనులలో దను దాన శ్లాఘించుకొనమి
తనువధారులకు హింస దలపకుండుటయు
తనదైన ధర్మంబు తా జెప్పుకొనమి
జను నపరాధంబు క్షమియించుచునికి
గురుని సేవించుట కుటిలత లేమి
పరమ శుచిత్వంబు బహిరంతరముల
స్థిరధర్మమూనుట చిరమనోజయము
పరిచిత విషయాశ వదలియుండుటయు
మరణ జరోద్భవామయ బాధలందు
వరుసగా దోషంబు పరీక్షించుటయును
మహదహంకారంబు మానియుండుటయు
గృహదారసుతులందు నిచ్ఛలేకునికి
అహితరాత్మత్వ భావాత్మకం బగుచు
దనకు నాసక్తి విస్తారంబు లేమి
మొనసి ప్రియాప్రియంబులు గల్గునపుడు
ననయంబు సమబుద్ధి సమరియుండుటయు

౧౩. క్షేత్రక్షేత్రజ్ఞవిభాగయోగము.

వాసుదేవేతర ప్రాప్తవ్యసుగతి
వీసర లేదను విశదయోగమున
నాయందె విడుపునొందని భక్తికలిమి
పాయక విజన నివాసమందునికి
జనసంగసంప్రీతి చాలించుకొనుట
అనిశ మాత్మజ్ఞానమందు నిత్యతయు
పొనరు మోక్షజ్ఞానమున లాభదృష్టి
అనుచు నీపూర్వోక్తమగు సర్వవిధము
జ్ఞానంబనంబడు జను దీనికన్య
మైనది యజ్ఞానమని చెప్పబడును
జ్ఞేయమేదో యది చెప్పెదన్వినుము
ధీయుత దేనిని దెలిసి మోక్షంబు
నొందునో యాదిలేకుత్కృష్టమగుచు
మఱిందుటలేని యాబ్రహ్మంబు దలప
సత్తునుగాక యసత్తునుగాక
యెత్తెఱినుండు నదేయనంబడును
పరికించిచూడ నాబ్రహ్మమంతటను
కరములు పాదముల్గలిగి యుండునది
అంతట శిరస్సాక్షు లాస్యముల్గలది
అంతట శ్రుతులతో నమరుచునుండి
అంతట జగమందు వ్యాపించియుండు

ఎంతయు నాబ్రహ్మ మింద్రియావళుల
వ్యాపారములచేత నడరుదానివలె
జూపట్టినను నక్షు శూన్యమైనదియు
దేనినినంటక దేజరిల్లినను
తానె సర్వంబును ధరియించునదియు
గుణములు లేనిదై కొరలుచుండినను
గుణముల భోక్తయై కొమరొప్పునదియు
ప్రాణుల బహిరంతరంబులయందు
ఆనిర్మలబ్రహ్మ మచరరూపముగ
చరరూపముగను సూక్ష్మంబౌటవలన
నరిగ నెఱుంగ నశక్యమైనదిగ
అఱుమరానిదిగ బాయకయుండు నొద్ద
వఱలు బ్రహ్మం బనవచ్చిన్నమయ్యు
ప్రాణుల యందఱియం దవచ్చిన్న
మైనదానివలె నిత్యంబు గానుండు
ప్రాణులనెల్లను భరియించు నదియు
పృథ్వి గ్రసించుచున్ బుట్టించునదియు
అల పరబ్రహ్మమేయని యెఱుంగనగు
అలఘు ప్లవంగమాధ్యక్షు శ్వేతనుడ
ఆపరబ్రహ్మ మర్కాది తేజముల
కొప్పి ప్రకాశకం బూర్ధ్వమైనదియు

అజ్ఞానమునకంటె వ్యతిరిక్తమగుచు
సుజ్ఞానరూపమై సుజ్ఞేయమగుచు
జ్ఞానగోచరమునై సర్వచేతనుల
మానసంబందున మలయుచుండునది
యని చెప్పబడుచుండునది ధనంజయుఁడ
వినుమిట్లు క్షేత్రమవ్విధిని జ్ఞానమును
జ్ఞేయమునీకు సంక్షేపంబుగాను
ఈమెడ నుక్తమయ్యెను పాండుతనయ
నా భక్తుఁడీచొప్పున నెఱింగి వాఁడు
నా భావమునకు దిన్నగ నర్హుఁడగును
తనరుచునుండు క్షేత్రంబు క్షేత్రజ్ఞుఁ
డను నిద్దరి ననాదులనుచు నీవెఱుఁగు
పొరిగుణంబులు బుద్ధి మొఖవికారములు
పరికింపు ప్రకృతి సంభవములుగాగ
తొలుత మేనికి సుఖదుఃఖాదికములు
గలిగింప బ్రకృతియే కారణంబగును
పురుషుండు సుఖదుఃఖములను భోగింప
పరగు కారణమని పల్కఁగబడును
ప్రకృతియందుండినవాఁడు పూరుషుఁడు
ప్రకృతి సంభవ గుణావళికి భోక్తయగు
గురుసుఖదుఃఖాదిగుణముల నక్తి

పురుషునికిం బుణ్యఘోరాన్యయోని
జననంబునకును బీజంబుగా నుండు
అనఘ కార్యకరణ వ్యాపారములకు
నరయంగ సాక్షిగా నను మోదకుడుగ
భరియించువాడుగ ఫలభోక్తగాను
నిరపగ్రహుడుగ మేని నియామకుడుగ
పరమాత్మగా జెప్పబడు పూరుషుండు
ఇరవుగ సూక్ష్మస్థూల దేహములందు
పరగుచునుండును పొందుగ మార
సకల వికారాళి సహిత ప్రకృతిని
ప్రకృతియందున్న క్షేత్రజ్ఞునిగూడ
ఎవడివ్విధంబున నెఱుగునో వాడు
వివిధవిధంబుల విహరించుచున్న
భువియందు వెండియుం బుట్టడర్జునుడ
పరివిమలంబగు స్వీయభావంబునందు
ధ్యానంబుచేత గొందఱు బుద్ధియందు
మానసవృత్తిని బరమాత్మ నెప్పుడు
గనుచుంద్రు సాంఖ్యయోగమున గొందఱును
ఘనతరనిష్కామ కర్మయోగమున
కొందఱాత్మను గనుంగొనుచుంద్రు విజయ
కొందఱయ్యాత్మ నీకాలది నెఱుంగ

౧౭౨ క్షేత్రక్షేత్రజ్ఞ విభాగ యోగము.

బాలక స్వేతరాచార్యులవలన
నాలించి తద్ధ్యాన మాచరించెదరు
పరమవేదాంత శ్రవణపరులైన
పురుషులందఱు మృత్యువును దాటుచుంద్రు
పావన భారతాన్వయ వీరవర్య
స్థావరజంగమాత్మక మల్పతరము
నౌ వస్తు వేమాత్రమైనను భూమి
నావిర్భవించునో యావస్తువెల్ల
ప్రకృతి పూరుషుల సంపర్కంబువలన
నొకట గల్గినదని యూహించి తెలియు
ఎవడు సర్వప్రాణి బృందంబునందు
నివసించి యొకరీతి నెగడు నీశ్వరుని
అవినశించుచునున్న నవినాశిగాగ
తవిలి గన్గొనునో యాత డెఱుగువాడు
అమర సర్వప్రాణులం దెందువలన
సమముగానున్న యీశ్వరు జూచువాడు
తనచేత బరమాత్మ ధ్వస్తుండుగాక
ఒనరెడి నందుచే నుత్కృష్టమైన
మోక్షంబునొక్కట పొందుచున్నాడు
ఏక్షణంబున తత్వదృష్టితో నెనసి
ఎవడు కర్మములు నావృతమాయచేత

ఏవిధ వైఖరుల గావింపగాబడును
అని యెఱ్ఱగాంచునో యప్పుడువాడు
అనిశంబు క్షేత్రజ్ఞు ననుపాధికునిగ
గనుచునుండును జుమీ కపికేతనుండ
వినుము భూతములకు భిన్నభావమును
ఒకదానియందునే యున్నదానిగను
ప్రకటంబుగా నెవ్వ పరికింపగలడొ
ఆయాత్మచే నెప్పడఖిలజగంబు
జాయమానమని నిచ్చలు జూడగలడొ
అప్పుడు బ్రహ్మమునొందు నాత్మవిదుండు
నిపుణుండ మొదలుశేనిది యాటవలన
ఏగుణంబును లేక వెసగుటవలన
ఓగుగ నాశన మొందకయుండు
నీపరమాత్మ ప్రాకృత దేహమందు
దీపించుచుండినన్ దివిరికర్మమును
చేయక ఫలముతో జేరకయుండు
ఏయనవున నభంబెల్ల వస్తువుల
వ్యాపించియుండియు నతిసూక్ష్మమగుట
నేపదార్థము నంటకెసగునోయట్లు
గాత్రమందంతట గడునిండియుండి
క్షేత్రజ్ఞుడంటడు శ్వేతవాహనుడ

ఏరీతి నొక సూర్యుఁడెల్లలోకమును
జేరిప్రకాశింప జేయుచున్నాఁడో
ఆరీతి క్షేత్రజ్ఞుఁ డఖిల దేహములను
చేరిప్రకాశింప జేయుచున్నాఁడు
ప్రకృతి పురుషయోగ వాస్తవాంతరము
ప్రకృతి భూతమ్ముల పటుమోక్షగతియు
ఎవరు రూఢిగ జ్ఞానదృష్టిచే మిగుల
వివరంబుగ నెఱింగి వెలయుచుండెదరో
వారు పరబ్రహ్మ భావంబునొంది
శేరుదురని శౌరి క్రీడికింజెప్పె
అని ధృతరాష్ట్రున కాసంజయుండు
వినిపించెనీరీతి వివరంబుగాను
ధరనిది త్రిపురసుందరి కటాక్షమున
నరయ శ్రీసూర్యనారాయణపుత్త్ర
వనజాక్షమిత్ర శ్రీవత్సగోత్ర
కనదింద్రకంటి వేంకటశాస్త్రికృతము
రమహరిసూక్తి తరంగిణియందు
సుమహిత ప్రకృతియంచు పురుషుడంచు
దనరు క్షేత్రంబు క్షేత్రజ్ఞునిద్దఱిని
ఘనత విభాగింప గలుగు యోగంబు
అనునిది పదియు మూడవ తరంగంబు

దనర నీకిది యర్పితంబౌను గాత
నిహతాహితానీక నిర్మలాలోక
గ్రహరాజతేజ వేంకటశైలపాల

శ్రీరస్తు.

హరిసూక్తి తరంగిణి.

గుణత్రయవిభాగయోగము.

చతుర్దశ తరంగము.

శ్రీవధూరమణ యాశ్రితభక్తశరణ
కైవల్యనయన వేంకటభూభృదయన
కరుణ నాకగ్ణింప గదవె నామనవి
హరిధనంజయునికిట్లనియె కూర్మిమెయి
జ్ఞానంబులందు శ్రేష్ఠంబు నుత్కృష్ట
మైన జ్ఞానంబు నెయ్యముతోడ మరల
వినుము చెప్పెద నీకు విస్పష్టముగను
మునులందఱీజ్ఞానము నెఱింగి మున్న
దీనికంటెను మహోత్కృష్టమైనట్టి
మానితసిద్ధి సంప్రాప్తించి మనిరి
తనరు నీజ్ఞానసాధన మాశ్రయించి
ఘన మత్స్వరూపంబు గనినవారలయి
సృష్టివేళను జనియింపకయుండుదురు
నష్టివేళను నాశనము నొందకుండుదురు
ఖ్యాతశూరుడ మదీయ పరాప్రకృతి

భూతసృష్టికి హేతుభూతమై యుండు
దానియందే నిల్పెదను గర్భమేను
దానివలన ప్రాణితతి బుట్టుచుండు
ఎల్ల యోనులయందు నేమూర్తులన్ని
ఉల్లసింపగ బుట్టుచుండునో జగతి
అల్లవానికి తల్లియగు మహాప్రకృతి
అల్లననందు గర్భాధానకర్త
అయిన నేవానికి యయ్యనై యుండు
భయవిధాయిని భగవన్మాయవలన
నను జనించిన సత్వము రజస్సు తమము
నని మూడిగుణము లవ్యయుడైనయట్టి
క్షేత్రజ్ఞునిన్ స్వశక్తిని బల్మిబట్టి
గాత్రంబునం దణికట్టువానివలె
భాసిల్లుచుండు స్వభావంబువలన
ఆసను నేడముగ నాచరించుకొని
అనుసరించును గాన నణికట్టుచున్న
దనిచెప్పబడినదో యర్జునా వినుమ
ధృతిశాలి యాగుణత్రితయంబులోన
నతినిర్మలంబౌట నవలిసంబైన
స్ఫటిక మాణిక్యంబు పగిది దీధితుల
పటిమచేత బ్రకాశపరచుటవలన

౧౭౮ గుణత్రయ విభాగ యోగము.

అనుపద్రవ ప్రదంబగు సత్వగుణము
ఒనరిన సౌఖ్యసంయోగంబుచేత
అంతఃకరణ ధర్మహర్షంబుచేత
అంతట దేహిని నటికట్టుచుండు
ప్రాప్తింపనిది కోరబడు చునికి వలన
ప్రాప్తవస్తువున లోభము కల్మి వలన
మొనయు రజోగుణంబును రాగశీల
మును గాను నెఱుంగుము పూరుషులీన
ఆరజోగుణము కర్మాసక్తిచేత
ఆరయ దేహిని నటికట్టుచుండు
ప్రాణికోటులకు మోహక తమోగుణము
జ్ఞానంబులేమిని జనియించుననియు
అరసి యెఱుంగుమీ యాతమోగుణము
నెరి ప్రమాదాలస్య నిద్రలచేత
అమరిన దేహిని నటికట్టుచుండు
సమకూర్చు సుఖమున సత్వగుణంబు
శ్రుతికర్మమందు గూర్చు రజోగుణంబు
అతులిత జ్ఞానంబు నావరించుచును
సొరదిన్మ అపున గూర్చు దమోగుణంబు
సురుచి రజస్తమస్సుల నిరసించి
సరగ సత్వగుణంబు సంజాతమగును

పొరలు రజస్సత్త్వముల నిరసించి
కొలది మీరెను తమోగుణ ముద్భవించు
పొలుచు తమస్సత్త్వముల నిరసించి
నలువుగాను రజోగుణము సంభవించు
ఎలమిని నాలింపు మింకను విజయ
తనయ భోగములకు దాసకంబైన
తనువున శ్రుతి ముఖ ద్వారంబులందు
జ్ఞానస్వరూప ప్రకాశమేతఱిని
పూనికనుదయించి పొదలు నాతఱిని
అమిత సుఖాది చిహ్నంబులవలన
విమల సత్త్వగుణాభివృద్ధిగా నెఱుగు
అరిది రజోగుణం బభివృద్ధమైన
పరధనాదుల కాంక్ష బహుళాభిలాష
సామాన్య చేష్టయు శమము లేమియును
క్షేమార్థక క్రియల్ సేయబూనుటయు
ఇట్టి చిహ్నము లుదయించుచునుండు
బిట్టువివేకంబు బ్రిదిలిపోవుటయు
సావధానము లేమి యప్రవృత్తియును
ఏవగించెడి మోహ మిల్లక్షణములు
అట్లతి తమోగుణం బభివృద్ధిమైన
కలుగుచు నుండును కపికేతనుండ

౧౪౦ గుణత్రయ విభాగ యోగము.

విజయ సత్వగుణాభివృద్ధి కాలమున
మరణంబునొందిన మానవోత్తముడు
ఉత్తమ బ్రహ్మజ్ఞులొందుచున్నట్టి
ఉత్తరలోకంబు నొందుచున్నాడు
వెలయు రజోగుణ వృద్ధియైనతఱి
ప్రలయంబుగాంచిన ప్రాణికి-కర్మ
కలిత మానవులందు గలుగుజన్మంబు
తెలియు దమోగుణోద్రేక కాలమున
మృతినిబొందిన దేహి కష్టంబుగాక
యతినింద్యములగు సూకరాది యోనులను
జననంబుగలుగు నిశ్చయ మర్జునుండ
వినయధురంధరా వినుము వెండియును
పరమసాత్త్విక గుణోద్భవ కర్మమునకు
పరికింపు సత్వభవ్యము నిర్మలంబు
ఐనఫలంబగు నండ్రుకోవిదులు
పూనిక రాజసంబున జేసినట్టి
క్రియకు దుఃఖఫలంబు కీర్తించుచుండ్రు
జయహీనమగు తామసక్రియకెప్పుడు
అవివేకమే ఫలంబగు నండ్రువిజయ
ప్రవిమల సత్వంబువలన జ్ఞానంబు
పొడము రజోగుణంబున లోభ మొదవు

కడు తమోగుణమున ఘటియించు మఱపు
మోహమజ్ఞానంబు మొనయుచునుండు
ఊహింప సాత్త్వికులూర్ధ్వలోకముల
మానక రాజసుల్ మర్త్యలోకమున
హీనవృత్త్యావృత్తి నెపుడు తామసులు
అవివేకులగుచు బశ్వాది యోనులను
భవమొందుచున్నారు పార్థుండ వినుము
ఏ గుణంబులకంటె నితరము నెప్పుడు
బాగుగ నెఱిగిన వాడు కర్తనుగ
గనడో యిదియును గాక గుణాళికంటె
అనిశంబు తానున్న వ్యతిరిక్తుడగుచు
చను గుణవ్యాపార సాక్షి భూతునిని
గనునో యప్పుడు వాడు గంతవ్యమైన
నాదుస్వరూప మొందగలండు విజయ
ఈ దేహజంబైన యీ గుణత్రయము
బొరయకుల్లంఘించి పురుషుండు జన్మ
మరణ జరావ్యథావండలి చేత
ముక్తుడై మోక్షంబు పొందుచున్నాడు
వ్యక్తంబుగా వినుమనిన పార్థుండు
ఏ చిహ్నముల చేత నీ గుణత్రయము
దాటిన వాడని తోచు నాతండు

ఎట్టి యాచార సంపృక్తుఁడై యుండు
ఎట్టులీగుణముల నెడబాయఁగలడు
అని పృచ్ఛ చేసిన హరియిట్టులనియె
అనఘుండ విను త్రిగుణాతీతుడెవ్వడు
ప్రాప్తమైనట్టి సత్వగుణ కార్యమును
ప్రాప్తతమోగుణోద్భవ కార్యమైన
మోహమున్ ద్వేషింపబోడు పార్థుండ
ఆహా నివృత్తంబులైన సత్వాది
కార్యంబులను గూడ గాంక్షింపబోడు
ఆర్యత వహించి యచల భావమున
పక్షపాతము లేనివానికైవడిని
వీక్షించుచును సత్యాపేక్షాభియుక్తి
నలరి యెవండు గుణావళి చేత
చలియింప బడఁడో నిచ్చలు గుణావళులు
పొలసి వర్తించునంచు వసించునెవఁడో
తొలగ డెవ్వఁడో సుఖదుఃఖంబులందు
సముఁడును నాత్మవిచార శీలుఁడును
సమముగ లోష్టము స్వర్ణమున్ శిలయు
అయినవాఁడు ప్రియాప్రియంబులున నెడి
ద్వయమందు సమబుద్ధి వఱలెడువాఁడు
మానావమాన సమానుండు వృద్ధి

హాని నిందాస్తుతులందు తుల్యుండు
సర్వకార్యారంభ సంపరిత్యాగి
పర్వీన మిత్రారి పక్షంబులందు
సముడును ధీరుండు జగతి నెవ్వాడో
అమలుడా వాని గుణాతీతుడండ్రు
పరమనిశ్చలమైన భక్తియోగమున
స్థిరత నెవ్వడు నన్ను సేవించువాడు
భువినీగుణత్రయంబు నతిక్రమించి
అవితథంబైన బ్రహ్మత్వంబునొందు
వినుపరమాత్మకు విగ్రహాకృతిని
పనివడితో నశింపని మోక్షమునకు
ఆధారమేను నిత్యంబైన యట్టి
సాధుధర్మమున కాశ్రయము నేను
అలఘుముఖ్య సుఖాశ్రయంబేనటంచు
తెలియుమీవని శౌరి తెలిపె పార్థునకు
అని ధృతరాష్ట్రున కాసంజయుండు
వినిపించె నీరీతి వివరంబుగాను
ధరనిద్రప్రవ సుందరి కటాక్షమున
నరయ శ్రీసూర్యనారాయణపుత్ర
వనజాక్షమిత్ర శ్రీవత్ససగోత్ర
కన దింద్రకంటి వేంకటశాస్త్రికృతము

౧౮౪ గుణత్రయ విభాగ యోగము.

రమ హరిసూక్తి తరంగిణి యందు
ప్రముఖత్రైగుణ్య విభాగ యోగంబు
అనునిది పదునాలుగవ తరంగంబు
దనర నీకిది యర్పితం బానుగాత
నిహతాహితానీక నిర్మలాలోక
గ్రహరాజతేజ వేంకటశైలపాల.

శ్రీరస్తు.

హరిసూక్తి తరంగిణి.

పురుషోత్తమ ప్రాప్తి యోగము.

పంచదశ తరంగము.

:o:

శ్రీరమ్యాచరణ యాశ్రితలోక శరణ
వీరారి హరణ శ్రీవేంకటరమణ
అవధరింపుము గరుణావలోకమున
శ్రవణోత్సుకుని సవ్యసాచినిఁ జూచి
భవ విమోచనరీతి వనజ లోచనుఁడు
స్వవచనంబుల నిట్లు ప్రవచింపఁదొడఁగె
మహిమఁ దేజరిలు బ్రహ్మంబు మూలమయి
మహదహంకార నామక శాఖలమరి
క్షణిక విధ్వంసియౌ సంసారవృక్ష
మణుమాత్రము నశింపదని పల్కుచుండ్రు
వేదంబు లాకులై వెలయు నత్తరువు
వా దెఱింగినవాఁడు వర వేదవిదుఁడు
పరగు తత్సంసార పాదపంబునకు
నరయ నవ్యక్తాదులను శాఖలెల్ల

సొరదిగా గుణముల స్థూలీభవించి
వరరవస్పర్శ రూపరసవాసనలు
అను చిగుళ్లొందినవై క్రిందమీదఁ
జెనసి సాంద్రముగ విస్తృతములై యుండు
దనరఁ దత్సంసార ధరణీజమునకు
పెనర రాగద్వేషములను మూలములు
లలిత ధర్మాధర్మ లక్షణంబులయి
పొలుచు కర్మఫలంబు ముందుగాగలవి
యగుచు మానవ లోకమందు నెల్లెడల
నాగని క్రిందను మీదనుండె వ్యాపించి
ఒఱగు నీవృక్షమందుండిన ప్రాణు
లెఱుఁగ రీసంసార వృక్షరూపంబు
ఆరీతి దీని యాద్యంత సంస్థితులు
నేరరు దెలియంగ సకలమార్గజ్ఞుడ
క్షము దృఢమూల మీసంసారతరువు
నమల విరక్తి శాతాయుధంబూని
వడిఁదున్ని పిదప నేపదమొంది జనులు
పుడమికి మరల నెప్డును బుట్టరారు
సరవి ననాది సంసారప్రవృత్తి
సరణి యెవ్వనినుండి సాగెనో యతఁడు
ఆద్యుండు పురుషుండు నానందఘనుఁడు

విద్యాశ్రీయుండునై వెలయునాపతికి
ఏను బ్రపన్నుండ నిపుడౌదుననుచు
నానిక దత్పదం బరయంగ వలయు
మానమోహముల సంపర్కంబులేక
జ్ఞానవిద్యాసక్తిఁ జరియించుచుండి
సంగదోషంబుల జాడనుబోక
త్రుంగించినట్టి కోర్కులనెల్లఁ గలిగి
సొలసి శీతోష్ణాది సుఖదుఃఖసంజ్ఞ
గల ద్వంద్వములకు జిక్కక యుండువారు
అయిన యాత్మజ్ఞాను లవ్యయంబైన
భయహీన తన్ముక్తి పదమొందుచుండ్రు
జ్వలనేందురవులైనఁ బరమ తత్పదము
వెలిగింపనోప రేవిధమున నైన
తివిరి యేపదమొంది తిరుగరో జనులు
ప్రవచింపఁ బరమ మప్పదమె మత్పదము
అరయ మనాదియౌ నస్మదంశంబె
చిర సంసరణమందు జీవరూపమయి
మానసాన్వితములై మాయయందున్న
జ్ఞానేంద్రియముల నాకర్షించుచుండు
ఏమేనెపుడు జీవుఁ డెసయుచున్నాఁడో
ఏమేనెపుడు వాసి యేగుచున్నాఁడో

౧౮౮ పురుషోత్తమప్రాప్తి యోగము.

అప్పుడు విరులు మున్నగుచోటనుండి
తప్పక వాయువు తావులఁబోలి
ఈయింద్రియములం గ్రహించి యేగుని
పాయక జీవుండు త్వక్చక్షువులను
రసనంబు శ్రోత్రంబు ఘ్రాణంబుమనసు
వెసనధిష్ఠించి తద్విషయంబులెల్ల
అనుభవించుచునుండు ననురక్తితోడ
వినుము పాండవ యవివేకమానవులు
ఒడలినుండక పాయుచున్న వానిగను
ఉడుగక దేహమందున్న వానిగను
ఫలములు భుజియించు వానిగాఁద్రిగుణ
కలితునిగా జీవు గానంగలేరు
జ్ఞానాక్షిగలవారు గానంగఁజాలుదురు
పూనియత్నంబొనర్చు యోగివరులు
ఈయాత్మ నాత్మయందెసఁగు వానిగను
బాయకవీక్షింతురు వట్టియజ్ఞులగు
నవివేకులు గనంగ యత్నించుచున్నారైనఁ
దవిలి యయ్యాత్మను దర్శింపలేరు
ఏతేజమినుఁడుండి యెల్లలోకముల
ఖ్యాతిగ భాసిల్లఁగాఁ జేయుచుండు
శీతాంశు వహ్నులఁ జెందెనే తేజ

మా తేజము నెఱుంగు మస్మదీయమని
ధరణి నావేశించి తగబల్మి నేను
ధరియించుచుందు భూతముల నర్జునుఁడ
రసమయుండైన చంద్రముఁడ నేనగుచు
పొసగ నోషధులెల్లఁ బోషింపుచుందు
ఈహ నేనుదరవహ్నిస్వరూపమున
దేహధారులయెల్ల దేహముల్ చొచ్చి
తలయు ప్రాణాపాన వాయుసంసక్తి
నల భక్ష్యభోజ్య చోష్యసులేహ్యములను
అలఘు చతుర్విధాహార వస్తువుల
బలి తెఱంగుల నేనుఁ బచియింపుచుందు
ఎల్లశరీరుల హృదయపద్మమునఁ
బెల్లుగ నేనుఁ బ్రవేశించియుందు
గాన నావలననే జ్ఞానంబు స్మృతియు
వాని విస్మృతియును బ్రభవించుచుండు
వేదాంతకర్తను వేదార్థవిదుఁడ
వేదంబులన్నింట వేద్యుండ నేను
క్షరుఁడను పేర నక్షరుఁడను పేర
పురుషులిద్దరు భువనమందుండ్రు
ఇరువురిలో క్షరుఁడెల్ల భూతములు
పొసఁగ నక్షరుండు జీవుండనంబడును
।

౧౫౦ పురుషోత్తమప్రాప్తి యోగము.

గాన నీయిద్దరికంటె భిన్నుండు
నై నెరి నుత్కృష్టుడైన పూరుషుండు
అనిశ మొప్పును బరమాత్మయాతండె
అనుచుఁ జెప్పంబడు నార్యాళిచేత
ఎవ్వఁడీలోకత్రయిం బ్రవేశించి
నివ్వటిల్లభరించి నెగడుచునుండు
ఆపరమాత్మయే యవ్యయుండైన
శ్రీపరబ్రహ్మవాచిగ నొప్పుచుండు
క్షరుడైన పురుషు వీఁకనతిక్రమించి
పొరినక్షరుండైన పురుషునికంటె
ఏకారణమున నుత్కృష్టుండనైతి
ఆకారణంబున నామ్నాయమందు
స్థిరత లోకమునం బ్రసిద్ధుండనైన
పురుషోత్తముడనయి పొలుపొందుచుందు
ఓయర్జునుండ యీయుర్వినెవ్వాడు
ఏయెడనైన మోహితుఁడు గాకుండి
పోలంగఁ బురుషోత్తముడనైన నన్ను
ఈలాగున నెఱింగి మెసఁగునాతండు
సర్వభావముచేత సర్వజ్ఞుఁడగుచు
పూర్వోక్తఘనునన్నుఁ బొందుచున్నాఁడు
ఘోరపాపవిదూర కుంతీకుమార

ఈరీతినతిగుహ్య మీశాస్త్రమెల్ల
నాచేత నుక్తమైనది దీనినెఱింగి
ఏచిబుద్ధియుతుండు కృతకృత్యుండగును
అనుచు నీరీతి కంసారియాశౌరి
అనఘుడు ఫాల్గునకానతియొసగె
అని ధృతరాష్ట్రున కాసంజయుండు
వినిపించెనీరీతి వివరంబుగాను
ధరనిది త్రిపురసుందరి కటాక్షమున
నరయ శ్రీసూర్యనారాయణపుత్ర
వనజాక్షమిత్ర శ్రీవత్ససగోత్ర
కనదింద్రకంటి వేంకట శాస్త్రికృతము
రమహరిసూక్తి తరంగిణియందు
క్రమ పురుషోత్తమ ప్రాప్తియోగంబు
అనునిది పదియు నైదవ తరంగంబు
దనర నీకిది యర్పితంబౌనుగాత
నిహతాహితా నీక నిర్మలాలోక
గ్రహరాజతేజ వేంకటశైలపాల.

శ్రీ ర స్తు.

హరిసూక్తి తరంగిణి.

దైవాసుర సంపద్విభాగ యోగము.

షోడశ తరంగము.

శ్రీరమానుతనామ రిపుకాద్విరామ
కారుణ్యసీమ వేంకటశైలధామ
వీనుల కింపుగా వినుమా నామనవి
ఆనీలవర్ణుడిట్లనియె ఫాల్గునకు
జ్ఞానయోగమునందు సంతతంబునికి
దానంబు చాపలత్వంబు లేమియును
అంతరింద్రియ నిగ్రహము భీతిలేమి
స్వాంతంబుపరిశుద్ధి యజ్ఞంబు తపము
ఎల్లప్రాణులయందు కృప కల్గుటయును
తెల్లంబుగ బహిరింద్రియ నిగ్రహంబు
నియమంబు దప్పక నిగమాధ్యయనము
ప్రియముతోఁగూడు సూనృతభాషణంబు
సాంద్రమౌవిషయౌఘ సన్నిధియందు
ఇంద్రియంబులకు స్వీకృతిలేక యునికి

చెనటితనము లేమి చిత్తోపశమము
తనయందు బరమాత్మ తత్వచింతనము
బయిటను లోపల పరిశుద్ధిగనుట
స్మయము లేకుండుట సైచియుండుటయు
హారి నకార్యకరణమ్ములయందు సిగ్గు
పరులకు హానిసల్పమిదలంపమియు
ప్రతిభతో నుంట మార్దవ మార్జవంబు
వితరణంబును కిన్కవిడుపు ధైర్యంబు
అనబడు నివి దైవ తైశ్వర్యయుక్తి
జనన మొందిన యట్టి జనునకుం గల్గు
గరువంబు క్రోధంబు కపట మజ్ఞతయు
పరుషత్వ మతమానిభావంబు నివియు
అసురసంబంధ దుష్టైశ్వర్యయుక్తి
వసుధ జన్మించిన వానికిం గలుగు
దేవసంబంధమై తేజులు సంపత్తి
భావింప సంసార బంధముక్తికగు
అసురసంబంధమై యడరుసంపత్తి
పొసగును సంసార భూతబద్ధతకు
దేవసంబంధసందీప్త సంపదను
నీవు బుట్టితివి చింతింప కర్జునుడ

౧౬ దైవాసురసంపద్విభాగయోగము.

పురుషవరిష్ఠ యీభూలోకమందు
సరవిగ దేవతా సంబంధమనియు
అసుర సంబంధంబు నని భూతసృష్టి
ఎసగుచునుండును నిరుదెఱంగులను
ఆ తెఱంగుల రెంటియందును దైవ
భూతసృష్టి విశేషముగ జెప్పబడెను
ఇపుడు నాసురభూతసృష్టి చెప్పెదను
విపులతరశ్రద్ధ వినుము నాపలుకు
శర్మేతరాసురోచ్చ నిసర్గయుతులు
ధర్మప్రవృత్తిని ధర్మనివృత్తి
నెఱుగరు వారలయెడ శుచిత్వమును
నెఱయునాచారంబు నిజము జొప్పడదు
జగములేనిదని యాశ్రయములేనిదని
తగు నియామకుడు తద్దయు లేనిదనియు
వారలునిత్యము వచియించుచుందురు
ధీరుండయిది గాక స్త్రీపురుషులకు
బలవదన్యోన్యసంబంధంబువలన
కలుగనిదేమిటి గలదు వేరొకటి
ఎల్లలోకము కామ హేతువుగానె
తెల్లంబుగా నైనదియని పలుకుదురు
దుష్టులీజ్ఞానమ్మొత్తుగ స్వీకరించి

నష్టాత్ములగుచు మందమనీషులగుచు
హింసాదిక క్రూరకృత్యముల్గలిగి
సంసారబద్ధులై శత్రువులగుచు
భువనక్షయ మొనర్ప బుట్టుచున్నారు
తవిలినిండింపగా దరము గానట్టి
కోరిక నైకొని ఘోర మోహమున
దూరీకృతన్యాయ దుర్ధానములను
గొనుచు నశాస్త్రీయ కునియమంబూని
ఘనదంభ మదమానకలితులై యుంద్రు
మరణంబు వరకును బరిమితిలేని
దురంత చింతాసమేతులయి కామముల
అనుభవం బుత్కృష్టమనెడు వారలయి
కనగ నింతియెయని కడునిశ్చితులయి
స్వరుచి రాశాపాశ శతబద్ధులగుచు
తరళ కామక్రోధ తత్పరులగుచు
కామోపభోగంబుకై యధర్మమున
కామింతురర్థ సంగ్రహము సంతతము
నాచేత నిపుడు బొందబడె నీధనము
ఏచి పొందెదనిక నీమనోరథము
నాకున్నయది యీధనంబు బూర్ణముగ
నాకు వెండియు నీధనంబు రాగలదు

౧౬. దైవాసురసంపద్విభాగయోగము.

ఈవైరినాచేత నిపుడు ద్రుంపబడె
భావించియిక నన్యవైరుల ద్రుంతు
నేను బలిష్ఠుడ నేభోగయుతుడ
నేను సౌఖ్యయుతుండ నేను ప్రభుండ
నేను సంపన్నుండ నేను సత్కులుడ
నేనర్థవంతుడ నేను దక్షుడను
ఒరు డెవ్వడు సమానుడున్నాడు నాకు
హరుసము నొందెద యజియింతు నిడుదు
అనియిట్టులజ్ఞత నతిమోహితులయి
అనిశంబు మోహజాలాక్రాంతులగుచు
బహువిధ కామానుభవ సక్తులగుచు
అహితదుర్గతికి వారరుగుచున్నారు
తమసన్నుతికి దామె దలకొనువారు
వినతులై పెద్దల పీడించువారు
ధనమాన మదసముద్ధతులైన వారు
అనభిజ్ఞులైన వారభిధాన మాత్ర
మఖములచేత దంభముచేత శాస్త్ర
ముఖసూక్తి విపరీతముగ యజించెదరు
బలమహంకార దర్పముల కామమును
అలము క్రోధంబును నాశ్రయించుచును
స్వాన్య దేహంబుల యందలినన్ను

మాన్యుని ద్వేషించు మతి సమేతులయి
పరుల మేల్ సైపనోపక యుందు రెవరో
భరితవైరులు క్రౌర్యపరు లమంగళులు
అయి మెలంగుచునున్న యన్నరాధముల
భయద సంసృతులందు ప్రకట ఘోర్యాసుర
యోనులయం దెప్పు డునుచుచున్నాను
మానక యవివేక మానవాధములు
ప్రతిజన్మమందాసురమగు గర్భమున
ప్రతిపన్నులై నాదు ప్రాపు జెందకయె
తదనంతరము నీచతరగతిం గాంత్రు
మొదట కామము క్రోధమును లోభమనెడు
ఈరీతి త్రివిధమౌనిదియె దుర్గతికి
ద్వారమైయుండె నాత్మకు నాశకరము
గావున నిమూటి కడుం ద్యజింపనగు
త్రైవిధ్యమైన యేతాదృశత్రివిధ
నిరయ మార్గములచే నిర్ముక్తనరుడు
స్థిరముగ దనకు మేల్ సేయుచున్నాడు
కౌంతేయ పిదప మోక్షగతి జెందెడిని
సంతతంబు యథేచ్ఛ జరియించునెవడు
వానర సిద్ధినివాడు పొందనోపండు
గనలేడు సుఖము మోక్షమునొందబోడు

౧౬॥ దైవాసురసంపద్విభాగయోగము.

అలఘుడ కాన కార్యాకార్యములను
సలుపుచోనీకు శాస్త్రము జ్ఞానమునకు
సాధనంబగుగాన శాస్త్రోక్తమైన
సాధుకర్మమెఱింగి సలుపనీకిపుడు
అనుగుణంబై యుండు నర్జునావినుము
అనుచు గ్రీడికి నిట్లు హరి యెఱింగించె -
అని ధృతరాష్ట్రున కాసంజయుండు
వినిపించెనీరీతి వివరంబుగాను
ధరనిది త్రిపురసుందరి కటాక్షమున
నరయ శ్రీసూర్యనారాయణపుత్ర
వనజాక్షమిత్ర శ్రీవత్ససగోత్ర
కనదింద్రకంటి వేంకటశాస్త్రికృతము
రమహరిసూక్తి తరంగిణియందు
అమరిన సదసద్గుణౌఘంబెఱుంగ
సొంపుగ దైవతాసుర సాధ్వసాధు
సంపద్విభాగంబు సలుపుయోగంబు
అనునిది పదియా నాఱవ తరంగంబు
దనర నీకిది యర్పితంబౌనుగాత
నిహతాహితానీక నిర్మలాలోక
గ్రహరాజతేజ వేంకటశైలపాల

శ్రీరస్తు.

హరిసూక్తి తరంగిణి.

శ్రద్ధాత్రయవిభాగయోగము.

సప్తదశ తరంగము.

:o:

శ్రీమంజుదరహాస హృతజగత్త్రాస
కామనిరాస వేంకటశైలవాస
అవధరింపుము దానవారికంతటను
దివిజేంద్రతనయు డిత్తెఱగునంబలికె
హరికృష్ణ యెవరు శాస్త్రవిచారముడిగి
సరసవృద్ధాచార సంప్రదాయమును
అనుసరించి సమంజసాస్తిక్యబుద్ధి
నెరసిపూజింతురో యెడబాయకుండ
వారల నిష్ఠ యెబ్భంగినైనదియొ
నీరజాతదళాక్ష నిఖిలైకరక్ష
సాత్వికమా రాజసంబ తామసమ
తత్త్వంబు దెలుపుమీ దయతోడ ననిన
హరి యిట్లు వచియించె నర్జునుంగాంచి

సరిగ దేహులకు సంస్కారంబువలన
జనియించు నాశ్రద్ధ సాత్వికంబనియు
దనర రాజసమని తామసంబనియు
త్రివిధముల్ గలదినై దీపించుచుండు
వివరింతునాశ్రద్ధ వినుము పార్థుండ
క్షితిని ప్రాణులకు స్వశిష్టసంస్కార
యుతమైనబుద్ధికి యోగ్యమౌశ్రద్ధ
)సగును గావున యీజీవుడరయ
పొసగిన యాస్తిక్య బుద్ధియుక్తుడగు
అవని నేపూరుషుండాస్తిక్యబుద్ధి
దవులు నాపురుషుండు తచ్ఛ్రద్ధనొందు
బుజుత సాత్వికులె యర్చింత్రు దేవతల
యజియింత్రు రాజసుల్ యక్షరాక్షసుల
ప్రీతి దామసజనుల్ వెసగొందరైన
ప్రేతలభూత మాతృకల బూజింత్రు
కపటంబుతో నహంకారంబు తోడ
అపరిమితేచ్ఛతో ననురక్తి తోడ
బలముతోనున్న మెవ్వారు తపంబు
ఎలమిమీరగ దపియించు చున్నారొ
అవివేకులెవరు దేహమునందు నెపుడు
తవులు నింద్రియముల తద్ధర్మసాక్షి

భావ్రునినను కృశింపంగ జేసెదరో
ఆవిధమగువారి నసురనిశ్చయము
గలవారిగ నెఱుంగు కపివరధ్వజుడ
అలఘుదేహులకెల్ల నాహారమెన్న
త్రివిధంబులుగ మనః ప్రియముగానుండు
అవని నట్లనేయుండు యజ్ఞంబుదపము
దానంబు త్రివిధ భేదమ్ముగనుండు
దానిని వినిపింతు దగనాలకింపు
సరసముల్ మృదులముల్ చమురుగల్గినవి
చిరకాలమును గూర్చి చెడకుండునవియు
ఆయురారోగ్య సౌఖ్యబల సత్వముల
కాయమందభివృద్ధిగా జేయునవియు
అయిన యాహారం బలతిసాత్వికులకు
ప్రియములైయుండును విజయుండవినుము
కడుచేదు పులుసుప్పు కారంబువేడి
పడసినవియు కోద్రవంబు లావాలు
మొదలగునాహారములు రాజసులకు
ముద్దెమొనర్చునవి సుమ్ము ధనంజయుండ
ఏభోజనంబు జామేగి చల్లనయి
శోభిల్లనిది రసశూన్యమైనదియు
విశ్రుతదుర్గంధ సంభృతమైనయదియు

గతదినంబున వండి కడవనింపినది
భుక్తావశిష్టం బపూతమైనదని
ప్రోక్తమునేదో యాభోజనం బెన్న
తామస గుణులకెంతయు ప్రియంబగును
సామీరిసహజ వేసరక యాలింపు
విడువక శాస్త్రోక్త విధిచేతజూడ
బడిన యేయజ్ఞంబు ఫలకాంక్షలేక
యజియింపదగినదేయని మానసమును
ఋజుభావమున జాల దృఢము జేసికొని
సలుపంగబడునో యాసరణి యజ్ఞంబు
పలుకంగబడును సత్త్వగుణముఖ్యమని
ఏయజ్ఞము ఫలంబు నిచ్ఛయించుకొని
పాయక స్వమహిమ ప్రకటనార్థంబు
యజియింపబడునో యాయజ్ఞంబు గాంచి
సుజన రాజసమటంచు నెఱుంగు మీవు
ఎన్నంగ శాస్త్రవిహితము గానిదియు
అన్నదానము లేనియదియు మంత్రంబు
లేనిది దక్షిణ లేనిది శ్రద్ధ
లేనిది నమ్మిక లేనిదినైన
యజ్ఞంబు తామసంబని వచించెదరు
ప్రాజ్ఞుల గురుల నిర్జరుల విప్రులను

పూజించుట శుచిత్వమును నార్జవంబు
రాజాస్యలం దనురాగంబు లేమి
పరికేని నొకింత హింస సేయమియు
శారీర తపమని జగతి చెప్పబడు
భయదంబు గానిది బాధింపనిదియు
ప్రియమును హితమునై వెలయు సత్యోక్తి
శ్రుతి చయంబభ్యసించుట యేదా యదియె
మతి మంతులం ద్రుడు వాఙ్మయ తపంబనుచు
మనసున నిర్మలాత్మ్యము దెల్పువృత్తి
మనసును గెల్చుట మౌనభావంబు
మానస శుద్ధియున్ మానసతపము
గా నుడువంబడు గాండీవధన్వి
ఫలకాంక్షలే కన పాయ యోగంబు
గలమానవుల చేత ఘనతరంబైన
ఆస్తిక్యమున తప్తమైనట్టి త్రివిధ
శస్త్ర తపంబెన్న సాత్వికంబండ్రు
తనుబహు మానింప దన్ను బూజింప
ఘనుసత్కరింపగ దంభంబు చేత
నొనరగ నేతపం బొనరింపబడునో
వినశించునదియు నుర్విని చంచలతను
• చనున తపంబు రాజసమనం బడును

అనభిజ్ఞతా నిశ్చయముచేత దేహ
పీడచే పర నాశ విషయమేతపము
పీడకకృతమొ తద్విధమైన తపము
తామసంబనబడు తత్త్వవిధిజ్ఞ
ఏ మేని ప్రేమతో నీదగునంచు
యోగ్యదేశమునందు యోగ్యకాలమున
యోగ్యునియందు ప్రత్యుపకారిగాని
వాని కే దాన మీబడునో యబ్భంగి
దానము చెప్పంగదగు సాత్వికమని
కృత్యఫలంబొందు నిచ్ఛతోనైన
ప్రత్యుపకారంబు వాంఛించినైన
ఖేదంబు తనకుదకిందోచునట్లు
ఏ దాన మొరునకు నీయంగబడునో
ఆదాన మతిరాజసాత్మకంబండ్రు
ఏదానమొగి నిమ్నహీ నికృష్టదేశ
కాలములందు తనరాని మూర్ఖులకును
మాలి మసత్కృత మవమానితమయి
తామిడు తద్దాన తతి తామసంబు
ఓమని తత్తనియును సత్తటంచు
ఈమూడు విధముల నెసగు బ్రహ్మంబు
నామధేయోచ్చారణము చెప్పబడెను

దానిచే ద్విజులు వేదములు యజ్ఞములు
పూనిక చేమున్ను బుట్టింపబడియె
కానసచ్ఛాస్త్ర సూక్తములైనయజ్ఞ
దానతపఃక్రియల్ తప్పకెప్పుడును
ప్రామాణిక బ్రహ్మవాదులచేత
ఓమని యాదియం దుచ్చరింపబడి
వరుస నారంభింప బడుచున్నయవి
చిర ముముక్షుజనంబుచేత తత్తనెడి
పరమాత్మనామంబు ప్రవచింపబడును
వరతపోయజ్ఞముల్ పలువిధంబులగు
దానక్రియల్ ఫలాదానేచ్ఛ లేక
మానక యాచరింపంబడు పార్థ
ఉత్తమంబనుటయుం దున్నదనుటను
సత్తను శబ్ద ముచ్చారితంబగును
సాధుకర్మమునందు సత్పదం బెవుడు
సాధుజనాళిచే సమ్యగుక్తమగు
పొలుపైన యజ్ఞ తపోదానములను
కలనిష్ఠ సత్తని గణియింపబడును
భగవదర్థియమై పరగుకర్మమును
ప్రగుణత సత్తనీ పలుకంగబడును
ఏది యశ్రద్ధ మెయిన్ వేల్వబడునో

౨౦౬ శ్రద్ధాత్రయవిభాగ యోగము.

ఏదితప్తంబౌనో యేదియీబడునో
అది సమస్తం బసత్తని చెప్పబడును
అదిగాన ఫలియింపదచట నిచ్చటను
అనుచు పార్థున కిట్లు యదువల్లభుండు
అనుకంప దీపింప నానతియొసగె
అనిధృతరాష్ట్రున కా సంజయుండు
వి[illegible]కీర్తి వివరంబుగాను
ధ[illegible]ని త్రిపుర సుందరి కటాక్షమున
న[illegible]య శ్రీసూర్యనారాయణపుత్ర
వనజాక్ష మిత్ర శ్రీ వత్సస గోత్ర
కనదింద్రకంటి వేంకటశాస్త్రికృతము
రమ హరిసూక్తి తరంగిణియందు
పరిమితి శ్రద్ధాత్రయ భాగయోగంబు
అనునిది పదునేడవతరంగంబు
దనర నీకిది యర్పితంబౌనుగాత
నిహతాహితానీక నిర్మలాలోక
గరిహరాజతేజ వేంకశైలపాల.

శ్రీరస్తు.

హరిసూక్తి తరంగిణి.

మోక్ష సన్యాస యోగము.

అష్టాదశ తరంగము.

శ్రీ వేంకటాఖ్య ధాత్రీధర గేహా
జీమూత ప్రభాంచిత నీలదేహా
అవధారు ఫల్గునుం డచ్యుతుం గాంచి
సవినయంబుగ నిట్లు సయ్యనంబలికె
జాగేల గోపాల సన్యాసమనగ
త్యాగం బనంగను తాత్పర్యమేదో
వీసియాథార్థ్యంబు వేఱువేఱుగను
నే నెఱుంగగ జెప్పనిన్ను గోరెదను
అనుడు జనార్దనుం డర్జునుం జూచి
అసమాన కరుణం దయాలోకమమర
కామ్యకర్మంబులు గావింపకునికి
సౌమ్యుడ కోవిదుల్ సన్యాసమందురు
సకలకర్మఫలానుషక్తి లేకునికి
ప్రకటిత ప్రాజ్ఞులారసి త్యాగమందురు

బుధులు కొందఱు కర్మను సదోషమగుట
విధిలేమి చేదాని విడుపు మేలందురు
దాన యజ్ఞతపః ప్రధాన కర్మంబు
మానుట తగదని మఱికొంద ఱందురు
త్యాగంబు మూఁడువిధంబులుగలది
గాఁగ నే హేతువుగా జెప్పబడెనో
ఈనీవు పార్థ ఆయీ త్యాగమందు
నానిశ్చయంబు పూర్ణమ్ముగా వినుము
భువియజ్ఞ దాన తపోరూపమైన
ప్రవరకర్మంబేది యమరుచుండెడినో
ఆకర్మమొనరింపనగు మానదగదు
ఓకపిధ్వజుడ నీవొనర నాలింపు
యజ్ఞంబు దానంబు నకలంక తపము
ప్రాజ్ఞులకుం బవిత్రంబులై పరగు
మనుకొని విజయ యీపూర్వోక్తమైన
ఘనకర్మములను సంగము ఫలంబులను
త్యజియించి చేయంగదగునని యిట్లు
నిజముగ నాచేత నిశ్చయింపబడి
యుండిన నాయొక్క యుత్కృష్టమతము
గాండీవివిను నిత్యకర్మంబుసల్ప
మానంగగూడదు మఱితెల్విలేక

అనిత్యకర్మ సంత్యాగంబు గరము
తామసంబనబడు తథ్యంబు పార్థ
పీమానవుడు మేనికిదుమవాటిల్లు
ననుభీతి నేకర్మ మతికష్టమనుచు
ఒనరింప నుడుగునో యుర్వినాతండు
అక్షీణ రాజసత్యాగంబొనర్చి
మోక్షఫలంబును బొందదు పార్థ
ఆసక్తిని ఫలంబుద్యజిగియుంచి శ్రద్ధ
నేసన్నియతకర్మమే జేయువలయు
ననిచేయబడునో యాత్యాగంబుసత్వ
మునబుట్టినదని బొల్పుగ సమ్మతంబు
గురుతర సాత్విక గుణముతో గూడి
పరిచితాత్మజ్ఞాన పరిపాటిగల్గి
అపగత సందేహుడై కర్మఫలము
నెపుడు విసర్జించి యొసగుపూరుషుడు
కరముమేలొసగని కామ్యకర్మమును
నిరసింపడెన్నడు నెరిమేలొసంగు
కుశలకర్మమునందు గూడికంగనడు
అశుభదంబైన దేహాభిమానంబు
గలవానిచే నెల్లకర్మంబునుడుగ
నలవిగాదదిగాన నవనినెవ్వాడు

కృతకర్మఫల ముజ్జగించుచున్నాఁడో
యతఁడె కర్మత్యాగియని చెప్పబడును
ఇష్టంబుగానిది యిష్టమైనదియు
ఇష్టమనిష్టంబు నైనయీ మిశ్రమును
అనుచుమూఁడువిధంబులగు కర్మఫలము
ఒనరవిసర్జింపకున్నవారలకు
జననాంతరమునందు నైతముంగలుగు
మును మానువారికెప్పుడు గల్గబోదు
సకలకర్మంబుల సంసిద్ధికొఱకు
ప్రకటితసాంఖ్యశాస్త్రమునందు మరియు
అవితథంబైన సిద్ధాంతమ్మునందు
బ్రవచింపబడిన యీపంచహేతువుల
తెలియుము నీవు మదీయోక్తివలన
కలితదేహము నహంకారంబు మరియు
శ్రవణాదికరణవ్రజంబు నవ్వలను
వివిధరూపంబుగ వేర్వేరనున్న
ప్రాణానిలాపాన వాతాదివృత్తి
దానును సూర్యాధిదైవంబునైదు
జనుడువాక్కున మానసమున కాయమున
ననిశమేకర్మంబు న్యాయమైనదియు
న్యాయముఁగానిది యైనందొడంగి

సేయునో దానికిచెప్పంగబడిన
మైదును హేతువులమర నర్జునుడ
ఆదట కారణం బాకర్మమందు
ఇటులుండగా దన్నె యెవడు గర్తనుగ
ఘటియించుకొని యెప్డు గాంచుచున్నాడో
వాడు దుర్మతి గలవాడయి బుద్ధి
పాడాట నాత్మతత్వంబునుగనడు
ఏననియెడి భావ మేపూరుషునికి
గానరాదో యెవని కమనీయబుద్ధి
అనులిప్తముంగాదో యాతడీజనుల
పెనగి చంపియును జంపినవాడుకాడు
బద్ధుండుమంగాడు పార్థుండ వినుము
ఉద్ధూత పాపకర్మోపదేశంబు
జ్ఞానంబు జ్ఞేయంబు జ్ఞాతయుననియు
గానంగ త్రివిధముల్ గలదియైయుండు
కర్మసంగ్రహమెన్న గరణంబటంచు
కర్మంబటంచును కర్తయటంచు
కనుమూడువిధములు గలదియైయుండు
వనచర ప్రవర భాస్వర కేతనుండ
జానుగ కపిలాది శాస్త్రంబునందు
జ్ఞానంబు కర్మంబు కర్తయున్ మరల

జననుత సత్వరజస్తమంబులను
గొనముల భేదంబుకొలది ముత్రైగల
దనర జెప్పబడు తద్జ్ఞానాదికముల
విను శాస్త్రరీతి జెప్పెదనర్జునుండ
సన్నుతమైన యేజ్ఞానంబుచేత
భిన్నములై యున్న వివిధభూతముల
అవిభక్తమై యవ్యయంబైనదగుచు
అవిరతంబొకభంగి నలరుచునున్న
పరమాత్మ సుస్వరూపంబును మిగుల
పరికించుచుండు నాపగిదిజ్ఞానంబు
సాత్వికంబని చెప్ప జనుసవ్యసాచి
సత్వశుద్ధిగని యేజ్ఞానంబుచేత
వివిధభూతములందు భేదభావమున
వివిధవైఖరులచే వెలయువానిగను
వివిధరూపములచే వెల్గువానిగను
తివిరియశ్రాంతంబు తెలియుచున్నాడొ
ఆజ్ఞానమెఱుగు మీవతిరాజసమని
ఏజ్ఞానమొకటి యయిన ప్రతిమాది
యాకృతియందున్నదై సర్వవిషయ
మైకనంబడు దాని యట్లున్నయదియు
హేతువులేనిదై హీనఫలంబు

సేతరినిదునది ఋతమఃగానియది
అయిన యాజ్ఞాన మవ్యక్త తామసము
అయినదనంబడు నర్జునావినుము
నిహితమేకర్మము నిత్యమైసంగ
రహితమై ఫలసక్తి రహితునిచేత
పొలుచు రాగద్వేషములు లేమివలన
సలుపగా బడునో యాసాధుకర్మంబు
సమదాహృతంబగు సాత్వికంబనుచు
క్రమముగగోరెడుగన కామిచేత
బహుదహంకార సంపన్నతతోడ
బహుతరాయాస సంప్రాప్తమౌనట్టి
యేకర్మమెలమితో కృతమగుచుండు
నాకర్మమనబడు నతిరాజసమని
ముందుగల్గెడి కార్యమును నాశనమును
పొందుటహింసయు పురుషకారమును
అరయ విచారింప కజ్ఞానముననె
రమణనేకర్మ మారంభింపబడునో
ఆకర్మమీరితంబగు తామసమని
ఏకూటమియు నహంకృతియు వర్జించి
ధైర్యముత్సాహంబు దాగొనియుండి
కార్యసిద్ధి యసిద్ధికాలమునందు

అవికృతిగను కర్తయగును సాత్వికుడు
భువిరాగియై కర్మముల ఫలంబెల్ల
గనగోర్కె దారొక్కని కడుసొమ్ముగోరి
చెనకి యన్యులను హింసించుశీలంబు
గలిగి యాచారంబు గావింపమాని
యలఘు సంతోష శోకాన్వితుండైన
కర్త రాజసుడని ఖ్యాతిని జెందు
పూర్తిగ మానసంబు జయింప లేక
మతిలేనివాడయి మాయావి యగుచు
ఇతరుల నిరసించు నిచ్చతో గూడి
ఆలస్యముగ పనులాచరించుచును
చాలమందుండు విషాదిస్తబ్ధుండు
నగుకర్త తామసుండని చెప్ప బడును
తగ వేరుగను సమస్తంబుకర్తమైన
గురుతర సత్వాది గుణములవలన
వరుస ముప్విధములం బరగుచునున్న
ధృతి బుద్ధి భేదంబు నింక నాలింపు
ప్రతిభతో కర్మమార్గము యొక్కవిధము.
కమనీయ మోక్షమార్గము యొక్కవిధము
అమలిన మలిన కార్యాకార్యములను
భయమును నభయంబు బంధముక్తులను

ప్రియముననే బుద్ధి వేర్వేర నెఱుగు
అదియె సాత్విక బుద్ధియని చెప్పబడును
చెదరిన యేబుద్ధి చేత ధర్మమును
అటుల ధర్మము చేయ నర్హకార్యమును
పటిమతో చేయ నొప్పని యకార్యమును
ఇవియ యథార్థత నెఱుగుచున్నాడో
భువినది రాజసబుద్ధి నాబడును
బహుళతమస్సున గప్పబడిన యేబుద్ధి
మహిమచే దూష్యధర్మంబును కరము
ఉచితధర్మంబుగ యోగ్యధర్మమును
అచిరానుచితధర్మమైన దానిగను
కలపదార్థము నెల్ల కడు విరుద్ధముగ
తలచుచుండునొయది తామసబుద్ధి
అతులయోగము చేత నచలమౌనెట్టి
ధృతిచే మనః ప్రాణధీంద్రియ క్రియలు
ఘెలమి దాల్పబడు నాధృతి సాత్వికంబు
ఫలముఁగోరు నరుండు పటుసక్తి చేత
అరయ ధర్మార్థ కామాదులే ధృతిని
ధరియించు నాధృతి దగు రాజసమన
నైనటి బుద్ధిగలట్టి చెడుగట్టి ధైర్య
మున నిద్ర భయశోకముల మత్తతయును

విగులు వీడండో యాధృతి తామసంబు
ప్రగుణ మేసౌఖ్యానుభవమందు మిగుల
ఆడంబరమగు నభ్యాసంబువలన
క్రీడించుచున్నాడో క్లేశనాశనము
పొందుచుండునోయట్టి మువ్విధంబులగు
అందరిజనులచే ననుభవింపబడు
సుఖమునీకిప్పుడు సారది దెల్పెదను
నిఖిలంబునాలింపు నీవర్జునుండ
ఆదిని విషము చాయను నంతమందు
స్వాదైన యమృతంబు భంగినేసుఖము
అగుచున్నదో స్వకీయంబైన బుద్ధి
సుగుణ ప్రసన్నత బూపట్టుసుఖము
సాత్వికం బనబడంజను సవ్యసాచి
తత్వజ్ఞ శతమన్యుతనుజాత వినుము
అమరిన విషయేంద్రియముల సంగమున
సుముఖతగలుగు నేసుఖమాదియందు
అమృతతుల్యము నంతమందువిషంబు
సమమగునోయట్టి సౌఖ్యంబుదలప
రాజసంబనబడు ప్రాజ్ఞులచేత
వ్యాజయుక్తంబయి యనుభవవేళ
అంతమందాత్మ మోహాకర మేసుఖము

సంతతనిద్రాలసత్వప్రమాద
జాతమైనట్టి యాసౌఖ్యమెన్నగను
ఖ్యాతమా తామసంబని పాండుతనయ
దివియందునుండిన దివ్యులందైన
భువియందుగల మానవులయందునైన
ఈప్రాకృతగుణత్రయీముక్తమైన
యేప్రాణి సముదయంబేనియు లేదు
వసుధ బ్రహ్మక్షత్రవైశ్యశూద్రులకు
పొసగకర్మంబులు మును మాయవలన
గూడినసత్వాది గుణములచేత
వీడకక్రమముగా విభజింపబడియె
అంతరింద్రియ నిగ్రహము శుచిత్వంబు
అంతట బాహ్యేంద్రియౌఘ నిగ్రహము
జ్ఞానంబు ననుభవజ్ఞానంబు నోర్పు
ధ్యానమాస్తిక్యంబు తపమునార్జవము
ప్రకృతి జన్యంబైన బ్రాహ్మ్యకర్మంబు
సకలజనంబుల సంరక్షణంబు
ధైర్యంబు దాక్ష్యంబు దానంబుమిగుల
శౌర్యంబు తేజంబు సంగ్రామమందు
పారిపోకుండుట ప్రకృతిజన్యమయి
గౌరవంబైనట్టి క్షాత్రకర్మంబు

భూమిని దున్నుట గోరక్షణంబు
వాణిజ్యమును స్వభావంబునఁగల్గు
వైశ్యకర్మంబని భాషింపబడును
వర్ణ్యమైనట్టి సేవారూపమైన
పనిశూద్రునకు స్వాభావజముగా నుండు
మనుజుండు తనతన మహితకర్మమున
నిరతుడై సంసిద్ధిఁ బొందుచుండు
నతఁడాత్మకర్మమునన్ సక్తుడగుచు
ఏకరణిని సిద్ధినొందుచున్నాడో
ఆకర్మవిధానము నాలించు విజయ
ఏమహాత్మునుండి యెల్లభూతముల
భ... తోత్పత్తి పొడముచుండెడినో
ప... మునిచేత నీసర్వజగము
... క వ్యాపింపబడెనో మానవుడు
...యా సత్కర్మంబుచేత నెప్పుడును
ఆయీశుఁగొలిచి యోగ్యతనొందుచుండు
విగతగుణంబైన స్వీయధర్మమున
తగ నెన్నకృత పరధర్మంబుకంటె
శ్రేష్ఠమౌను స్వభావసిద్ధకర్మమును
నిష్ఠమైజేయుచుండిన మానవుండు
దోషంబు నొందఁడెందును పాండవేయ

దోషయుక్తంబయి దూష్యమైయున్న
సహజకర్మమువిడ సాధ్యంబుగాదు
నిహితములై యున్న నిఖిలకర్మములు
పొగచేత ననలంబు పొదలె దోషమున
నాగికప్పబడియుండె నో యర్జునుండ
సర్వంబునందు నసంసక్తబుద్ధి
బర్వెను నిర్జింపబడిన చిత్తమున
ఆశలువర్జించి యాత్మీయకర్మ
రాశిఫలంబు సర్వంబును విడిచి
పరమనైష్కర్మ్య పావనసిద్ధినొందు
పరగసిద్ధినిగన్నవాడు బ్రహ్మమును
బొందెడి రీతిగా నుత్కృష్టమైన
బంధురజ్ఞాన సంబంధమౌనిష్ఠ
సంక్షేపముగ నావచనమ్మెలి నెరుగు
కాంక్షించి మాయావికారంబులేని
బుద్ధితోయుక్తుడై భూరిధైర్యమున
శుద్ధతగను మనస్సును నియమించి
వేగంబ శబ్దాది విషయముల్విడిచి
రాగద్వేష భారంబువర్జించి
విజనస్థలంబును వెదకి కూర్చుండి
విజిత మనోవాక్య విగ్రహుండగుచు

అల్పభోజనుడయి ధ్యానయోగమున
బొల్పొంది వైరాగ్యమును నాశ్రయించి
నేను విరాగిననెడి నహంకృతిని
పూనిన సామర్థ్యమును యోగవశత
నెసగునున్మార్గ ప్రవృత్తిలక్షణము
పొసగిన దర్పంబు భూరికామమును
చూపట్టు బాహ్యావస్తు పరిగ్రహంబు
కోపంబు విడిచి పోగొట్టంగబడిన
హర్షశ్రమాదుల నలరుచున్నమత
సర్వ పదాత్రమేన్ సంసక్తిగనక
బ్రహ్మసమ్యగ్జ్ఞాన పరమనిష్ఠుండు
బ్రహ్మభావంబును బడయుచున్నాడు
చతురత బ్రహ్మనిష్ఠను గన్నవాడు
సతతంబు నతులితాచ్ఛ మనసుఁడగుచు
నష్టవస్తువునకెన్నడు దుఃఖపడడు
తుష్టిగరానివస్తువు గోరబోడు
సరిచూపు ప్రాణిసంచయమందుగలిగి
పరమమౌనాభక్తి బడయుచున్నాడు
ఎంతటివాడనో ఎవడనో నన్ను
ఎంతయు భక్తిమెయిన్ యథార్థముగ
నను నెఱింగెడిని నంతను యథార్థముగ

నను నెఱింగినమీద నను బ్రవేశించు
ఎపుడు ప్రాప్యస్థాన మేనమైయుండి
నిపుణత జేయుచు నిఖిలకర్మముల
నాయనుగ్రహముచే నాశంబులేక
యేయెడస్థిరమయి యెసగుచున్నట్టి
పరమపదంబునుం బడయుచున్నాడు
పురుషర్షభ వివేక, బుద్ధిచేనీవు
అఖిలకర్మములు నాయంద యర్పించి
సఖుడ నేనుత్కృష్ట సాధనుండవయి
గరిమతో బుద్ధియోగము నాశ్రయించి
కరము నాయెడ మదిగలవాడవగుము
నాయందె యెప్పుడు మానసముంచునీవు
నాయనుగ్రహమున న్సకలదుఃఖముల
తరియింపగలవిక తర్వాతనీవు
గరువంబువలన వాక్యము నాది వినక
పోతివేని నశించిపోదు వర్జునుడ
ఆతతాహంకార మది యాశ్రయించి
ఊని యుద్ధము మాన యోచింతువేని
ఈనీదు నిశ్చయంబెల్ల మిథ్యయగు
నీస్వభావమె నిన్ను నియమింపగలదు
స్వస్వభావముచేత జాతమైనట్టి

మోక్షసన్న్యాసయోగము.

స్వీయమౌ కర్మంబుచేత కట్టబడి
ఏయెడ నేవేళ నేకర్మ మీవు
చేయగా వదిని వాంఛింపకుండెదవో
ఓయర్జునుండ యోయుత్కృష్టచర్య
ఆకర్మ మజ్ఞత నవశుండవగుచు
చేకొని తప్పక చేయంగగలవు
అనవశేష జగన్నియామకప్రభువు
అనపాయుడై యెల్ల ప్రాణులయొక్క
హృదయప్రదేశమందే శరీరముల
చెదరకయుండిన జీవులనెల్ల
నిజశక్తినిపుణతం ద్రిప్పుచునుండు
విజయుండ సాధువివేకంబు గల్గి
పాయక సర్వాత్మభావంబుచేత
ఆయీశ్వరుని శరణార్థివి గమ్ము
ఆయీశ్వరానుగ్రహమున నుత్కృష్ట
మై యొప్పు చిత్తశుద్ధ్యాప్తి వెల్గెదవు
స్థిరమైన పదమునుం జేరియుండెదవు
కురువీర యీతెఱంగున నీకు నిపుడు
కాన గోప్యముకంటె కడుగోప్యమైన
జ్ఞానంబునాచేత సరవి జెప్పబడె
ఈజ్ఞానశాస్త్రంబునెల్ల తెల్లముగ

పరీక్షనాలోచించి రహిని నేసరణి
తలచుచు నున్నావొ తత్ప్రకారంబు
సలుపుము మరిచాల సర్వగోప్యంబు
ఘనమైన నాదు వాక్యంబాలకింపు
అనిశంబు నాకు ముఖ్యముగ నిష్టుడవు
ఐతివి నీవనునది యేది కలదొ
బ్రాతినా హేతువువలన నీకొరకు
హితమును జెప్పెద నిపుడు ఫల్గునుడ
ప్రీతముగ మనసు నాపయి పాదుకొల్పి
ఎడపకయుండ నాయెడభక్తిగలిగి
వడిసనుబూజించు వాడవుగమ్ము
కోరిసంప్రీతినాకు నమస్కరింపు
ఆరీతి చేసితివేని నిక్కముగ
నను జెందగలవిక నాకు మిత్రుడవు
గనుక నీకు ప్రతిజ్ఞగావింతు నిజము
మగుడక సర్వకర్మముల వర్జించి
జగతి ముఖ్యుని నన్ను శరణార్థివగుము
తడయక సకల బంధంబులనుండి
విడిపింతునిన్ను బల్విడి దుఃఖపడకు
వార్త వైఖరి జ్ఞానవర్తనిందెలియ
కీర్తింపబడెన యీగీతాశయంబు

అడరందపము లేని యతనికింభక్తి
విడిచినవానికిన్ వినసివానికిని
అకటనాయెడ నసూయపడువానికిని
ఒకయప్పుడేనియు నుపదేశముడుగు
ఒసర నెవ్వడు గోప్యముత్కృష్టమగుచు
దనరు నీగీతాభిధాన శాస్త్రంబు
తెలివి గల్గుటకై మదీయభక్తులకు
దెలుపునో వాడస్మదీయమైనట్టి
పరమభక్తిని జేసి బడయునునన్నె
నరులందు వానికన్ననొకండు నాకు
ప్రియముజేసెడివాడు పృథివిలో లేడు
ప్రియతముండును భావివేళయుండైన
వానికంటె పరుండు వసుధ కాంబోడు
మానుగ నెవడు ధర్మసమేతమైన
మనల యీసంవాద మానితంబైన
పనితసద్గ్రంథంబు పఠియింపగలడో
ఆజనుచే జ్ఞానయజ్ఞంబుచేత
పూజితుడను నాదు భువిలోన నేను
అనిమది నానిశ్చయంబర్జునుండ
జనుడెవ్వడతులిత శ్రద్ధతోగూడి
అనసూయుడై యిమ్మహాగ్రంథమెల్ల

వినునో వాడును సర్వ వృజినముక్తుడయి
పుణ్య కర్త్మమొనర్చు పురుషులుపొందు
పుణ్యలోకంబుల పొందుచున్నాఁడు
ఇట్టట్టు గదలని యేకాగ్రమతిని
ఇట్టి గీతాశాస్త్రమెల్ల నీచేత
వినబడెనొంగదా విజయుడానీవు
అనుపమాజ్ఞత మూలమైన మోహంబు
మనమునట్టగలితమై పోయెనాయేమి
అనుడు శ్రీకృష్ణుని కర్జునుండనియె
జలజనాభ భవత్ప్రసాదంబువలన
అలమిన యవివేక మంతయుపోయె
తెలివిఘటించె సందియమెల్లదీరె
తెలిసి నీవాక్యంబు తెఱగుచేసెదను
అనుచు శ్రీశి మురారి కనియెనిబ్భంగి
అని ధృతరాష్ట్రున కాసంజయుండు
వినిపించిమరియు నివ్విధమునంబలికె
అనఘుండ యీరీతి హరిధనంజయుల
పులకాంకురోత్పత్తి మూలమద్భుతము
సులలితంబగు నిట్టి సంవాదమేను
వాసిగవింటి పావనతనుగంటి
వ్యాసప్రసాదంబు వలన ననంగ

శ్రీగలదివ్యదృష్టి ప్రాప్తివలన
యోగాభిధానంబు నుత్కృష్టమైన
ఈరహస్యము తానె యీశ్వరుండగుచు
ఈరీతిబలుక యోగేశ్వరుండైన
వాసుదేవునినుండి ప్రత్యక్షముగను
దోసముల్దొలగ ముందుగ నేనువింటి
జనపాలవర మహైశ్వర్య దాయకము
అనఘమైనట్టి కృష్ణార్జునులకును
జరిగిన యీదృశ సంవాదమెల్ల
స్మరియించి స్మరియించి మాటిమాటికిని
ఎలమిబొందుచునుంటి ధృతరాష్ట్రభూప
అలఘుతరాశ్చర్యమైన శ్రీకృష్ణు
వరవిశ్వరూపంబు భావంబునందు
స్మరియించి స్మరియించి మరియులెస్సగను
ధ్యానించి ధ్యానించి అధికవిస్మయము
మానసంబునగంటి మాటమాటకిని
పులకాంకురంబులు బొడముచున్నయవి
అలఘు యోగేశ్వరుండైన కృష్ణుండు
ఏపక్షమందున నెసగుచుండెడినో
ఏపక్షమందు మహేష్వాసధరుడు
అర్జునుండుండునో ఆపక్షమందు

ఊర్జితసంపత్తి ఉరువిజయంబు
చిరతరైశ్వర్యంబు స్థిరమైననీతి
బరగు నంచును నాడు పరమనిశ్చయము
అనుచు గీతాశాస్త్ర మాసంజయుండు
వినిపించె ధృతరాష్ట్రవిభునకిక ధరణి
[illegible] త్రిపురసుందరి కటాక్షమున
నరయ శ్రీసూర్యనారాయణపుత్ర
వనజాక్షమిత్ర శ్రీవత్ససగోత్ర
కనిదింద్రకంటి వేంకటశాస్త్రికృతము
రమహరిసూక్తి తరంగిణియందు
అమరెడు మోక్ష సన్యాస యోగంబు
అనునిది పదునెన్మిదవ తరంగంబు
దనర నీకిది యర్పితంబౌనుగాత
తరణీందు పంచభూతంబులు నెంత
వరకుండునో యంతవరకు నీకృతియు
స్థిరతనుండును గాక క్షితిలోకమందు
పరమ కారుణ్యైక పావనశ్లోక
నిహతాహితానీక నిర్మలాలోక
గ్రహరాజతేజ వేంకటశైలపాల.

సంపూర్ణము.